పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
# మీడియా టుడే
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 73 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 14-6-2026 పేజీలు 12 వెల 5/-

# పంజాబ్‌కు ముందస్తు ఎన్నికలు

## హింట్ ఇచ్చిన కేజ్రీవాల్

చండీగఢ్:
పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు గడువు కంటే ముందుగానే జరిగే అవకాశం ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంకేతాలిచ్చారు. 2027 ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉండగా, 2026 నవంబర్‌లోనే ఎన్నికలు జరగవచ్చని అన్నారు. 'ఆప్' ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్ కొనసాగుతారని ప్రకటించారు. బటిండాలో శనివారంనాడు జరిగిన రోడ్‌షోలో కేజ్రీవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు తక్షణం ఎన్నికల ప్రచారానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముందస్తు ఎన్నికలకు కారణాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి మద్దతుగా నిలిచిన ఓటర్లకు కేజ్రీవాల్ కృతజ్ఞతలు తెలిపారు. బర్నాలా, మోగా, బటాలా, బటిండా మున్సిపల్ కార్పొరేషన్లకు మేయర్లుగా ఆప్ కౌన్సిలర్లు ఎన్నికయ్యారని, పార్టీ పాలనపై ప్రజలకున్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తోందని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్ కొనసాగుతారని, మరో సారి మాన్ సీఎం అయ్యేందుకు పార్టీ కార్యకర్తలందరూ కృషి చేయాలని కేజ్రీవాల్ కోరారు. గత నాలుగేళ్లుగా పంజాబ్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని, మద్దతును సాధించిందని అన్నారు. పార్టీల పేరు చెప్పకుండా విపక్షాలపై కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. ఒకటి 'చిట్టా పార్టీ', మరొకటి 'ఫైటింగ్ పార్టీ', మూడో పార్టీ 'ఈడీ పార్టీ' అని అభివర్ణించారు. డ్రగ్స్ సమస్యలు, అంతర్గత పోరాటాలు, సెంట్రల్ ఏజెన్సీలతో ప్రత్యర్థులను భయపెట్టే పార్టీలుగా వారిని పోల్చారు.




ప్రజాసంక్షేమ, అభివృద్ధి కోసం పని చేసే పార్టీ ఆప్ మాత్రమేనని, పంజాబ్ నేతల్లో అత్యంత నిజాయితీ కలిగిన ముఖ్యమంత్రుల్లో భగవంత్ మాన్ ఒకరని ప్రశంసించారు. గత ప్రభుత్వాలు అవినీతి, కుంభకోణాల ఆరోపణలు ఎదుర్కొన్నాయని, మాన్ హయాంలో అలాంటి ఆరోపణలు ఒక్కటి కూడా లేవని అన్నారు. ఏవైనా తప్పులు చేసి ఉంటే ఈడీ, సీబీఐ చర్య తీసుకుని ఉండేవని అన్నారు. పంజాబ్‌లో పలు సంక్షేమ పథకాలను ఆప్ అమలు చేస్తోందని, ఉచిత విద్యుత్, రూ.10 లక్షల వరకూ ఆరోగ్య బీమా ప్రజలకు అందిస్తోందని కేజ్రీవాల్ గుర్తుచేశారు. జూలై నుంచి అర్హత కలిగిన మహిళలకు ప్రతినెలా రూ.1,000 ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. షెడ్యూల్డ్ కులాల మహిళలకు రూ.1,500 చొప్పున ఇస్తామని తెలిపారు. కేజ్రీవాల్ రోడ్‌షోలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియా, పంజాబ్ ఆప్ అధ్యక్షుడు అమన్ అరోరా పాల్గొన్నారు.

# బయట నుంచి చూస్తే సంఘ్‌ను అర్థం చేసుకోలేరు

## మోహన్ భాగవత్

తిరువనంతపురం:



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ అని, అయితే అత్యంత అపార్థానికి గురవు తున్న సంస్థ కూడా ఇదేనని ఆ సంస్థ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. స్వయం సేవకులు యూనిఫాంలో రూట్‌మర్చ్‌లు చేయడం, కర్రలతో ఎక్సర్‌సైజులు చేయడం చూసి పారామిలటరీ సంస్థ అని ఎవరైనా అనుకుంటే అది పొరపాటేనని అన్నారు. సంఘ్‌ను బయట నుంచి చూసి అర్థం చేసుకోవడం చాలా కష్టమని చెప్పారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కేరళంలోని తిరువనంతపురంలో శనివారంనాడు జరిగిన ప్రబుద్ధ పౌర సంఘం (ప్రముఖ్ నాగరిక్ సంఘోష్టి) కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడారు. 'ఆర్ఎస్ఎస్‌ను బయట నుంచి చూసి అర్థం చేసుకోవడం చాలా కష్టం. ఆర్ఎస్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా దానిని లోతుగా అర్థం చేసుకోవచ్చు. సంఘ్ గురించి విశ్వసనీయ వనరుల నుంచి సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేస్తే సంఘ్ గురించి తెలుస్తుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఒక ప్రత్యేక సందర్భం గురించి స్పందించే సంస్థ కాదని, అలాగే సమాజంలోని ఏ వర్గాన్ని కానీ, రాజకీయ పార్టీని కానీ వ్యతిరేకించే సంస్థ కూడా కాదని వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్‌ను చెబుతున్నప్పటికీ అత్యంత అపార్థానికి గురవుతున్న సంస్థ కూడా ఇదేనని అన్నారు. ఈ అపోహలు తొలగించేందుకే ఆర్ఎస్ఎస్ పాత్ర, మిషన్ గురించి వివరించాల్సిన అవసరం ఏర్పడిందని భాగవత్ చెప్పారు. సమాజ సంక్షేమం, దేశ సేవ లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ పనిచేస్తోందని, ఆ కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# శాంతిభద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**అధికారులకు సీఎం దిశానిర్దేశం**
**విధానసౌధలో కీలక సమావేశం**
**వర్షాకాల సన్నద్ధతపై సమీక్ష**
**శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి**
**ముఖ్యమంత్రి డీకే శివకుమార్**



**బెంగళూరు, జూన్ 13 :**
కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా కలెక్టర్లు, ప్రధాన కార్యనిర్వహణ అధికారులు, పోలీసు సూపరింటెండెంట్లతో విధానసౌధలో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించే అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని శాంతిభద్రతల పరిస్థితిపై ముఖ్య మంత్రి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల్లో శాంతిభద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. ప్రజల భద్రతకు ఎలాంటి భంగం కలగకుండా అప్రమత్తంగా వ్యవహ రించాలని సూచించారు. వర్షాకాలం ప్రారం భమవుతున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. భారీ వర్షాలు, వరదలు, ప్రకృతి విపత్తుల వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాల నిర్వహణ, రహదారుల మరమ్మతులు, తాగునీటి సరఫరా, విద్యుత్ సేవలు వంటి అంశాలపై కూడా అధికారులు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని సీఎం తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. పరిపాలనా వ్యవస్థలో జాప్యాలను తగ్గించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాల వారీగా పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. సమావేశం ముగింపులో రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సమర్థ పరిపాలనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

# మళ్లీ గులాబీ జెండా లక్ష్యం


◆ కార్యకర్తలకు దిశానిర్దేశం ◆ డిజిటల్ సభ్యత్వానికి శ్రీకారం ◆ కాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శలు




**వేములవాడ, జూన్ 13 :**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో నిర్వహించిన డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన ఆయన బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు జరిగిన ప్రయాణాన్ని గుర్తుచేశారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ పార్టీ నిలబడి ప్రజల మద్దతుతో విజయాలు సాధించిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.రైతుల సమస్యలపై కూడా కేటీఆర్ స్పందించారు. వ్యవసాయ రంగంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం సరైన విధంగా వ్యవహరించడం లేదని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఓటరు జాబితాల అంశాన్ని ప్రస్తావిస్తూ బూత్ స్థాయిలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అక్రమ ఓట్లు, డూప్లికేట్ ఓట్లను గుర్తించి ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్‌లో పార్టీకి మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేటీఆర్ ప్రస్తావించారు. వివాహ సహాయం, విద్యా సంస్థలు, వైద్య కళాశాలలు, సాగునీటి ప్రాజెక్టులు వంటి అనేక కార్యక్రమాల ద్వారా తెలంగాణ అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ స్థాయి పనితీరు కనబరచలేకపోయిందని విమర్శించారు. ఈ నెల 25 తర్వాత వేములవాడ నియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని సందర్శిస్తానని కేటీఆర్ ప్రకటించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను విజయపథంలో నడిపించి మళ్లీ గులాబీ జెండాను ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డీఆర్డీవో ఘన విజయం

- క్షిపణి నిరోధక పరీక్షలు - స్వదేశీ సాంకేతికత సత్తా - రక్షణలో కీలక ముందడుగు



**న్యూఢిల్లీ, జూన్ 13**
భారత రక్షణ రంగంలో మరో కీలక మైలురాయిని అధిగమిస్తూ రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ విజయవంతంగా అత్యాధునిక క్షిపణి నిరోధక వ్యవస్థల పరీక్షలను నిర్వహించింది. జూన్ 10, 11 తేదీల్లో చేపట్టిన ఈ ప్రయోగాల్లో బాలిస్టిక్ క్షిపణుల ముప్పును ఎదుర్కొనే రక్షణ వ్యవస్థలతో పాటు సముద్ర మార్గాల్లో శత్రు నౌకలను లక్ష్యంగా చేసుకునే ఆధునిక సాంకేతికతలను కూడా పరీక్షించారు. దేశ భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా ఈ పరీక్షలు కీలక అడుగుగా నిలిచాయని రక్షణ శాఖ పేర్కొంది. ఈ ప్రయోగాల్లో భాగంగా మూడు రకాల విమాన ప్రయోగ పరీక్షలను నిర్వహించారు. ఇంటర్‌సెప్టర్ క్షిపణులను ప్రయోగించి నిర్దేశిత లక్ష్యాలపై వాటి సామర్థ్యాన్ని అంచనా వేశారు. అత్యంత వేగంగా దూసుకొచ్చే క్షిపణులను గుర్తించడం, వాటి కదలికలను పర్యవేక్షించడం, అనంతరం గాల్లోనే నిర్వీర్యం చేయడం వంటి కీలక దశలను విజయవం తంగా పరీక్షించినట్లు అధికారులు వెల్లడించారు. అన్ని లక్ష్యాలను ఖచ్చితంగా ఛేదించడం ద్వారా వ్యవస్థ పనితీరు నిరూపితమైందని తెలిపారు. ప్రపంచంలో కొద్ది దేశాలకే అందుబాటులో ఉన్న బాలిస్టిక్ క్షిపణి నిరోధక సామర్థ్యాన్ని భారత్ మరింత బలోపేతం చేసుకుందని రక్షణ శాఖ పేర్కొంది. ఖండాంతర క్షిపణుల నుంచి వచ్చే ముప్పును కూడా ఎదుర్కొనే దిశగా ఈ వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించింది. ఆధునిక యుద్ధ పరిస్థితుల్లో దేశ భద్రతకు అత్యంత కీలకమైన ఈ సాంకేతికత భారత్‌ను రక్షణ రంగంలో అగ్రదేశాల సరసన నిలబెడుతుందని నిపుణులు అభిప్రాయప డుతున్నారు. సముద్ర భద్రతను దృష్టిలో ఉంచుకొని నిర్వహించిన మధ్యశ్రేణి యాంటీ షిప్ క్షిపణి పరీక్ష కూడా విజయవంతమైంది. శత్రు నౌకలను ఖచ్చితంగా లక్ష్యంగా చేసుకొని ధ్వంసం చేసే సామర్థ్యాన్ని ఈ వ్యవస్థ ప్రదర్శించినట్లు డీఆర్డీవో తెలిపింది. భవిష్యత్తులో సముద్ర సరిహద్దుల రక్షణలో ఈ సాంకేతికత కీలక పాత్ర పోషించనుంది. భారత నౌకాదళానికి ఇది మరింత శక్తిని అందించడంతో పాటు సముద్ర మార్గాల్లో ఎదురయ్యే ముప్పులను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచనుంది.

# జోర్‌హాట్‌లో విమాన ప్రమాదం

- ల్యాండింగ్ వేళ ప్రమాదం - మంటల్లో ఏఎన్-32 విమానం



**గౌహతి, జూన్ 13**
భారతీయ వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 రవాణా విమానం అస్సాంలోని జోర్‌హాట్ వైమానిక స్థావరంలో శనివారం ప్రమాదానికి గురైంది. ల్యాండింగ్ కోసం దిగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ప్రాథమిక సమాచారం వెల్లడించింది. విమానం నేలపైకి దిగే క్రమంలో అదుపు తప్పి కూలిపోయినట్లు తెలుస్తోంది. ప్రమాదం అనంతరం విమానంలో భారీగా మంటలు చెలరేగడంతో వైమానిక స్థావరం పరిసరాల్లో అప్రమత్తత నెలకొంది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, అత్యవసర సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అయితే ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో ఎంతమంది ఉన్నారు, ఎవరికైనా గాయాలయ్యాయా లేదా అనే విషయాలపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ ఘటనకు గల కారణాలు ప్రస్తుతం తెలియరాలేదు. సాంకేతిక లోపమా, వాతావరణ పరిస్థితుల ప్రభావమా లేదా మరే ఇతర కారణమా అన్న దానిపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని భారతీయ వైమానిక దళం తెలిపింది. ఏఎన్-32 విమానం భారత వైమానిక దళంలో అత్యంత కీలక రవాణా విమానంగా గుర్తింపు పొందింది. సోవియట్ యూనియన్ రూపకల్పన చేసిన ఈ విమానాన్ని భారత అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా అభివృద్ధి చేశారు. క్లిష్టమైన భౌగోళిక పరిస్థితులు, ఎత్తైన ప్రాంతాలు, తీవ్ర ఉష్ణోగ్రతలు ఉన్న ప్రాంతాల్లో కూడా సమర్థంగా పనిచేసే సామర్థ్యం దీనికి ఉంది. సుమారు 7.5 టన్నుల సరుకును లేదా 50 మంది ప్రయాణికులను ఒకేసారి తరలించే సామర్థ్యాన్ని ఈ విమానం కలిగి ఉంది. భారత వైమానిక దళంలో ప్రస్తుతం వందకు పైగా ఏఎన్-32 విమానాలు సేవలందిస్తున్నట్లు సమాచారం. సరిహద్దు ప్రాంతాలు, దూర ప్రాంతాల్లో సైనిక సామగ్రి, ఆహార సరఫరా, సిబ్బంది రవాణా వంటి కీలక కార్యకలాపాల్లో ఈ విమానాలను విస్తృతంగా వినియోగిస్తున్నారు. అందుకే వీటిని వైమానిక దళానికి వెన్నెముకగా భావిస్తారు. ఇటీవల కూడా అస్సాంలోనే భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్-30 యుద్ధ విమానం ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఆ ఘటనలో ఇద్దరు పైలట్లు ప్రాణాలు కోల్పోయారు. వరుసగా అస్సాంలో వైమానిక దళ విమానాలకు ప్రమాదాలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. తాజా ఘటనపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# జగిత్యాల జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ఐఎంఏ జగిత్యాల ముందడుగు

**యాంటీ డ్రగ్ 3కే రన్ కరపత్రాన్ని ఆవిష్కరించిన జగిత్యాల**

**శాసనసభ్యులు డాక్టర్ యమ్ సంజయ్ కుమార్.**

**జగిత్యాల మీడియా టుడే -జూన్ 13**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జూన్ 26, 2026న నిర్వహించనున్న "యాంటీ డ్రగ్ 3కే రన్" కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ యమ్ సంజయ్ కుమార్ ఈ రోజు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువతను లక్ష్యంగా చేసుకుని సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల వ్యసనం దేశ భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ దుర్వినియోగంపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు ఐఎంఏ జగిత్యాల చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానాలను ప్రోత్సహించే ందుకు వైద్యులు ముందుకు రావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.రన్ స్ట్రాంగ్ -- లివ్ ఫ్రీ, సే నో టు డ్రగ్స్" అనే నినాదంతో నిర్వహించనున్న ఈ 3కే రన్ వివేకానంద మినీ స్టేడియం నుండి ఐఎంఏ భవన్ వరకు జరగనుంది. విద్యార్థులు, యువత, వైద్యులు, ప్రజాప్రతినిధులు మరియు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాన్ని సమాజానికి చాటాలని ఆయన పిలుపు నిచ్చారు .ఐఎంఏ జగిత్యాల కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి, కోశాధికారి




డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ వడ్లూరి శ్రవణ్ కుమార్, డాక్టర్ బండెల విజయ్ , డాక్టర్ ఇనుగురతి రాజశేఖర్ పాల్గొన్నారు.డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం ఈ అవగాహన పరుగు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, యువత ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సంకల్పిద్దామని వారు పిలుపునిచ్చింది. ఈ యాంటీ డ్రగ్ 3కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

# మాదిగ విద్యార్థులు వర్గీకరణ ఫలాలు అందిపుచ్చుకోవాలి

**చదువు చదివించి సాధించు - గో టు విలేజ్ 40 రోజులకార్యక్రమం**

**పాతకోట్ల నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నడిగూడెం మండల ఇంచార్జ్**



**నడిగూడెం, జూన్ 13(మీడియా టుడే)-:**

నడిగూడెం:మాదిగరిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గో టు విలేజ్ కార్యక్ర మంలో భాగంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కో ఇంచార్జ్ ములుగురి సైదులు మాదిగ, ఆధ్వర్యంలో నడిగూడెం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల మండలసన్నాహక సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది,ఈకార్యక్రమనికి అతిథులుగా నడిగూడెం మండల ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, పాల్గొని మాట్లాడుతూ,మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో వున్న మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్య పరచడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ప్రతి గ్రామంలో నిర్మాణం చేసుకొనిజూలై 7న తేదీన జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామాలలో పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో చేపట్టాలని అన్నారు. మే 25 నుండి జులై 5 వరకు కొనసాగే గో టు విలేజ్ 40 రోజుల కార్యక్రమం సందర్భంగా ప్రతి గ్రామాలలో జాతిని సంఘటితం చేస్తూ ప్రచారాలలో పాల్గొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతిని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో వేణుగోపాలపురం గ్రామశాఖ అధ్యక్షులు సంపతి లక్ష్మీనారాయణ,శ్రీరంగాపురం గ్రామశాఖఅధ్యక్షులు కందుకూరి మధు, రేణు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల శ్రీను, నరసింహారావు, పిచ్చయ్య, శ్రీకాంత్, శ్రీరాములు, గోపి, పాల్గొన్నారు..

# ఒక్క టీకాతో పశువుల్లో గురక వ్యాదికి సంపూర్ణ చెక్

**- సకాలంలో టీకా వేయించి పశువుల ప్రాణాలు కాపాడుకోవాలి**

**- డా పిపెంటయ్య , అసిస్టెంట్ డైరెక్టర్**

**కోదాడ, జూన్ 13 (మీడియా టుడే)-:**

కోదాడ పట్టణం లో తొలకరి వర్షాలకు పశువులకు సోకే గురక అంటువ్యాధుల నివారణ కు టీకాలను ప్రారంభించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య. అనంతరం మాట్లాడుతూ తొలకరిలో కురిసే వర్షాలకు అప్పుడే మొలిచిన గడ్డి పిలకలను చూడగానే వేసవి అంతా మండుటెండల్లో పచ్చి పశు గ్రాసం కోసం ఆవురావురుమంటూ ఎదురుచూస్తున్న పశువులు ఆబగా తినడానికి ప్రయత్నిస్తాయని అలా తినే క్రమములో గడ్డి మొలకలతోపాటు మట్టి రేణువులలో ఉన్న బాక్టీరియా కూడా గడ్డిద్వారా కడుపులోకి వెళ్లి అతి ప్రమాదకరమైన గురక వ్యాధిని కలిగిస్తుందని అన్నారు. వ్యాధి సోకిన పశువు , అధిక జ్వరం,పొట్ట ఉబ్బి , మేత మేయక,గొంతు దగ్గర కండరాలు వాపు వచ్చి శ్వాస ఆడక గురకగా మారి సకాలంలో వైద్యం అందకపోతే చనిపోయే ప్రమాదం ఉంది . ఈ గురక వ్యాధి బలంగా ఆరోగ్యంగా ఉన్న గేదెలు, తెల్ల పశువులు, గొర్రెలు మేకల్లో సోకే అవకాశం ఉంది. చికిత్స కన్నా నివారణే మేలన్న నానుడినను సరించి పశు పోషకుల ఇంటివద్దకు వచ్చి నిర్వహిస్తున్న గురకరోగ నివారణ



టీకా కార్యక్రమాన్ని వినియోగించుకుని తమ పశువుల ప్రాణాలను కాపాడు కోవాలని సూచించారు. టీకా కార్యక్ర మములో వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురం సురేంద్ర, సిబ్బంది సాయికృష్ణ, చంద్రకళ, సాగర్ పాల్గొన్నారు.

# తెలుగును సరళతరం చేస్తే తెలుగు కలకాలం నిలుస్తుంది

**-తెలుగు సులభతరం "లిపి" సృష్టికర్త**

**-చంద్రగిరి వెంకటేశ్వర్లు మండల ప్రజా పరిషత్ స్కూల్,బస్వాపురం**






**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

తెలుగును సరళతరం చేస్తే తెలుగు కలకాలం నిలుస్తుందని, అటువంటి తెలుగును మరింత అర్థవంతంగా సులభతరంగా చేసి ప్రపంచానికి తెలియజేసేందుకు తన వంతు పాత్రగా తెలుగును సరళతరం చేసేందుకు "లిపి" ని కనుగొన్నట్లు ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం ఎంపిపిఎస్ బస్వాపురం కు చెందిన ఉపాధ్యాయుడు చంద్రగిరి వెంకటేశ్వర్లు వెల్లడించారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఇసుక దిబ్బలపైన, తాళపత్ర గ్రంథములపై, శిల్పాలపైన చెక్కిన ప్రతి సందర్భంలోనూ మన పూర్వీకులు "లిపి" సరళతకు చోటు కల్పిస్తూ వచ్చారు. అలా రేపటి డిజిటల్ యుగపు అవసరాలకు అనుగుణంగా అక్షరాలను సంస్కరిస్తే అనే ఆలోచనతో తెలుగు భాషను తరళతరం చేయడం ద్వారా ఇప్పటి తరం తెలుగును నేర్చుకునేలా చేస్తే తెలుగు వెలుగు ఎప్పటికీ బ్రతికి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం విద్యార్థి దశలో ఉన్న వారు తెలుగును నేర్చుకోవడంలో ఎన్ని ఇబ్బందులు పడుచున్నారో మనం గమనిస్తున్నామని, ఇంగ్లీషు భాషను నేర్చుకున్నంత త్వరగా తెలుగును నేర్చుకోవడంలో విఫలం చెందుతున్నారని, దీనికి అతి పెద్ద కారణం ఒత్తులు. ఒత్తులకు ఎటువంటి ప్రాధాన్యత లేకున్నా, ఆ ఒత్తులను గుర్తు పెట్టుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దశలో ఒత్తులను ఉపాక్షర సహిత, హంసగీత ఆధారంగా సంస్కరిస్తే మన తెలుగు మరింత వికసిస్తుందని, శ్రీశ్రీ స్ఫూర్తిగా ముత్యాల్లాంటి తెలుగక్షరాలంటూ లిపి మీద లేనిపోని సెంటిమెంట్ పెట్టుకోవడం మాని, దాన్ని సంస్కరించినట్లయితే తన నిశ్చిత అభిప్రాయంగా ఆయన ప్రపంచ తెలుగు మహాసభ వారు ఈ విషయమై ఆలోచించడం మంచిదని "అనంతం" (1975 సం॥లో) అనే పుస్తకంలో 196వ పేజీలో ఉటంకించారని గుర్తు చేశారు. దీనిని బట్టి మనం అర్థం చేసుకోవలసింది తెలుగు లిపిని సంస్కరిస్తే కలకాలం తెలుగును భావతరాల వారు సైతం ఆస్వాదిస్తారని, ప్రస్తుతం ఎవ్వరూ తెలుగంకెలను రాసే పరిస్థితిలో లేరాని ,వాటి జాడ దాదాపుగా కనుమరుగై పోయింది. ఈ దుస్థితి తెలుగు లిపికి రాకుండా ఉండాలన్నదే మన అభిప్రాయం అన్నారు.ఒత్తులను ఎలా సంస్కరించవచ్చు అనే దానిపై వివిధ కోణాల్లో తెలుగు లిపిపై దాదాపు 11 సంవత్సరాలుగా కృషి చేసి కొన్ని సవరణలను ప్రతిపాదించడం జరిగింది. దీనిపై ఉస్మానియా యూనివర్సిటీ, రవీంద్రభారతి, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, ఆంధ్రా యూనివర్సిటీలలో జరిగిన పలు చర్చా కార్యక్రమాలలో పాల్గొని చర్చించడం జరిగింది. దీనికి పలువురు విద్యావేత్తలు, భాషాపండితులు, మేధావులు నన్ను ప్రశంసించడం జరిగింది. కానీ తెలుగు లిపి సంస్కరణకు మరింత ప్రచారం కల్పించాలని, భావితరాలు తెలుగు లిపికి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ముందుకు వచ్చానని తెలిపారు. తెలుగు ను బతికించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## బి.ఆర్.యస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి




**నల్లగొండ జిల్లా, మీడియా టుడే**

జిల్లా బి.ఆర్.యస్ పార్టీ కార్యాలయం నందుఎస్ ఐ ఆర్ (ప్రత్యేక ఓటరు జాబిత పరిశీలన)పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదుపై నల్లగొండ నియోజకవర్గ స్థాయి బి.ఆర్.యస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలోమాజీ మంత్రి వర్యులు,సూర్యాపేట శాసన సభ్యులు, గుంతకండ్ల జగదీష్ రెడ్డి గారు,రాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ,సూర్యాపేట జిల్లాల)పార్టీ సభ్యత్వ ఇంచార్జి,ఆర్.యస్ ప్రవీణ్ కుమార్ గారు, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి,గాదరి కిషోర్ కుమార్ మరియు పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్న నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు, నల్లగొండ నియోజకవర్గ సభ్యత్వ ఇంచార్జి.యం.సి కోటిరెడ్డి గారుఈ కార్యక్రమంలోమాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు,మహిళ నాయకురాలు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**భైంసా జూన్ 13 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



అనుకోకుండా అనారోగ్యం బారిన పడినపేద ప్రజలకు ప్రభుత్వం తరుపున ముఖ్య మంత్రి సహాయనిధి అండగా ఉంటుందని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ పేర్కొన్నారు.శనివారం భైంసా పట్టణంలోని ఎస్.ఎస్. జిన్నింగ్ ఇండస్ట్రీలో 135 మంది లబ్ధిదారులకు 28 లక్షల 29 వేల 600 రూపాయలను చెక్కులు పంపిణీ చేశారు.రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలను అదుకోవడానికి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సిఎం రిలీఫ్ ఫండ్ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించి త్వరగా చెక్కులను పంపిణీ చేసే విధంగా చేస్తున్నామని అన్నారు. ముధోల్ నియోజకవర్గంలో రెండునారా సంవత్సరంలో ఏకంగా వేల మంది లబ్ధి దారులకు సుమారు కోట్ల రూపాయలు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసినట్టు గుర్తు చేశారు. ముధోల్ నియోజకవర్గానికి ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులు త్వరగా ఇవ్వడం తో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## కిడ్స్ ఫోటో కాంటెస్ట్ సీజన్ 31 లో మెడల్, సర్టిఫికెట్ సాధించిన తుర్విక్రృతిక

**నడిగూడెం, జూన్ 13(మీడియా టుడే)-:**



కిడ్స్ ఫోటో కాంటెస్ట్ ట్రా యో కిడ్స్ కాంటెస్ట్ వారు ఆన్లైన్లో నిర్వహించినటువంటి పోటీల్లో నడిగూడెం గ్రామానికి చెందిన బుస్సా మహేష్ సులోచన ల మనవరాలు గెల్లా సంగమేశ్ ,దివ్య శ్రీ ల చిన్నారి తుర్విక్రృతిక రెండు విభాగాల్లో మెడల్ ,సర్టిఫికెట్ సాధించింది. ఆన్లైన్లో నిర్వహించిన బెస్ట్ క్లిక్ మరియు లిటిల్ మెర్మైడ్ ఫోటో కేటగిరి లో ఎంపికై మెడల్ ధ్రువపత్రాలు సాధించింది. తొలి ప్రయత్నం లోనే మెడల్ సాధించడం పట్ల నానమ్మ తాతయ్య గెల్లా లక్ష్మీ శ్రీధర్ కుమార్, సాయి సంతోష్ , బంధువులు, కుటుంబ సభ్యులు అభినందించారు. మూడు నెలల చిన్నారి కృత్తిక భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## చౌటుప్పల్ మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**-సీపీఐఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు**

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్13:**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో వ్యవ సాయం ,విద్య, వైద్యం,పరిశ్రమలు, ఉపాధి,మౌలిక సదుపాయాల రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీపీఐ ఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చౌటుప్పల్ మండలం రాష్ట్రంలో కీలక ప్రాంతంగాఎదుగుతున్నప్పటికీ అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రణాళికలు తగిన స్థాయిలో అమలు కావడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు,తాగునీటి సౌకర్యాలు,విద్యుత్ సరఫరా మెరుగుపరచాలనికోరారు.వ్యవసాయరంగాన్ని బలోపేతం చేసేందుకు రైతులకు సాగునీటి వసతులుకల్పించడంతో పాటు,వ్యవసాయ కార్మికులకు ఏడాది పొడవునా ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెరిగేలా కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి అన్ని రకాల వైద్య సేవలుఅందుబాటులోకి తీసుకురావాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని కోరారు.మహిళలు, యువత,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.చౌటుప్పల్ మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపడతామని గంగాదేవి సైదులు హెచ్చరించారు.

మీడియా టుడే
ఆదివారం, జూన్ 14, 2026

# భీమలింగం కాల్వలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను వెంటనే తొలగించాలి

## సిపిఎం మండల పార్టీ డిమాండ్



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జూన్ : 13**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వలిగొండ నుండి తుర్కపల్లి మీదుగా పాలడుగు వరకు ప్రవహించే భీమలింగం కాల్వలో విపరీతంగా పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకు, చెత్తాచెదారాన్ని వెంటనే అధికారులు స్పందించి తొలగించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, మెరుగు వెంకటేశం లు డిమాండ్ చేశారు. శనివారం రోజు సిపిఎం వలిగొండ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు కాల్వ ప్రవహించే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కాల్వ అంతా గుర్రపుడెక్క మొక్కలతో నిండిపోయి, నీటి ప్రవాహానికి తీవ్ర అంతరాయం కలిగిస్తున్న దుస్థితిని వారు పరిశీలించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమ లింగం కాల్వలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకు వల్ల ?నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయని వారు అన్నారు. కాల్వ పొడవునా గుర్రపుడెక్క ఆకు దట్టంగా పేరుకుపోవడం వల్ల సాగునీరు ముందుకు సాగకుండా నిలిచిపోతోంది. దీనివల్ల రైతులకు సకాలంలో నీరందక తీవ్ర ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని వెంటనే అధికారులు స్పందించి గుర్రపు డెక్క ఆకును తొలగించాలని డిమాండ్ చేశారు. మరోవైపున వలిగొండ పట్టణంలో ఈ గుర్రపు డెక్క ఆకుతో నీరు ?కలుషితమవుతుండడం వల్ల, దోమల వ్యాప్తి చెందుతాయని ప్రస్తుతం వర్షాకాల సీజన్ రావడంతో ప్రజలకు విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు, స్థానిక యంత్రాంగం యుద్ధప్రాతిపదికన స్పందించి జెసిబి యంత్రాల ద్వారా కాల్వను శుభ్రం చేయించాలని కోరారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, మండల, పట్టణ నాయకులు, కొండూరు సత్తయ్య, రాధారపు మల్లేశం, శీలం ఇందిర, వేముల లక్ష్మయ్య, ద్యాన బోయిన యాదగిరి, అలకుంట్ల నరసింహ, బొడ్డు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే.

## ఈనెల 25 నుంచి నాలుగో విడత ఉచిత సర్జికల్ క్యాంపు.

## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 13):**

అచ్చంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌ను శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందు తున్న వైద్య సేవలు, సౌకర్యాలు, పరిశుభ్రత, వైద్య సిబ్బంది పనితీరును పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ నెల 25వ తేదీ నుండి అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌లో నిర్వహించనున్న నాలుగో విడత మెగా సర్జికల్ క్యాంపును విజయవంతం చేయాలని డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందికి సూచించారు .క్యాంపులో శస్త్రచికిత్సలు పొందే రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు .నల్లమల్ల అచ్చంపేట పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు ఈ మెగా సర్జికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెంట్ శ్రీనివాసులు,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ తార సింగ్, డాక్టరు మహేష్, ప్రతిప్ రాజ్, ఇతర డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

## జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం



**ఆలేరు నియోజకవర్గం, జూన్13(మీడియా టుడే):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంగాపురం మల్లేష్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు అంటే 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల పిల్లలు ఎలాంటి పనులు చేయకూడదనీ,అలా వారు పనిచేసినట్లైన బాలకార్మిక నిరోధక చట్టం కిందికి వస్తుందనీ అన్నారు.ఇంటి దుకాణంలో మెకానిక్ షెడ్ లో లేదా వ్యవసాయ పనులను చేయించినట్లయితే చట్టరీత్యా నేరం అన్నారు. పారా లీగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ న్యాయం దృష్టిలో అందరూ సమానులే న్యాయానికి గొప్ప బీద అన్నా తేడా లేదు అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తుంది.కోర్టులందు పెండింగ్లో ఉన్న కేసుల్లో ఇరుపక్షాలు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మమత ఆశా కార్యకర్తలు భాగ్యమ్మ, రజిత, పద్మ, షాహిని, అనూష,తదితరులు పాల్గొన్నారు.

# దేవాంగ విద్యా కమిటీ ఆధ్వర్యంలో సుంకరి గంగా మోహన్ కు సన్మానం



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 13 :**

ప్రతిభా పురస్కార్ 2026 సందర్భంగా స్థానిక జిల్లా దేవాంగ కమిటీ సభ్యులు గోపాల వినాయక్, పసుపుల రఘునాథ్, కామణి చంద్రమోహన్, బోనికి రాము పి. భూమేశ్వర్ కొంగిరాము, కొంగి మోహన్, విజయభారతి రిపోర్టర్ సుంకరి సుంకరి గంగామోహన్ ని మేమంటో, శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన వివిధ సమస్యలను సత్వరమే స్పందించి సమస్యలను పరిష్కార మార్గంలో ముందుంటున్న రిపోర్టర్ సుంకరి గంగామోన్ ముందున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రిపోర్టర్ విద్యా వ్యవస్థలు వివిధ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే క్రమంలో బడిబాట కార్యక్రమం చేపడుతున్న తరుణంలో ఉపాధ్యాయులకు వెన్నంటి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ తాను అంతర్గతంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సందర్భంగా జిల్లా దేవాంగ విద్యా కమిటీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాంగ విద్యార్థిని విద్యార్థుల అభివృద్ధికి గత 23 సంవత్సరాలు నుండి పలు రకాలైనటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. దేవాంగ విద్యార్థులకు వెన్నంటి ఉండి వారి చదువు లో కాంపిటేటివ్ స్పిరిట్ ను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నగదు మేమంటో పురస్కారాలు అందజేస్తున్నారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించిన వారిని కూడా సన్మానించడం జరుగుతుంది. అదేవిధంగా చదువులో ముందున్న విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి దిశా నిర్దేశాలను కల్పిస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ తోగల చిరంజీవులు రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టెక్స్ చోళ రాజేశ్వర్, ఐఏఎస్ కొంగి. గంగాధర్ ను గుర్తు చేసుకున్నారు.

# మోదీ 12 ఏళ్ల పాలనా స్ఫూర్తితో చీపురు పట్టి ఊడ్చి పైపుతో నీళ్లు వట్టిన బండి సంజయ్

## క్లాస్ రూంల ను అద్దంలా మార్చిన : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ మీడియా టుడే , జూన్ 13 :**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్ల కుసుమ రామయ్య జెడ్పి హెచ్ఎస్ లో " స్వచ్ఛ పాఠశాల స్వచ్ఛ భారత్ " కార్యక్రమంలో భాగంగా ఒక కార్యకర్తగా మారారు. ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను స్వచ్ఛ పాఠశాల స్వచ్ఛ భారత్ పేరుతో శుభ్రం చేసే పనికి శ్రీకారం చుట్టారు. తన పార్లమెంట్ పరిధిలోని ప్రతి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలంటూ బండి సంజయ్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం నియోజకవర్గం వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలంతా కలిసి తమ తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రం చేశారు. సొంతంగా చీపురు తెచ్చుకుని, క్లాత్, మగ్గు, బకెట్ తెచ్చుకుని తరగతి గదులను క్లీన్ చేశారు. అందులో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేశారు. స్వయంగా చీపురు పట్టి ఊడ్చారు. పైపు తో నీల్లు పట్టి తరగతి గదిని క్లీన్ చేశారు. ఆ తరువాత శు భ్రంగా తుడిచారు. విద్యార్థులు కూర్చునే టేబుల్ కింద దుమ్ము ధూళి లేకుండా క్లీన్ చేశారు. తరగతి గదిలోని మూలమూలకు వెళ్లి చీపురు పట్టి ఊడ్చారు. నీళ్లతో క్లీన్ చేశారు. తరగతి ఆవరణలోనూ నీళ్లు చల్లారు. నీళ్లు చల్లి తరగతి గదులను పరిశుభ్రం చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. కేంద్ర మంత్రి పిలుపు మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ పాఠశాల పేరుతో తరగతి గదులను బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు శుభ్రం చేస్తూ. నీళ్లతో క్లీన్ చేశారు. చాలా చోట్ల కార్యకర్తలు సొంతంగా చీపురు, మగ్గు, బకెట్, క్లాత్ తీసుకొచ్చి శుభ్రం చేయడం కన్పించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ : మోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వివిధ వర్గాలను కలుస్తున్నాం. అనేక సభలు, సమ్మేళనాలు నిర్వహిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా 'స్వచ్ఛ పాఠశాల స్వచ్ఛ భారత్ పేరుతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని పాఠశాలలను పరిశుభ్రం చేయాలని నిర్ణ యిం చాం. రాజకీయాలకు అతీతంగా మన పాఠశాలను మనం శుభ్రం చేసుకుందామని కోరాం. స్ఫూర్తిదా యకమైన సేవా కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారు. టీచర్లు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు కూడా పాల్గొని తమ వంతు బాధ్యతను నెరవేరుస్తున్నారు అని అన్నారు . శుక్రవారం ఏ స్కూల్ ను ఎవరెవరు శుభ్రం చేయాలనే విషయంపై శుక్రవారం రోజు టిఫిన్ బైఠక్' నిర్వహించాం. అందులో భాగంగా పాఠశాలలను శుభ్రం చేస్తున్నాం. దీంతోపాటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరుతూ సోమవారం గ్రామాలు, మండలాల వారీగా ర్యాలీలు కూడా నిర్వహించబోతున్నాం. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నది నా సంకల్పం. అందులో భాగంగానే ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఈసారి కూడా సైకిళ్లు అందించబోతున్నాం. టెన్త్ విద్యార్థులందరికీ నా వేతనం నుండి పరీక్ష ఫీజు చెల్లిస్తా. పాఠశాల అభ్యున్నతి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతా. పాఠశాలలో నెలకొన్న సమస్యలపైనా త్వరలోనే సమీక్ష చేస్తా. పరిష్కారానికి చర్యలు తీసుకుంటాను అని అన్నారు







# తాగునీరు అందించండి మహాప్రభో

## నీళ్లు లేక బిక్కుబిక్కుమంటున్న సుద్దాల గ్రామంలోని కాలనీ వాసులు:అంగడి కృష్ణ



**ఆలేరు నియోజకవర్గం, జూన్13(మీడియా టుడే):**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలో తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న తమ కాలనీకి వెంటనే నీటిని సరఫరా చేయాలని కాలనీ వాసులు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల తరఫున అంగడి కృష్ణ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తాగునీటి కొరత తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీలో నివసిస్తున్న ప్రజలు రోజువారీ అవసరాలకు కూడా నీరు దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు ,మహిళలు నీటి కోసం పడుతున్న కష్టాలు వర్ణనాతీతమని అన్నారు. తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తాగునీటిని కాలనీకి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని అంగడి కృష్ణ డిమాండ్ చేశారు. ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటిని అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. కాలనీ ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని,లేకపోతే ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి కాలనీ వాసులకు ఉపశమనం కల్పించాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## ధనావత్ శంకర్ నాయక్




**ఆలేరు నియోజకవర్గం, జూన్13(మీడియా టుడే):**

ఏఐసీసీ, టిపిసీసీ మరియు డీసీసీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఆదేశానుసారం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో (1)బద్దు తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా గూగులోత్ నర్సింహ నాయక్.(2)మల్కాపుర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా అన్నోజు ఆనంద్ చారి.(3)బిల్యా తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా గూగులోత్ తరుణ్ నాయక్.(4)ధర్మారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా గూగులోత్ రాజు నాయక్.(5)రామోజీ నాయక్ తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా బానోత్ శివ నాయక్ లను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది.తదనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేయాలని, పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి పనిచేయాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృధి, సంక్షేమ పథకాలను అర్హులకు చేరేలా చూడాలనీ ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్,బీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల అయిలయ్య,మండల మహిళా శాఖ అధ్యక్షురాలు తుమ్మల మమత తిరుపతి రెడ్డి,సర్పంచ్ల ఫోరం జిల్లా ప్రచార కార్యదర్శి భూక్య రాజారామ్ నాయక్, సర్పంచ్లు గూగులోత్ కవిత శ్రీను నాయక్,సోన్నాయిల రఘు, ధనావత్ రజినీ సురేందర్ నాయక్,బానోత్ సతీష్ నాయక్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల శేఖర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ పట్టు నాయక్,మండల ఉపాధ్యక్షులు పనగట్ల సుదర్శన్ గౌడ్,ఆలేరు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ వినోద్ నాయక్,ఎస్టీసెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ సుధాకర్ నాయక్,మండల సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్ నాయక్,ఉపసర్పంచ్ ధీరావత్ రాములు నాయక్, ఆకుల బాలయ్య,నాయకులు నరేందర్ నాయక్,శ్రీను, నవీన్,చందర్,హీరలాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14న దేవరకొండ ఫౌండేషన్ మెరిట్స్ స్కాలర్షిప్ ప్రధానోత్సవం

## జిల్లా విద్యాధికారి



**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 13):** దేవరకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నటుడు విజయ్ దేవరకొండ వారి సతీమణి రష్మిక మరియు వారి కుటుంబ సభ్యులు అచ్చంపేట డివిజన్ పరిధిలోని ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు 9 మరియు 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ మరియు ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్‌లను వార్ స్వగ్రామమైన అచ్చంపేట నియోజకవర్గం బలమూరు మండలం తుమ్మలపేట గ్రామంలో గల వారి స్వగృహంలో అందజేయనున్నారు.ఈ సందర్భంగా అచ్చంపేట డివిజన్‌లోని 6 మండలాల నుండి మండల విద్యాధికారులు లిస్టులో ఉన్న 45 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు మెరిట్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన 181 మంది విద్యార్థులు మరియు వారి తల్లి లేదా తండ్రి పాల్గొంటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు.జిల్లా కలెక్టర్ ఁ జిల్లా మేజిస్ట్రేట్, హాజరుకానున్నారని తెలిపారు.ఉదయం 10:00 గంటలకు విజయ్ దేవరకొండ స్వగృహం, తుమ్మన్‌పేట గ్రామం, బల్మూరు మండలంమధ్యాహ్నం భోజనం ఏర్పాటు కూడా చేయడమైనదని,ఈ కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులు, వారి తల్లి లేదా తండ్రి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారులకు ప్రత్యేక ప్రవేశ పాస్‌లు జారీ చేయబడతాయి. పాస్ కలిగిన వారికే కార్యక్రమ ప్రాంగణంలో ప్రవేశం కల్పించబడుతుందని.అందరూ నిర్ణీత సమయానికి వేదికకు చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు శనివారం ఒక ప్రకటనలో కోరారు.

# గ్రామాల అభివృద్ధి కుంటుపడుతోంది.. నిధులు విడుదల చేయాలని డిమాండ్

**జగదేవ్ పూర్ :జూన్ 13 ,(మీడియా టుడే)**
జగదేవ్ పూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సర్పంచులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయడం వల్ల గ్రామాల అభివృద్ధి పనులు దెబ్బతింటున్నాయని అన్నారు.నిధుల కొరత కారణంగా సిబ్బందికి జీతాలు చెల్లించడం, విద్యుత్ బిల్లులు చెల్లించడం, పారిశుద్ధ్య పనులు నిర్వహించడం కష్టంగా మారిందన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు కూడా పెండింగ్‌లో ఉండటంతో గ్రామ పంచాయతీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.ప్రభుత్వం వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేయాలని, లేని పక్షంలో సర్పంచులందరితో కలిసి కలెక్టరేట్ ముట్టడి



కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సర్పంచులు ఆలేటి కవిత, లోలాకర్ రెడ్డి, రాచమల్ల ఎల్లేష్, కుదుదుల రజిత, జుర్రు స్రవంతి వెంకటేష్, పరశురాం, చెక్కల పరమేశ్వర్, బత్తిని రాజు, క్యాసారం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

**పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టండి**
**నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తి కావాల్సిందే**
**పాలకవర్గం సభ్యులు, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించండి..**
**ఇస్నాపూర్ డంప్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం..**
**ఐదు మున్సిపాలిటీలలో చేపడుతున్న అభివృద్ధి పనుల పై సమీక్ష..**
**పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 13 :** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో ఇటీవల శంకుస్థాపన చేసిన 75 కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిషనర్లు, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెలలో ప్రతి మున్సిపాలిటీలో చేపట్టిన 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల పరిధిలో 50 శాతం పనులు ప్రారంభమయ్యాయని.. మిగిలిన పనులు అతి త్వరలో ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. జిన్నారం మున్సిపల్ పరిధిలో టెండర్లు పొందిన కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కావడంలేదని చైర్మన్ జనార్ధన్, కమిషనర్ నాగేందర్ తెలిపారు. టెండర్లు పొంది.. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లు అందరినీ బ్లాక్ లిస్ట్ లో పెట్టడంతో పాటు.. తిరిగి టెండర్లు రీ కాల్ చేయాలని ఎమ్మెల్యే సూచించారు. గడ్డపోతారం పరిధిలో మొత్తం 15 పనులకు శంకుస్థాపన చేయగా.. వచ్చే వారంలో అన్ని పనులు ప్రారంభమవుతాయని కమిషనర్ తాన్య తెలిపారు. అభివృద్ధి పనుల అంశంలో నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలించాలని ఆదేశించారు. ప్రజలకు జవాబుదారిగా పనిచేసినప్పుడే అధికారులు, ప్రజా ప్రతినిధులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ఇస్నాపూర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడతామని ఎమ్మెల్యే తెలిపారు. అతి త్వరలో మున్సిపల్ పరిధిలో 10 ఎకరాలు కేటాయించి.. బయో మైనింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి మున్సిపల్ పరిధిలో పది కోట్ల రూపాయలతో ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సంయుక్తంగా నిధులు అందించనున్నాయని.. ఇందుకు సంబంధించి ఆయా మున్సిపల్ పాలకవర్గాలు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మున్సిపల్ పాలకవర్గం సభ్యులు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుంటూ వారి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు సుమలత, ప్రమీల, సుష్మ, కుమార్ గౌడ్, జనార్ధన్, వైస్ చైర్మన్లు సంధ్య గోవర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మహేందర్ గౌడ్, కమిషనర్లు వెంకట కిషన్, అజయ్ రెడ్డి, తాన్య, దశరథ్, నరేందర్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పూసల కులానికి డీఎన్‌టిగా అధికారిక గుర్తింపు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 13 :** తెలంగాణ రాష్ట్ర పూసల సమాజం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న శుభవార్తను రాష్ట్ర ప్రభుత్వం జీవో రూపంలో విడుదల చేయడం ఆనంద దాయకమని గతంలో బీసీ.డీలో ఉన్న పూసల కులం బీసీ.ఏలోకి రావడం ఒక విజయమైతే, ఇప్పుడు డీనోటిఫైడ్ ట్రైబ్స్ డి. ఎన్. టి జాబితాలో అధికారికంగా చోటు దక్కడం మరో చారిత్రాత్మక విజయంగా నిలిచిందని ఈ గుర్తింపు కోసం నిరంతరం కృషి చేసిన కేంద్ర డీఎన్‌టీ కమిషన్ బోర్డు కార్యదర్శి అప్పారావు, రాష్ట్ర ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కి, అప్పటి బీసీ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం ఐ ఏ ఎస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా పూసల కులం డీఎన్‌టీ కులమని ధృవీకరిస్తూ కేంద్రానికి పంపిన నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తింపు ప్రకటించింది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎన్‌టీ కులాల జాబితాలో పూసల కులం ఉండటం ప్రతి పూసల బిడ్డకు గర్వకారణమని త్వరలోనే డీఎన్‌టీ సర్టిఫికెట్లు కూడా జారీ చేస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ



ప్రకటించడం మరింత సంతోషకరంగా ఉందని. ఈ విజయానికి తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం, పూసల చైతన్య వేదిక, తెలంగాణ యువజన సంఘం, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కుల పెద్దలు, మహిళలు, యువత, ప్రతి పూసల బంధువు అందించిన సహకారం అమూల్యం వారి సేవలు మరువలేనివి. ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం సాధించిన ఈ విజయం పూసల సమాజం ఐక్యతకు, పట్టుదలకు నిదర్శనమని జిల్లా అధ్యక్షులు రంగన్న తెలిపారు. ఈ కార్యక్రమం లో మధు బాబు, వినోద్ కుమార్, నరేష్, రవి, రమణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు సుందరీకరణ సంబరాలకు సర్వం సిద్ధం

- **ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**
- **దశాబ్దాల సమస్యకు పరిష్కారం లభిస్తున్న వేళ భారీగా తరలిరావాలని ప్రజలకు పిలుపు**
- **నాచారం, హెచ్‌ఎంటీ నగర్ డివిజన్లలో ఉత్సాహం**



**ఉప్పల్, జూన్ 13 (మీడియా టుడే ప్రతినిధి):** హెచ్‌ఎంటీ నగర్ పెద్ద చెరువు కట్టపై ఏర్పాటు చేస్తున్న చెరువు సుందరీకరణ సంబరాల కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ఈ ఏర్పాట్లను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణ, ఏర్పాట్లపై నిర్వాహకులతో చర్చించారు.దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పెద్ద చెరువు సమస్య పరిష్కార దిశగా అడుగులు పడుతున్న సందర్భంగా నాచారం, హెచ్‌ఎంటీ నగర్ డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, విట్టల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, వేముల మారయ్య, భూపాల్ రెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, ఖాదర్, లడ్డు, శివ తదితరులు పాల్గొన్నారు.

## వాగు ఉద్ధృత ప్రవాహంతో అచ్చంపేట చౌటపల్లి గ్రామాలకు రాకపోకలు బంద్

### వాగు ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే



**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 13):**
గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అచ్చంపేట మండలం చౌటపల్లి గ్రామానికి వెళ్లే దారిలో బ్రిడ్జిపై నుండి భారీగా వరద నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాగులు, వంకలుపొంగిపొర్లుతుండటంతో గ్రామస్తులు ప్రయాణాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విషయం తెలుసుకొని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శనివారం ఉదయం బ్రిడ్జ్ వద్ద కు చేరుకొని ,గ్రామ ప్రజలతో కలిసి పరిశీలించారు.హై లెవెల్ వంతెన నిర్మాణం ఏర్పాటు కొరకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కి ఫోన్ లో మాట్లాడి హై లెవెల్ వంతెన ఏర్పాటు చేయాలని కోరారు.వెంటనే స్పందించిన మంత్రి సీతక్క వంతెన నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసి పంపియాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు సిక్కుల యశోదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**ఆలేరు నియోజకవర్గం, జూన్13(మీడియా టుడే):**





యాదాద్రి భువనగిరి జిల్లా తూర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ సొక్కుల మోహన్ రెడ్డి మాతృమూర్తి సొక్కుల యశోదమ్మ మరణించడంతో వారి కుటుంబాన్ని శనివారం రోజు పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ బబ్బూరి రవీందర్ గౌడ్,సర్పంచ్ బద్దు నాయక్,చిన్న నరసింహారెడ్డి,పల్లెపాడు ఉప సర్పంచ్ రాగుల లత మహేష్, గుంటి శ్రీశైలం,తుపాకి బాలరాజు, గురు బాలరాజు,భాస్కర్ నాయక్,రామోజీ నాయక్, రాజేష్ నాయక్,కనకయ్య, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అందని ఇందిరమ్మ ఇల్లు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టారాజ్యం

**చిలుకూరు జూన్ 13 (మీడియా టుడే)–:**



చిలుకూరు మండలం రామచంద్ర నగర్ గ్రామంలో శనివారం విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుడిగం కిరణ్ కుమార్ వర్మ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాళ్ళ ఇష్టారాజ్యంగా పార్టీ కార్యకర్తలకే ఇల్లు పంపిణీ చేస్తున్నారని ఆయన అన్నారు గ్రామంలో ఐదుగు బలపీన వర్గాల్లో సెంటు భూమి లేని వాళ్ళు చాలామంది నిరుపేదలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం ఐదు ఎకరాల భూమి ఉన్నప్పటికీ మా పార్టీ కార్యకర్తలకే ఇల్లిచ్చుకుంటాం మీ దిక్కున కాడ చెప్పుకో అన్నట్లు ప్రవర్తిస్తున్నారు ఇది కరెక్ట్ కాదని ఈ విషయంపై మండలాధికారులు గ్రామ ప్రజలు సమగ్రంగా సర్వే చేసి పార్టీలకు అతీతంగా నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని అయినా అన్నారు లేని పక్షాన కలెక్టర్ ఆఫీస్ దృష్టికి తీసుకెళ్తామని పార్టీ పరంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు,

## ప్రజా సమస్యల పరిష్కారానికి 9వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే.



**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 13):**
ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శనివారం అచ్చంపేట పట్టణంలో 9 వ వార్డు ఆదర్శ నగర్ కాలనీ లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పర్యటించారు.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆదర్శనగర్ కాలనీలో లోతట్టు ప్రాంతంలో భారీగా వరద నీరు చేరి రహదారుల పైకి రావడం జరిగిందని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కాలనీ మధ్యలో నీరు చేరకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు , కాలనీ వాసులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్న కలెక్టరేట్ భవన పనులన్నీ పూర్తి కావాలి

### కలెక్టరేట్ ను అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయండి - కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 13 :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవనం పరిశీలించిన అనంతరం కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శనివారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన గేటు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, రోడ్లు-భవనాల శాఖ అధికారులకు,కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే అన్ని అభివృద్ధి,మౌలిక సదుపాయాల పనులు పూర్తి అవ్వాలని స్పష్టం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని హెలిప్యాడ్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు ఉండే రోడ్డు మార్గాన్ని పరిశీలించి, రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, ప్రోటోకాల్ ఏర్పాట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నరసింహాచారి, కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిని సర్వనాశనం చేసిన వారేఇప్పుడు దాని పరిరక్ష కులుగా మాట్లాడడం రాజకీయ దివాలా కోరుతనానికి నిదర్శనం

### భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 13** :సింగరేణిని సర్వనాశనం చేసిన వారే ఇప్పుడు దాని పరిరక్ష కులుగా మాట్లాడటం రాజకీయ దివా ళాకోరు తనానికి నిదర్శనమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిజాన్ని అబద్ధంగా, అబద్ధాన్ని నిజంగా మార్చే సంస్కృతి ఈ రాష్ట్రంలో ఒక్క కేసీఆర్ కుటుంబానికే అలవాటైందని ఘాటుగా విమర్శించారు. శనివారం భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూగత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని ఆదాయ వనరుగా కాకుండా దోపిడీ కేంద్రంగా మార్చిందని ఆరోపించారు. అందినకాడికి దోచుకుని, ఇప్పుడు సింగరేణి కోసం ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మాట్లాడటం ప్రజలను మోసం చేసేప్రయత్నమేనన్నారు .భూపాలపల్లికి రావాల్సిన 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటును రాజకీయ ప్రయోజనాల కోసం యాదాద్రికి రలించారని ఆరోపించారు.ప్రాజెక్టు వ్యయాలను అమాంతం పెంచి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. నాసిరకం సామగ్రి, అవినీతి నిర్మాణాలతో ప్లాంటును పనికిరాని స్థితికి చేర్చారని అన్నారు.అలాగే సింగరేణి పరిధిలోని ప్రజల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన డీఎంఎఫ్టీ, సీఎస్ఆర్ నిధులను సిద్దిపేట, హైదరాబాద్ వంటి ఇతర ప్రాంతాలకు తరలించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే కాదా అని ప్రశ్నించారు.గనుల వల్ల ఇబ్బందులు పడుతున్న భూపాలపల్లి ప్రజలకు న్యాయం చేయకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం నిధులను మళ్లించారనిఆరోపించారు.మాజీ మంత్రి హరీష్ రావు భూపాలపల్లి పర్యటనలో సింగరేణిపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.సింగరేణిని బలహీనపరిచిన వారే ఇప్పుడు దాని గురించి నీతులు చెప్పడం ప్రజలు గమనిస్తున్నారు అని వ్యాఖ్యానించారు .ప్రజల తీర్పును ఇంకా అర్థం చేసుకోని బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు, ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో రాష్ట్రాన్ని నష్టపరిచిన బీఆర్ఎస్‌కు ప్రజలు ఇప్పటికే గుణపాఠం చెప్పారని అన్నారు.అయినప్పటికీ తమ తప్పులను అంగీకరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం వారి రాజకీయ దివాళాకోర ఎతనానికిని దర్శనమని మండిపడ్డారు.ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిపనిచేస్తోందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు పసునూటి రాజేందర్,మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,టౌన్ అధ్యక్షుడు దేవన్,కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కరీంనగర్ లో ఘన స్వాగతం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 13 :** మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొద్దిసేపు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆగారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి జిల్లాలోని తాజా పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్డీవో షర్మిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కుమ్మరుల నూతన కమిటీ ఎన్నిక



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూన్ 13**

చిన్నంబావి మండలానికి సంబంధించిన కుమ్మర కుల సంఘానికి సంబంధించిన చిన్నంబావి మండల కమిటీని చిన్నదగడ గ్రామంలో వనపర్తి జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది, మండల అధ్యక్షులుగా ఎస్ వెంకట స్వామి చిన్న దగడ, ప్రధాన కార్యదర్శిగా ఎస్ నరేందర్ వెలగొండ, గౌరవ అధ్యక్షులుగా ఎస్ బుచ్చన్న గూడెం, కోశాధికారిగా కే శివకుమార్ గూడెం, ఉపాధ్యక్షులుగా, కాలూరి నారాయణ కాలూర్, పి కురుమయ్య పెద్దదగడ, బి ఉషన్ పెద్ద మార్, ఎస్ ఆంజనేయులు చిన్నదగడ, సహాయ కార్యదర్శిలుగా, జనార్దన్ వెల్టూర్, ఉపేందర్ వెలగొండ, ఎస్ నారాయణ చిన్నదగడ, ప్రచార కార్యదర్శిగా కురుమయ్య వెలగొండ, ఎస్ భాస్కర్ చిన్నదగడ, ఎస్ విష్ణు చిన్నదగడ, వివిధ గ్రామాలకు సంబంధించిన వాళ్లను మండల కమిటీ సభ్యులుగా ఎన్నిక చేయడం జరిగింది, యూత్ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ మెంబర్ బుద్దారం నరసింహా మాట్లాడుతూ,, కుమ్మర కులస్తులను వృత్తిదారులు గుర్తించి బీసీ బీ నుండి బీసీఏ గ్రూపులోకి మార్చాలని, కుమ్మర వృత్తిపై జీవిస్తున్న కుమ్మర వృత్తిదారులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి పది లక్షల బీమా సౌకర్యం వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో అన్ని గ్రామాల దేవతల ఆలయాలు ఆనాదిగా మా కుమ్మర పూర్వీకులు పూజారులుగా కొనసాగుతుండేవారు కాలాక్రమమైన గ్రామ ఆలయాలు అభివృద్ధి చెందిన తర్వాత, గ్రామంలో ఆలయ కమిటీలను ఏర్పాటు చేసుకొని కుమ్మరిని తొలగించడం జరుగుతుంది, కావున పెద్ద మనసుతో ఆలోచించి గత మాదిరిగా కుమ్మరులను గ్రామదేవత ఆలయాలు పూజలు కొనసాగిస్తూ, ధూప దీప నైవేద్యాలకు మరియు పూజారులకు గౌరవ వేతనం ప్రభుత్వ నిధులు కేటాయించి, మా కుమ్మరులకు జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు, స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ లో భాగంగా ప్రతి జిల్లా కేంద్రంలో వృత్తి శిక్షణ కేంద్రం కొరకు మూడు ఎకరాల భూమి కేటాయించి, ఆధునిక పద్ధతిలో శిక్షణ ఇప్పించి వారికి హాస్టల్ వసతి ప్రభుత్వం నిర్వహించాలని డిమాండ్ చేశారు, వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుమ్మర వృత్తిదారులకు ఉచిత కరెంటు వసతి కల్పించాలని, మరియు తయారుచేసిన పాత్రను అమ్ముకొనుటకు ప్రభుత్వం మార్కెటింగ్ ప్రధాన సెంటర్లలో సెటర్ లేదా దుకాణాలను ఏర్పాటు చేయుటకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు, 50 సంవత్సరాలు దాటిన కుమ్మర వృత్తిదారులు కుండలు చేయుటకు వారి శక్తి సామర్థ్యం సరిపోవు కావున ఇట్టి వారికి 5000 పెన్షన్ మంజూరు చేయాలని కోరారు, అదేవిధంగా కుమార్లకు రాజకీయ అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, రానున్న కాలంలో కుమ్మరులందరం కూడా ఐక్యంగా సంఘంగా సంఘటితంగా సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో, సూగూరు రాములు, వెంకటేష్, బొంబాయిమన్యంకొండ, వెంకటస్వామి, శివకుమార్, బుచ్చన్న రాము, శీను వివిధ గ్రామాలకు సంబంధించిన కుమ్మర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బదిలీపై వెళ్తున్న ఏ ఈ ఓ నార్య నాయక్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానం

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూన్ 13**



చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ క్లస్టర్‌లో ఎనిమిదేళ్లుగా సేవలందిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) నార్య నాయక్ బదిలీపై వెళ్తుండగా రైతులు, సర్పంచ్ ఉప సర్పంచ్ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. పెద్దమారూర్ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నార్య నాయక్ రైతుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేశారని తెలిపారు. ప్రభుత్వ వ్యవసాయ పథకాలను రైతులకు చేరవేయడంలో, పంటల్లో వచ్చే తెగుళ్ల నివారణకు అవసరమైన సూచనలు అందించడంలో ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు. రైతుల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేసి వ్యవసాయ రంగాభివృద్ధికి తోడ్పడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, కే. లక్ష్మయ్య, వార్డు సభ్యులు పురేందర్ నాయుడు, మాజీ సర్పంచ్ కల్వకోలు ఉషన్నయ్య, పరుశరాముడు, మాజీ వార్డు సభ్యుడు గడ్డం నరహరి, మద్దిలేటి నారాయణరావు, గొల్ల స్వామి, ములకలపల్లి నరసింహ, బోయ ఉత్తరయ్య, ముగి పెద్ద ఎల్లయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా బొమ్మకంటి కిషోర్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 13**



చౌటుప్పల్ ఉప సర్పంచ్ల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా బొమ్మకంటి కిషోర్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొయ్యలగూడెం గ్రామంలోని రెక్కల సత్తిరెడ్డి గార్డెన్లో నిర్వహించిన సమావేశంలో ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీని కూడా ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా మీసాల నరసింహ, ఉపాధ్యక్షులుగా జెల్ల పవన్ కుమార్, బాతరాజు ధనుంజయ్, పల్చం జయమ్మ, ప్రధాన కార్యదర్శిగా బోయ సదానందం, కార్యదర్శిగా శ్యామల చిరంజీవి, కార్యనిర్వహణ అధ్యక్షులుగా కందగట్ల సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా నిమ్మల సత్యనారాయణ, ముద్దం రమేష్ యాదవ్,కోశాధికారిగా వలం దాసు మహేష్ గౌడ్,గౌరవసల హాదారులుగా పిన్నింటి శ్రీనివాసరెడ్డి, ఉప్పునూతల నరసింహ,సుర్కంటి ప్రభాకర్ రెడ్డి,ఫకీరు శ్రీనివాస్ రెడ్డి,కమిటీ సభ్యులుగా బోయిని లింగస్వామి యాదవ్, గడ్డం సత్తయ్య, పెరుమాండ్ల లింగస్వామి, బక్కన్నగారి శ్రవణ్ కుమార్,సామిడి శ్రీనివాస్ రెడ్డి, సుర్కంటి అనుపు రెడ్డి,డి రాజులను ఎన్నుకున్నారు.సమావేశంలో పలువురు ఉప సర్పంచులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, ఉప సర్పంచుల హక్కుల పరిరక్షణకు బొమ్మకంటి కిషోర్ కుమార్ సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఏకగ్రీవంగా మండల అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల బొమ్మకంటి కిషోర్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, మండలంలోని అన్ని గ్రామాల ఉప సర్పంచులను సమన్వయం చేసుకుంటూ వారి సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై నూతన అధ్యక్షుడు బొమ్మకంటి కిషోర్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉపాధి హామీ కూలీలతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్

**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , జూన్ 13 :**



హుస్నాబాద్ నుండి కరీంనగర్‌కు వెళ్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్గమధ్యంలో ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహిస్తున్న కూలీలను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల పురోగతి, పనుల నిర్వహణ విధానం, వేతనాల చెల్లింపులు, పని పరిస్థితులు తదితర అంశాలపై కూలీలతో మాట్లాడారు. పనులు చేస్తున్న ప్రదేశాలను పరిశీలించిన మంత్రి, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ పేద కుటుంబాలకు ఉపాధి కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం కూలీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పక్కన నిర్మించనున్న నూతన దేవాలయాల కరపత్ర ఆవిష్కరణ

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 13:**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని చిన్నకొండూర్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం సమీపంలో నిర్మించనున్న నూతన దేవాలయాల నిర్మాణ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని శ్రీ రామలింగేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎరుకుల రామదాస్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య,ఉప సర్పంచ్ గడ్డం సత్తయ్యలు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించే లక్ష్యంతో నూతన దేవాలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో దేవాలయ నిర్మాణ పనులువిజయవంతంగా పూర్తయ్యేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు ఎరుకల రాందాస్ గౌడ్ మాట్లాడుతూ తన ఆధ్వర్యంలో నూతన దేవాలయాలను నిర్మించడం పూర్వజన్మ సుకృతం అనిఅన్నారు. దేవాలయాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు గ్రామ అభివృద్ధికి కూడా దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏ ఈ ఓ నార్య నాయక్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానం

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూన్ 13**




చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ క్లస్టర్‌లో ఎనిమిదేళ్ళుగా సేవలందిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) నార్య నాయక్ బదిలీపై వెళ్తుండగా రైతులు, సర్పంచ్ ఉప సర్పంచ్ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. పెద్దమారూర్ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నార్య నాయక్ రైతుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేశారని తెలిపారు. ప్రభుత్వ వ్యవసాయ పథకాలను రైతులకు చేరవేయడంలో, పంటల్లో వచ్చే తెగుళ్ల నివారణకు అవసరమైన సూచనలు అందించడంలో ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు. రైతుల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేసి వ్యవసాయ రంగాభివృద్ధికి తోడ్పడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, కే. లక్ష్మయ్య, వార్డు సభ్యులు పురేందర్ నాయుడు, మాజీ సర్పంచ్ కల్వకోలు ఉషన్నయ్య, పరుశరాముడు, మాజీ వార్డు సభ్యుడు గడ్డం నరహరి, మద్దిలేటి నారాయణరావు, గొల్ల స్వామి, ములకలపల్లి నరసింహ, బోయ ఉత్తరయ్య, ముగి పెద్ద ఎల్లయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ అసెంబ్లీ బీఎస్పీ ఉపాధ్యక్షుడిగా వంపు వెంకటేష్ నియామకం

**- నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు మల్లెపోగు విజయ రాజు**

**- పార్టీ కండువా కప్పి స్వాగతించిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు**

**- కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పార్టీ నేతలు**



**ఉప్పల్, జూన్ 13 (మీడియా టుడే ప్రతినిధి):**
బహుజన్ సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బృందం ఆధ్వర్యంలో ఉప్పల్ అసెంబ్లీ నూతన ఉపాధ్యక్షుడిగా రామంతపూర్ రాజేంద్రనగర్ కాలనీకి చెందిన వంపు వెంకటేష్‌ను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లెపోగు విజయ రాజు నియామక పత్రాన్ని అందజేసి, పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ్, ఉపాధ్యక్షులు కొండ అప్పారావు, కార్యదర్శి గ్యార గోవర్ధన్, ఈసీ సభ్యులు సుక్క దయానంద్, బోడుప్పల్ ఇన్‌చార్జి బొట్ల విజయ్, అసెంబ్లీ అధ్యక్షులు మీంద్రాల నర్సింగ్ రావు, నూతన బీఎస్పీ నాయకులు ఎండి జాఫర్‌తో పాటు బామ్‌సెఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో గంజాయి అక్రమ విక్రయాలపై పోలీసుల దాడి.. 4.2 కిలోల గంజాయి స్వాధీనం

**- నిందితుడి వద్ద నుంచి 1,014 గంజాయి ప్యాకెట్లు, మొబైల్ ఫోన్ స్వాధీనం**

**- ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ముసుగులో గంజాయి విక్రయాలు చేస్తున్నట్లు వెల్లడి**

**- నిందితుడికి న్యాయస్థానం జ్యుడీషియల్ కస్టడీ విధింపు**



**ఉప్పల్, జూన్ 13 (మీడియా టుడే ప్రతినిధి):**
డీపీఈఓ మల్కాజిగిరి ఆదేశాల మేరకు, ఏఈఎస్ మల్కాజిగిరి పర్యవేక్షణలో ఎస్‌హెచ్‌ఓ ఉప్పల్ పోలీసుల బృందం విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఉప్పల్ నల్ల చెరువు కట్ట బస్ స్టాప్ వెనుక భాగంలో దాడి నిర్వహించింది. ఈ సందర్భంగా ఎండిన గంజాయి అక్రమ నిల్వలు, విక్రయాలకు సంబంధించిన కేసును పోలీసులు గుర్తించారు. దాడిలో నిందితుడు షంషీర్ అలీ ఖాన్ (32), తండ్రి ఖాదర్ అలీ ఖాన్ వద్ద నుంచి సుమారు 4 గ్రాముల చొప్పున ప్యాక్ చేసిన 1,014 ఎండిన గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మొత్తం 4.2 కిలోలుగా పోలీసులు తెలిపారు. అలాగే ఒక వివో వీ29ఈ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు నారపల్లిలోని బావర్చీ రెస్టారెంట్ పక్కన "వసీమ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్" పేరుతో ఫాస్ట్ ఫుడ్ దుకాణం నిర్వహిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. విచారణలో నిందితుడు నాగ్‌పూర్ నుంచి ఒక్కో 4 గ్రాముల గంజాయి ప్యాకెట్‌ను రూ.100 చొప్పున కొనుగోలు చేసి, వినియోగదారులకు రూ.300 చొప్పున విక్రయిస్తున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు. ఫాస్ట్ ఫుడ్ వ్యాపార ఆదాయంతో పాటు గంజాయి విక్రయాల ద్వారా అదనపు ఆదాయం పొందుతున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితుడిపై 2026 సంవత్సరంలో బీబీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే ఒక ఎన్‌డీపీఎస్ కేసు నమోదై ఉన్నట్లు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు పత్రాలు, స్వాధీనం చేసిన ఆస్తులతో న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం నిందితుడికి జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఈ దాడిలో బి. ఓంకార్, పీఈఐ, శ్రీనివాసులు, పీఈఎస్ఐ, నరేష్ రెడ్డి, పీఈఎస్ఐతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుల తల్లి సరస్వతీ దేవి విగ్రహాన్ని శుభ్రం చేసి పూజ చేసిన ఓబిసి , రాష్ట్ర కార్యదర్శి అడిచెర్ల రాజు




**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 13**
శనివారం రోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ పాఠశాల స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైనా బీజేపీ ఓబిసి రాష్ట్ర కార్యదర్శి అడిచెర్ల రాజు మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ఆదేశాల మేరకు జూన్ 2 నుంచి 21 తారీకు వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచన మేరకు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలో శనివారం రోజు పాఠశాల గదులు , విధ్యార్థులు బెంచీలు కుర్చీలు , ఆవరణంలోని వరండా , శుభ్రంగా కడిగి పాఠశాల ఆవరణంలో ఉన్న కలుపు మొక్కలు , తీసేసి డ్రైనేజ్ సమస్యలు క్లియర్ చేసి , గ్రౌండ్ లో ఉన్న చెత్తాచెదారాన్ని ఉడ్చి చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహాన్ని శుభ్రం చేసి కడిగి పూజ చేసి స్వచ్ పాఠశాలగా మార్చడం జరిగింది తిరిగి సోమవారం పాఠశాల పునః ప్రారంభం రోజు కనుక పిల్లలకి వేసవికాలం సెలవుల తర్వాత పాఠశాలకు వచ్చే పిల్లలకి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా శుభ్రపరిచి పిల్లలు మంచిగా చదువు మీద దృష్టి పెట్టే విధంగా ఉండాలని ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది అలాగే ప్రియతమ నాయకులు బండి సంజయ్ అన్న పిల్లల చదువుల కోసం చదువుకునే పేద పిల్లల కోసం ఎల్లప్పుడూ పరితపించే నాయకుడు గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పిల్లలకి పరీక్ష రుసుము చెల్లించడం జరిగింది దాంతోపాటు ప్రతి ఒక్కరికి పాఠశాలకు వచ్చి పోయే సమయాన్ని వృధా కాకుండా ప్రతి ఒక్కరికి ఉచితంగా సైకిలు అందజేయడం జరిగింది గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా 10వ తరగతి పిల్లలకి పరీక్ష ఫీజులు మరియు సమయం వృధా కాకుండా మళ్లీ అందరికీ సైకిల్ పంపిణీ కార్యక్రమం కూడా చేస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు త్వరలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి పిల్లలందరికీ సైకిలు ఇస్తారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అడుగుజాడల్లో నడిచే వ్యక్తిగా సంజయ్ అన్న పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పేద విద్యార్థుల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సేవే లక్ష్యంగా అభివృద్ధి ధ్యేయంగా కరీంనగర్ పార్లమెంటులో ఎప్పుడూ ఒక వినూత్న సేవా కార్యక్రమాలు పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు రోడ్లు బ్రిడ్జి పనులు హైవే రోడ్లు ప్రకృతి వైపరీత్యానికి ఎవరికైనా ఆపద వచ్చినా కూడా హైదరాబాద్ నుంచి రక్షణ దళాలను నేవీ ఆర్మీ బలగాలను తీసుకువచ్చి ఆదుకునే వ్యక్తి ఒక మాటలో చెప్పాలంటే కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు ఇలాంటి సేవ చేసేవ్యక్తి దొరకడం చాలా అదృష్టం,, అని అన్నారు అలాగే మన గ్రామాలలో ఉన్న ఏ ఒక్కరిని కూడా చదువు దూరంగా ఉండకుండా వివిధ కారణాల వల్ల బడికి వెళ్లలేని పిల్లలందరినీ గుర్తించి స్కూలుకు పంపించే విధంగా ప్రయత్నించాలి మరియు ప్రతి ఒక్కరిని పాఠశాలలకు వెళ్లి చదువుకునే విధంగా మండలంలోని అన్ని గ్రామాలలో ర్యాలీ కార్యక్రమం కూడా నిర్వహించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూముల అనిల్ కుమార్ మానకొండూరు అసెంబ్లీ జాయింట్ కన్వర్ బత్తిని స్వామి గౌడ్, తిప్పారపు శ్రావణ్, మ్యాకల మల్లేశం, పున్ని సంపత్, లంకోజ్ చంద్రం, కొనబోయిన బాలరాజు, మామిడి హరీష్,కొనబోయిన పరుశురాం, ప్రశాంత్, నాగరాజు, పరశురాములు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉప సర్పంచ్ల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా బొమ్మకంటి కిషోర్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 13:**
చౌటుప్పల్ ఉప సర్పంచ్ల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా బొమ్మకంటి కిషోర్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొయ్యలగూడెం గ్రామంలోని రెక్కల సత్తిరెడ్డి గార్డెన్లో నిర్వహించిన సమావేశంలో ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీని కూడా ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా మీసాల నరసింహ, ఉపాధ్యక్షులుగా జెల్ల పవన్ కుమార్, బాతరాజు ధనుంజయ్, పల్చం జయమ్మ, ప్రధాన కార్యదర్శిగా బోయ సదానందం, కార్యదర్శిగా శ్యామల చిరంజీవి, కార్యనిర్వహణ అధ్యక్షులుగా కందగట్ల సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా నిమ్మల సత్యనారాయణ, ముద్దం రమేష్ యాదవ్,కోశాధికారిగా వలం దాసు మహేష్ గౌడ్,గౌరవసల హాదారులుగా పిన్నింటి శ్రీనివాసరెడ్డి, ఉప్పునూతల నరసింహ,సుర్కంటి ప్రభాకర్ రెడ్డి,ఫకీరు శ్రీనివాస్ రెడ్డి,కమిటీ సభ్యులుగా బోయిని లింగస్వామి యాదవ్, గడ్డం సత్తయ్య, పెరుమాండ్ల లింగస్వామి, బక్కన్నగారి శ్రవణ్ కుమార్,సామిడి శ్రీనివాస్ రెడ్డి, సుర్కంటి అనుపు రెడ్డి,డి రాజులను ఎన్నుకున్నారు. సమావేశంలో పలువురు ఉప సర్పంచులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, ఉప సర్పంచుల హక్కుల పరిరక్షణకు బొమ్మకంటి కిషోర్ కుమార్ సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏకగ్రీవంగా మండల అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల బొమ్మకంటి కిషోర్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, మండలంలోని అన్ని గ్రామాల ఉప సర్పంచులను సమన్వయం చేసుకుంటూ వారి సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై నూతన అధ్యక్షుడు బొమ్మకంటి కిషోర్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నియోజకవర్గ స్థాయి బీఎల్‌ఏల శిక్షణా శిబిరం

**- షబ్బీర్ అలీ, తోట దేవి ప్రసన్న హాజరు**




**మణుగూరు,జూన్ 13( మీడియా టుడే):**
ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన పినపాక నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు షబ్బీర్ అలీ, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ముఖ్య అతిథులుగా హాజరై బీఎల్‌ఏలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న పోరాటం బూత్ స్థాయిలో విజయం సాధించినప్పుడే సార్థకమవుతుందని అన్నారు. ప్రతి బీఎల్ఏ ఒక సైనికుడిలా పనిచేస్తూ దొంగ ఓట్లు, ప్రలోభాలను తిప్పికొట్టి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని, బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పూర్తయ్యే వరకు బీఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు తదితర అంశాలను ఫారం-6, 7, 8 ద్వారా పూర్తి చేయించాలని తెలిపారు. ప్రతి బూత్‌లో వంద శాతం పోలింగ్ జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, బూత్ లెవల్ ఏజెంట్లు పార్టీకి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ పథకాల లబ్ధిదారులను కలిసి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం ద్వారానే ఎన్నికల్లో విజయం సాధించగలమని, ప్రతి బీఎల్ఏ తన పరిధిలోని ఓటర్లతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెంపొందించడంలో బీఎల్‌ఓలు, బీఎల్‌ఏల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, బీఎల్‌ఏలు, బీఎల్‌ఓలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం ఘటనను తీవ్రంగా ఖండించిన కొడకండ్ల రజక సంఘం ప్రతినిధులు

**తెలంగాణ ప్రభుత్వం రజకులకు ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకురావాలి**

**రాష్ట్ర రజక విద్యార్థి సంఘం నాయకులు దూదిగాని నాగరాజు**



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూన్13:**
ఖమ్మం జిల్లా తల్లంపాడు రజక మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటనను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రజక కులస్తులు ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ సంఘటనకు కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరగకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజకులకు ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకు రావాలని,రాష్ట్ర రజక విద్యార్థి సంఘం నాయకులు దూదిగాని నాగరాజు అన్నారు. ఖమ్మం జిల్లా సంఘటనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు వెంటనే స్పందించి ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కొడకండ్ల మండలం రజక సంఘం ప్రతినిధులు కోరారు. ఈ సంఘటనకు కారణమైన వ్యక్తిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రజక కులస్తులు అందరూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీమళ్లీ పునరావృతం కాకుండా,రజక కులస్తులపై అనేకమార్లు ఇలాంటి దాడులు జరుగుతూ వున్నా కూడా మరల ఇలాంటి దాడులు మళ్లీమళ్లీ జరగకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజకులకు రక్షణ కోసం ఒక ప్రత్యేకమైన చట్టాలను తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని,సంఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని మరో మారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. శనివారం రోజు కొడకండ్ల రజక సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

## ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు



**నడిగూడెం, జూన్ 13(మీడియా టుడే):**
తామంతా కలసి 20 సంవత్సరాల క్రితం చదువుకున్న తమ తోటి మిత్రుడు మండల కేంద్రానికి చెందిన కుంభం సాయిలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి తామంతా ఉన్నామనే భరోసా కల్పించిన 2005వ సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు. వారి కుటుంబం ఆర్థిక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని తమ వంతు సహాయంగా 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు .ఈ కార్యక్రమంలో 2005 పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## మన బడి- మన బాధ్యత స్వచ్ఛ పాఠశాల శుభ్రత కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న కేంద్ర మంత్రి

### -బండి సంజయ్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 13 :**
ప్రధాని మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని 49 డివిజన్ లోని కురుమవాడ లో గల రాంనగర్ గవర్నమెంట్ హై స్కూల్లో నిర్వహించిన మన బడి– మన బాధ్యత స్వచ్ఛత శుభ్రత లో భాగంగా తన స్వహస్తాలతో పాఠశాల నీటి తో కడిగి శుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని తెలిపారు. దేశంలో ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని, మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొని తమ వంతు సహకారం, కృషి చేయాలని పిలుపునిచ్చారు. 48 డివిజన్ కార్పొరేటర్ కర్రె పద్మ అనిల్ కుమార్, 49 డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్, 23 డివిజన్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి ఆధ్వర్యంలో "మన బడి – మన బాధ్యత " స్వచ్ఛ పాఠశాల శుభ్రత కార్యక్రమం శనివారం ఉదయం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు, కార్యకర్తలు, భూత్ అధ్యక్షులు, విద్య కమిటీ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 50 లక్షలతో సీసీ రోడ్లు సైడ్ డ్రెయిన్ పనులకు శ్రీకారం

### గ్రామాలు, కాలనీలు, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత - ఎమ్మెల్యే పాయం



**మణుగూరు,జూన్ 13( మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని సుందరయ్య నగర్, మేదర్ బస్తి, కుంకుడు చెట్ల గుంపు ప్రాంతాల్లో రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న రహదారి, మురుగునీటి పారుదల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాలు, కాలనీలు, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో నీటి నిల్వలు, బురద సమస్యలు తగ్గి ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు.పినపాక నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజలు కోరిన ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్ తదితర అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతూ ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిరినాకి నవీన్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ సైదులు, మైనారిటీ అధ్యక్షుడు రహీం పాషా, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు సామా శ్రీనివాసరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి డిమాండ్**

**- నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్**

**- జూన్ 14న ఇందిరాపార్క్ ధర్నా చౌక్ సభకు సంపూర్ణ మద్దతు**

**- విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు**




**హైదరాబాద్, జూన్ 13 (మీడియా టుడే ప్రతినిధి):**
కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి ఆరోపించింది. దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జూన్ 14న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో పెద్ద సంఖ్యలో పాల్గొంటామని వెల్లడించారు.ఈ సందర్భంగా కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ లక్షలాది మంది విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలకు హాజరవుతుంటే ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా వారి భవిష్యత్తు అనిశ్చితిలో పడుతోందన్నారు. నీట్ లీకేజీ ఘటనకు బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తూ యువత జీవితాలను ఇబ్బందుల్లోకి నెడుతోందన్నారు.ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని విద్యార్థులు, నిరుద్యోగ యువత, ప్రజాస్వామ్యవాదులు, సామాజిక సంస్థలు, ప్రజా సంఘాల నాయకులకు ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది.

# రేణిగుంటలో ఇసుక రీచ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 13 :**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామంలో గనుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇసుక రీచ్ ద్వారా స్థానిక యువతకు, గ్రామ ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.రీచ్ నిర్వహించడం వల్ల గ్రామానికే కాకుండా రాష్ట్రానికి కూడా ఆదాయం సమకూరుతుందన్నారు .ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా కార్యకలాపాలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు .గ్రామాభివృద్ధి, ప్రజల జీవనోపాధి మెరుగుదల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇసుక ట్రాక్టర్లు నడుపుకొని జీవనం సాగించే వారికి ఇదొక మంచి అవకాశమని, తాగి ట్రాక్టర్లు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని ఆయన సూచించారు. మితిమీరిన వేగంతో ట్రాక్టర్ నడపకూడదని, అతివేగమే ప్రమాదాలకు హేతువు అని ఆయన గుర్తు చేశారు. ఇసుక ట్రాక్టర్లను పోలీసులు ఆపినప్పుడు వాటికి సంబంధించిన పత్రాలను చూపించాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయ్ కుమార్,ఎస్ఐ అన్వర్, సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి గనుల శాఖ ఆర్ఐ తోపాటు తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,పార్టీ నాయకులు రాములు యాదవ్, ఎల్క రాజు,తుమ్మనపల్లి శ్రీనివాసరావు,గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, తమ్మినవేని రమేష్, కంది అశోక్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సంస్థలను బలహీనపరుస్తున్న కేంద్రం

**-సర్ పై బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి:**

**-అవగాహన శిబిరంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 13 :**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తోందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు.శనివారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్‌లో సర్ పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధానాల వల్ల రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని,ఇలాంటి తరుణంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుకూలురను, మైనార్టీ వర్గాలకు చెందిన వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించే కుట్రలో భాగంనే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) చేపట్టిందని ఆయన ఆరోపించారు. సర్ పై కాంగ్రెస్ పార్టీకి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని, ఆదమరిస్తే పార్టీకి అపార నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత బూత్ స్థాయి కార్యకర్తలపై ఉందన్నారు. గ్రామాలు, వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలను పరిశీలించి, కొత్తగా అర్హత పొందిన యువత పేర్లు నమోదు చేయించడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను గుర్తించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.అనంతరం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) పై కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు మానకొండూర్ నియోజకవర్గ సమన్వయకర్త, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అవగాహన కల్పించారు. సర్ లోని వివిధ అంశాలపై వివరిస్తూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అంతే కాకుండా బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సందేహాలను నరేందర్ రెడ్డి నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్, ఇల్లంతకుంట, బెజ్జంకి, గన్నేరువరం,మానకొండూర్, శంకరపట్నం మండలాల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, లింగాల శ్రీనివాస్, బొడ్డు సునిల్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండారి తిరుపతి, పార్టీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్రచారి, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మద్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్, కంది అశోక్ రెడ్డి, టి.రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, తొర్తి అరవింద్ తోపాటు పార్టీ జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# మోదీజీ పుష్కర సేవా కాలం ప్రజాసేవకు అంకితం

### సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**కాగజ్ నగర్ ,జూన్ 13( మీడియా టుడే)**
పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం మోదీజీ 12 సంవత్సరాల పరిపాలనా విజయాలపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయంటే అది కేవలం నరేంద్ర మోదీ ప్రభుత్వ చొరవ వల్లే అని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన , ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్నిధి, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన తదితర పథకాలతో సమాజంలో చిట్టచివర ఉన్న వ్యక్తికి కూడా అభివృద్ధి సంక్షేమ ఫలాలు దక్కాలనేదే మోదీజీ సంకల్పం అని కొనియాడారు.గ్రామాల్లో గ్రామపంచాయతీ నిధులు, ఉపాధి హామీ పనులు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా రోడ్లు, జాతీయ రహదారుల నిర్మాణం వల్ల పుష్కరకాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నరేంద్ర మోదీ ప్రభుత్వం చేసిందని కొనియాడారు.పైసలు లేని ప్రజా పాలన ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దండగ మారి వేషాలు మాని ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేవలం ప్రతిపక్షాలను విమర్శించడమే పనిగా పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఏం ఒరగబెట్టారని ప్రశ్నించారు. భాజపా స్టేట్ మీడియా ప్యానలిస్టు నామని మహేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సవివరంగా చెప్పారు. రాష్ట్రంలో కమిషన్ల సర్కార్ నడుస్తుందని, ప్రజల గోడు పట్టించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ధోని శ్రీశైలం, కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వరరావు, గజ్జల లావణ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరభద్ర చారి, సర్పంచులు ఓడేటి నానయ్య, తేలి బాపు, మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పుల్లా అశోక్ , కుంచాల విజయ్, జాడి తిరుపతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరిహరాద్వైతం అయ్యప్ప తత్త్వం

**నేటి నుంచి శ్రీ అయ్యప్ప దేవాలయ రజతోత్సవ వార్షికోత్సవం**

**వారంరోజుల పాటు వేడుకలు - భక్తుల కల్పతరువుగా... కోరిన కోర్కెలు తీర్చే దేవుడుగా**

**మెదక్ అయ్యప్ప స్వామి ఆలయం విరాజిల్లుతోంది**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 13**

. భక్తి శ్రద్ధలకు ప్రతి రూపకంగా ఉన్న ఆలయం రజతోత్సవ వేడుకలకు సిద్ధమైంది. స్థానిక బ్రాహ్మణ వీధిలో ఉన్న ఆలయం... 2001 మే 27న అనంతసాగర్ సరస్వతీ క్షేత్ర నిర్మాత, సరస్వతీ తత్వ ప్రచారాకులు ప్రత్యక్ష పర్యవేక్షణలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన అత్యంత వైభవంగా జరిగింది. ఆలయం ఏర్పాటై 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ వార్షికోత్సవం, కుంభాభిషేకం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 14 నుంచి 20 వరకు విశిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సదానంద మఠాధిపతి బసవకళ్యాణ్, మదనానంద పీఠాధీశ్వరులు (రంగంపేట) శ్రీశ్రీశ్రీ మాధవా నంద సరస్వతీ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణ, అష్టకాల విద్యా మనోహర్ శర్మ నిర్వహణలో మహారుద్ర పారాయణం, యజుర్వేద పారాయణం, దేవతా కళ్యాణం, పుష్పార్చన, హవనం, మహా కుంభాభిషేకం, రథోత్సవం, మహాపడి పూజ, దీపోత్సవం కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఆలయ ప్రత్యేకతలు...మెదక్ అయ్యప్ప దేవాలయంలో పంచ లోహ విగహాన్ని ప్రతిష్టించారు. ఏకశిలా పదునెట్టంబడి (18 మెట్లు) కలదు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా గణపతి ఆలయంలో గణపతి పంచాయతనం (శివుడు,సూర్యుడు, అంబిక, విష్ణు) విగ్రహాలను ప్రతిష్టించారు.లికార్తీక మాసంలో అయ్యప్ప మాల ధరించే భక్తులు... ప్రమాణం చేసే మాల వేసుకోవాలి. మండలకాలం పాటు దీక్షను కొనసాగించాలి.లి ఆలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా మొదటి కుంభాభిషేకం, 18వ వార్షికోత్సవం పురస్కరించుకొని రెండవ కుంభాభిషేకం వైభవంగా జరిగింది. రజతోత్సవ వార్షికోత్సవం సందర్భంగా మూడవ సారి కుంభాభిషేకం నిర్వహించనున్నారు. మెదక్ పరిసర ప్రాంతాల్లో భక్తుల చేత కుంభాభిషేకం కేవలం మెదక్ అయ్యప్ప ఆలయంలో మాత్రమే నిర్వహిస్తున్నారు.ఆలయంలో జరిగే నిత్యపూజలు..ప్రతి నెల ఆలయంలో సుబ్రహ్మణ్య ఉత్సవ మూర్తికి అభిషేకం, ఉత్తరా నక్షత్రం రోజు అయ్యప్ప ఉత్సవ మూర్తికి అభిషేకం, మలయాళ పాల్గున మాసంలో స్వామివారి జన్మదినం, మలయాళ చైత్ర మాసంలో విషు పూజ నిర్వహిస్తున్నారు. 14 నుంచి 20 వరకు కార్యక్రమాలు ఇలా...14-06-2026 ఆదివారం :05:00 సుప్రభాతము, మహాభిషేకము, అలంకరణఉ॥:07:00 కోటి రుద్ర పారాయణములో భాగముగా మహారుద్ర శ్రీసూక్త పారాయణములు,లక్ష పుష్పార్చన శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి సదానంద మఠాధిపతి బసవకళ్యాణ్, మదనానంద పీఠాధీశ్వరులు రంగంపేట వారి అనుగ్రహభాషణము, భోజన ప్రసాదములు. సా॥ 04:30 గణపతి స్తోత్రములుమొదలగు స్తోత్ర పారాయణములు జరుగును. రా॥ 07:30 చిన్నారులచే నృత్య ప్రదర్శన.15-06-2026, సోమవారంఉ:05:00 సుప్రభాతము, నిత్య పూజాదికాలు, అలంకరణ, మంటపాసాదనఉ 9:35 శ్రీ మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము, గురుపూజ, పంచగవ్య ప్రాశనము, అఖండ దీపస్థాపన, ఆచార్యాది ఋత్విగ్వరణము, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతో భద్ర మండల, ప్రధాన కలశ స్థాపన, అగ్నిప్రతిష్ఠ, ఔపాసనము, హవనము మరియు యజుర్వేద పారాయణముసా. 04:30 ఆవాహిత దేవతా హవనములు. శివానందలహరి పారాయణముసా.5:30 మహా లింగార్చన, ప్రదోషపూజ, అవధార యలు, తీర్థప్రసాద వినియోగము.రా 7:30 శ్రీమతి కొరిడే హరిణ పవన్ గారిచే సీతారాముల కళ్యాణము (కథ) 16-06-2026, మంగళవారముఉ.5:00: సుప్రభాతము, అభిషేకము, అలంకారము, ఆవాహితా దేవతా పూజ8:30 సహస్ర మోదక హవనము, యజుర్వేద పారాయణముఉ 11:30 శ్రీవల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణముసా.04:30, రుద్ర హవనము, సౌందర్యలహరి పారాయణముసాయంత్రం 05:30 ఆవాహిత దేవతా పూజ, అవధారయాలు, హారతి, తీర్థప్రసాద వినియోగము,రాత్రి శ్రీ నారసింహ గురుస్థానము భువనేశ్వరి చక్ర భజన, చుంచనకోట.17-06-2026, బుధవారముఉ 5:00 సుప్రభాతము, అభిషేకము, అలంకారము, ఆవాహిత దేవతా పూజలుఉ.8:30 ప్రధాన దేవత మంత్ర హవనములు, యజుర్వేద పారాయణము11:30 సిద్ధి బుద్ధి సమేత గణపతి కళ్యాణముసా.4:30 పంచసూక్త హవనములు, విష్ణు సహస్రనామ పారాయణముసా.4:30 ప్రదోషపూజ, అవధారయలు, హారతి, మంత్ర పుష్పము, ప్రసాద వితరణరా.7:30 అష్టావధానము బ్ర శ్రీ అష్టకాల విద్యాచరణ్ శర్మ గారిచే18-06-2026, గురువారముఉ. 5:00 సుప్రభాతము, అభిషేకము, అలంకార దర్శనము8:30 ఆవాహిత దేవతా పూజలు, శాంతి హవనము, శేష హవనములు, జయాదులు, బలిహరణము, మహా పూర్ణాహుతి, మహదాశీర్వచనము, అన్నప్రసాద వితరణసా.4:30 లలిత సహస్ర నామ స్తోత్రము, కనకధారా స్తోత్రము, దక్షిణామూర్తి స్తోత్ర పారాయణములుసా॥ 06:30 హరికథ : బ్ర॥శ్రీ॥ ముప్పవరపు సింహాచల శాస్త్రి గారిచే19-06-2026, శుక్రవారముఉ. 5:00 సుప్రభాతము ఉ॥ 07:00 అష్టోత్తర శత కలశ స్థాపన పూజ (108 కలశాలు)8:00 శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారిచే మూల విరాట్ మూర్తికి ఫల పంచామృత మహాభిషేకముబ్ర॥ శ్రీ॥ అష్టకాల విద్యామనోహర్ శర్మ గారిచే గోపుర శిఖరములకు అభిషేకము తదుపరి సమస్త భక్తులచే అభిషేకము సూచన: ధోవతి కట్టుకొని గోచీ పెట్టుకున్న వారికే అభిషేకము చేయు అవకాశం కలదు. (రెడీమేడ్ కుట్టిన ధోతులు కట్టుకొనరాదుసా.4:00 రథోత్సవము పట్టణ పురవీధులలో20-06-2026, శనివారముఉ.5:00 మహాభిషేకము, అలంకార దర్శనము , 10:00 గురుస్వామి టి.పి. హరిదాసు గారిచే ప్రప్రథముగా మహాపడి పూజ, అయ్యప్ప భక్త సేవా సమాజము వారిచే భజన జరుగును. సాయంత్రము దీపోత్సవము.

## ఎయిర్ ఫోర్స్ అకాడమీ కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు

**- దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో నిర్వహించిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్**

**- వాయుసేన అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

**- దేశ రక్షణలో సేవలందిస్తున్న సిబ్బందికి అభినందనలు**



**ఉప్పల్, జూన్ 13 (మీడియా టుడే ప్రతినిధి):** దుండిగల్‌లోని ఎయిర్ ఫోర్స్ అకాడమీలో నిర్వహించిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను పలువురు ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు, వినాయక నగర్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్, గాజుల రామారం కార్పొరేటర్ శేషగిరి రావు తదితరులు రక్షణ శాఖ మంత్రిని కలిశారు.దేశ రక్షణకు అంకితభావంతో సేవలందిస్తున్న భారత వాయుసేన అధికారులకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ భద్రత కోసం పనిచేస్తున్న వాయుసేన సిబ్బంది సేవలను అభినందించారు.

## ఆధ్యాత్మిక చింతనతో సమాజ శ్రేయస్సు కోసం నిర్మిస్తున్న ఆశ్రమానికి సహకరించిన డా. కొత్తపల్లి శ్రీనివాస్



**కాగజ్ నగర్,(మీడియా టుడే)జూన్13**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని గూడెం గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన శ్రీ శివరామదీక్షితాచల గురుపీఠ రాజయోగాశ్రమ నిర్మాణ పనులకు ఆశ్రమ నిర్మాణ కమిటీ సభ్యులకు విరాళాన్ని అందజేసిన డా. కొత్తపల్లి శ్రీనివాస్ అనంతరం వారు మాట్లాడుతు సమాజ శ్రేయస్సు కోరి, గురు బోధనలను భవిష్యత్ తరాలకు అందించే ఇలాంటి పవిత్ర ఆశ్రమ నిర్మాణంలో భాగస్వాములై నందుకు సంతోషంగా ఉందన్నరు.ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు సామల శంకర్,లెక్కల శంకరి,గడ్డం లక్ష్మయ్య,నాగుల రాజమౌళి, బిరికి శ్యామసుందర్ పాల్గొన్నారు.

## తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్‌గా దోసపాటి వెంకటేశ్వరావు.

**- టీజీ వెంకటేష్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత**



**అశ్వాపురం/తిరుపతి,జూన్ 13( మీడియా టుడే):** భక్తుల సేవే లక్ష్యంగా తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో, ఎస్‌కేటీ గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వరావు తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్‌గా దోసపాటి వెంకటేశ్వరావుటీజీ వెంకటేష్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేతకొత్తగూడెం, జూన్ 13: తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో తిరుమలలో భక్తుల సౌకర్యార్థం నిర్మించనున్న తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్‌గా ఎస్‌కేటీ గ్రూప్స్ సంస్థల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరావు ప్రమాణ స్వీకారం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆంధ్రప్రదేశ్ రాజకీయవేత్త టీజీ వెంకటేష్ చేతుల మీదుగా దోసపాటి వెంకటేశ్వరావు నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా దోసపాటి వెంకటేశ్వరావు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ భక్తుల కోసం తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణలోని పలు జిల్లాల నుంచి ఆర్య వైశ్య సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## మండల పార్టీ అధ్యక్షులు గా నియామకమైన బత్తిని సహదేవ్ గౌడ్ కు ఘన సన్మానం

**సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు : డాక్టర్ చీమ శ్రీనివాస్**

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జూన్ : 13**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన బత్తిని సహదేవ్ గౌడ్ ను ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కమిటీని వేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఉద్యమకారుల ఫోరం నాయకుడు బత్తిని సహదేవ గౌడ్ ను అధ్యక్షునిగా నియమించడం పట్ల ఆయన వర్షం వ్యక్తం చేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు సహదేవ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాట తప్పకుండా నెరవేరుస్తుందని, తనను సన్మానించిన ఉద్యమకారుల ఫోరం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, ఫోరం గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య, ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, చిలుగూరి సత్తిరెడ్డి, బత్తిని రవీందర్, మల్లం వెంకటేశం, బొడిగె సుదర్శన్, కదిరేని స్వామి, కొండూరు సత్తయ్య, దండ మల్లికార్జున్, సుంకి వెంకటేశం, పాల్గొన్నారు.

## ఒకప్పుడు ఆర్థిక సంక్షోభంలో ఉన్న భారత్ నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ఎదిగింది

**పుష్కరాలపాలననుఎలాంటి మచ్చలేకుండా భారత జాతి గర్వపడేలా పూర్తి"**

**దేశ చరిత్రను సంస్కృతిని విశ్వాసాలను ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు నరేంద్రమోడీ"**

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ - రాష్ట్ర అధికార ప్రతినిధి- వన్నాల వెంకటరమణ**

**జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్ రెడ్డి**




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 13:** భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యాలయంలో దేశప్రధానమంత్రి నరేంద్ర మోడీ12సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ ముఖ్య అతిథులుగా హాజరైనారు. మోడీ ప్రభుత్వ విజయాలను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పుష్కరకాల పాలనను ఎలాంటి మచ్చ లేకుండా భారత జాతి గర్వపడేలా పూర్తి చేశారని, భారతీయ జనతా పార్టీ ఆయన నాయకత్వంలో దేశానికి సుస్థిరమైన, ప్రజాకేంద్రిత పాలన అందించిందని పేర్కొన్నారు. దేశ చరిత్రను, సంస్కృతిని, విశ్వాసాలను ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడిగా మోడీ నిలిచారని అన్నారు.ఒకప్పుడు ఆర్థిక సంక్షోభంలో ఉన్న భారత్ నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ఎదిగిందని, కాపిటల్ ఎక్స్‌పెండిచర్ భారీగా పెరిగి మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతమైందని తెలిపారు. మహిళలగౌరవాన్నికాపాడేందుకు కోట్లాది మరుగుదొడ్లు నిర్మించడం,నాలుగు కోట్లకు పైగా ఇళ్లను నిర్మించి పేదల సొంతింటి కలను సాకారం చేయడం,కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచితఆహారధాన్యాలుఅందించడం వంటి కార్యక్రమాలు చారిత్రాత్మకమని పేర్కొన్నారు.ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.6,000 ఆర్థిక సహాయం, ఎరువులపై భారీ సబ్సిడీలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి, జాతీయ రహదారుల విస్తరణ, విమానాశ్రయాల సంఖ్య పెంపు, ప్రతి ఇంటికి తాగునీరు అందించే కార్యక్రమాలు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియజేశారు.25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకురావడం, మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశీయ తయారీని ప్రోత్సహించడం, రక్షణ రంగంలో దిగుమతుల దేశం నుంచి ఎగుమతుల దేశంగా భారత్ ఎదగడం, గ్రీన్ ఎనర్జీ రంగంలో ముందంజ వేయడం,ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవడం, దేశ భద్రతను బలోపేతం చేయడం మోడీ ప్రభుత్వ విశిష్ట విజయాలని తెలిపారు.రామ మందిర నిర్మాణం,దేశ సమైక్యతకు ప్రాధాన్యం, ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచే పాలన, ప్రపంచ వేదికపై భారత ప్రతిష్ఠను పెంచడం వంటి అనేక అంశాల్లో మోడీ చరిత్ర సృష్టించారని కొనియాడారు.రామగుండం ఎరువుల కర్మాగారాన్ని రూ.6300 కోట్లతో పునరుద్ధరించడం,కోచ్ ఫ్యాక్టరీ వంటి ప్రాజెక్టులు తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని,గుజరాత్ తరహాలో అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మిస్తామని హామీ ఇచ్చారు.మోడీ మరింత ఆరోగ్యవంతంగా ఉండి దేశ ప్రజలకు ఇంకా మరెన్నో సంవత్సరాలు సేవలందించాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్యవర్గ సభ్యులు 4వ వార్డ్ కౌన్సిలర్ కన్నం యుగదీశ్వర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు తాటికొండ రవి కిరణ్, దొంగల రాజేందర్,పెండ్యాల రాజు,జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి,జిల్లా కార్యదర్శి భూక్య భాగ్య,కార్యాలయం కార్యదర్శి వట్టెం తిరుపతి, అర్బన్ అధ్యక్షులు గీస సంపత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య, జిల్లా నాయకులు దేశెట్టి గోపాల్, బూర పద్మ,అజ్మీర సునీత,పద్మ పొన్నాల కొమరయ్య,విజేందర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాలేగాం గ్రామంలో ఉరివేసుకుని వ్యక్తి మృతి

**భైంసా జూన్ 13 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



భైంసా మండలం వాలేగాం గ్రామానికి చెందిన సదాశివ కూలి పని చేస్తూ జీవనం కొనసాగించాడు కొంత కాలంగా మద్యానికి అలవాటు పడ్డాడు అతనికి పెళ్లి చేసుకోవడానికి ఎవ్వరు కూడా ముందుగు రాకపోవడంతో జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరివేసుకుని మృతి చెందరు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుప్రియ ప్రెస్ నోట్ లో వెల్లడించారు.

మీడియా టుడే
ఆదివారం, జూన్ 14, 2026

# కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలు తగిన బుద్ధి చెప్తారు

**ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ హెచ్చరిక**

**-తుమ్మలపల్లి పగిడేరు వాగు లో-లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ**

**-అధికారులను బెదిరిస్తూ పనులు నిలిపివేయడంపై తీవ్ర ఆగ్రహం**

**- రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించాలని డిమాండ్**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామంలోని పగిడేరు వాగుపై నిర్మాణంలో ఉన్న లో-లెవెల్ బ్రిడ్జి పనులను ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఈరోజు (శనివారం) ఉదయం స్థానిక నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పనులు అకారణంగా నిలిచిపోవడం వల్ల గ్రామ ప్రజలు, రైతులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్సీ స్థానికులను అడిగి తెలుసుకున్నారు. రూ. 75 లక్షల పరిపాలన అనుమతులతో అధికారులు మార్కింగ్ ఇచ్చి ప్రారంభించిన ఈ బ్రిడ్జి పనులను, కొంతమంది కాంగ్రెస్ నాయకులు కావాలనే అడ్డుకుంటున్నారని స్థానిక రైతులు ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. బ్రిడ్జి పనులు చేస్తే సస్పెండ్ చేయిస్తాం, బదిలీలు చేయిస్తామని కాంగ్రెస్ నాయకులు అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, అందుకే అధికారులు ఇక్కడికి రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.
అభివృద్ధిని అడ్డుకోవడం తగదు -- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ స్థానిక రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. అధికార పార్టీ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలే తప్ప ఇలా అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో తప్ప సాధించిందేమీ లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పాలను సాగిస్తూ, చివరకు ప్రజా ఉపయోగకరమైన బ్రిడ్జి పనులను కూడా ఆటంకపరచడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సోయి తెచ్చుకోవాలని, లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమని హెచ్చరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి తుమ్మలపల్లి పగిడేరు వాగు బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.
**రైతులకు సకాలంలో యూరియా, విత్తనాలు అందించాలి:**
ప్రస్తుత వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులందరికీ ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు. యూరియాను యాప్‌ల ద్వారా కాకుండా నేరుగా షాపుల ద్వారానే, రైతు పాస్‌బుక్కులతో సంబంధం లేకుండా ప్రతి రైతుకు సరిపడా యూరియా బస్తాలను పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గారి వెంట వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు, స్థానిక సర్పంచ్ దేరంగుల వెంకటరమణ, ఖమ్మం జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు, దేరంగుల బ్రహ్మం, బోడపోతుల బాబు, దొడ్డపనేని రామారావు, కిలారు మాధవరావు, సర్పంచ్ పోగుల శ్రీను, పాసంగులపాటి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ సొందు, ఉప సర్పంచ్ కృష్ణ, దావ విజయకుమార్, అనుముల శ్రీను, వడ్లకుంట సతీష్, షేక్ ఖాదర్ బాబు, జట్ల శ్రీను, కాశిమల్ల సతీష్, ఎర్ర కృష్ణయ్య, ఇజ్జగాని రామారావు, బత్తుల వెంకన్న, కొణిజర్ల మండల సోషల్ మీడియా కన్వీనర్ కొత్తపల్లి వినయ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని రామకోటి సంస్థ ఆధ్వర్యంలో అభిషేకాలు

**నిర్వహించిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**

**కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పు రాంసాగర్ సీతారాములు**



**గజ్వేల్ జూన్ 13(మీడియా టు డే )**
ఈ సంవత్సరం వర్షాలు సంమృద్ధిగా కురవాలని శనివారంనాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలోని రామాలయంలోని సీతారాములకు ప్రత్యేక అభిషేకాలు పూజలు ఘనంగా నిర్వహించి వేడుకున్నారు. అనంతరం భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ వర్షాలు సంమృద్ధిగా కురుస్తేనే రైతు ఆనందంగా ఉంటారన్నారు. వర్షాలు సంమృద్ధిగా కురిసినట్లయితే పాడి పంటలు పండుతాయన్నారు. దీని ఆధారంగా వ్యవసాయం ముందుకు సాగుతుందన్నారు. దేశానికి రైతే వెన్నుముఖ. అలాంటి రైతు సుఖంగా లేకుంటే పరిపాలనా అస్తవ్యస్థంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయ అధ్యక్షులు ఎనిశెట్టి వెంకటేశం, నాయిని ఆదిరెడ్డి, బిక్కుమల్ల నగేష్, శ్రావణ్, చంద్రమౌళి, రామకృష్ణ, చంద్రం పాల్గొన్నారు.

# పెద్దమారూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-21 ఏళ్ల తర్వాత - 'ఒరేయ్.. ఎలా ఉన్నావ్' అంటూ మళ్లీ కలిసిన మిత్రులు**



**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూన్ 13**
21 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 40 మంది పూర్వ విద్యార్థులు, ఆరుగురు ఉపాధ్యాయులు ఒకే వేదికపై కలుసుకుని పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న సహపాఠులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి అల్లరి, తరగతి గదిలో జరిగిన సరదా సంఘటనలను గుర్తు చేసుకున్నారు. పలువురు భావోద్వేగానికి లోనవుతూ పాత అనుబంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు. ప్రస్తుతం తాము వివిధ రంగాల్లో స్థిరపడిన విధానం, జీవిత ప్రయాణంలో ఎదురైన అనుభవాలను పరస్పరం పంచుకున్నారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. తాము ఈ స్థాయికి చేరుకోవడంలో ఉపాధ్యాయుల ప్రోత్సాహం, మార్గదర్శకత్వం కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తరచూకలుసుకుంటూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతరెడ్డి, విష్ణు, ఈశ్వర్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు మోహన్, నిర్మల మేడం, అటెండర్ బొజ్జన్నతో పాటు పూర్వ విద్యార్థులు మహేష్, మూగి నరసింహ, సుభాష్, సంతోష్, మక్బూల్, భాస్కర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, కే.విష్ణు, సురేష్, ఎస్.కళావతి, రాజేశ్వరి, ప్రియాంక, లక్ష్మి, రేణుక, ఆదిలక్ష్మి, నాగలక్ష్మి, గోవిందమ్మ, నాగమణి, గోకరి, మహబూబ్, మహేశ్వరి, పరశురాముడు, రాముడు, భాస్కర్, నరేష్, వెంకటరాముడు, మాధవస్వామి, వెంకటేశ్వర్లు, నరేందర్‌శెట్టి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకోవడం అవివేకం.. పారుపల్లి

**కౌన్సిలర్లను అధికారులను తగ్గించే ప్రసక్తే లేదు**

**టిఆర్ఎస్ పార్టీ నేతల ఆరోపణలు నిరాధారమైనవి**



**మీడియా టుడే మధిర:**
మున్సిపాలిటీ అభివృద్ధిపై టిఆర్ఎస్ నాయకులు లింగాల కమల రాజుచేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని అవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేస్తున్నారని మదిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్ మండిపడ్డారు. మధిర పట్నం అభివృద్ధి చేయడానికి ప్రజాప్రతినిధులు అధికారులు నిపుణులు ఏర్పాటు చేసిన డెవలప్మెంట్ కమిటీ కేవలం సలహాలు సమన్వయం కోసం మాత్రమే పనిచేస్తుందని ఆయన తెలిపారు. ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్ అధికారులను తగ్గించే ఉద్దేశం ఎక్కడ లేదని ప్రతి నిర్ణయం ప్రజాస్వామ్యం బద్ధంగా ఉంటుందన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రోటోకాల్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు. మధిరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు యుద్ధ ప్రాతిపదికన చరవేగంగా కొనసాగుతున్నాయని ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయిందన్నారు. కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఆలస్యం జరిగినప్పటికీ మిగిలిన పనులను త్వరతిగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురించి మాట్లాడే స్థాయి లింగాల కమల రాజుకు లేదని నియోజకవర్గ అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న భట్టి విక్రమార్క నాయకత్వంలో మధిర నియోజకవర్గం మున్సిపాలిటీ ,మండలాన్ని రాష్ట్రంలో ఆదర్శప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. అభివృద్ధి పదంలో ముందుకు సాగేందుకు కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇచ్చారని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందిస్తామని వెల్లడించారు. కనీసం ప్రతిపక్ష హోదాను గౌరవంగా ఉందాతనంగా నిర్వహించాలని అనవసరమైన ఆరోపణలు చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మకమైన సూచనలను సలహాలు ఇస్తే స్వాగతం అని తెలిపారు. శనివారం సమావేశంలో వారు మాట్లాడుతూ మధిర అభివృద్ధి విషయంలో ఎవర్ని పక్కన ఉంచే ఉద్దేశం లేదని కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు అధికారులు అందర్నీ భాగస్వామ్యం చేస్తూ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పారుపల్లివిజయ్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోన దాని కుమార్, కౌన్సిలర్ బాణావత్ వెంకటరమణ నాయక్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిరియాల వెంకటరమణ గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, సర్పంచి సంపసాల రామకృష్ణ, మధిర నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమటి నవీన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మోదుగు బాబు, సాలిక సురేష్, నకిరికంటి గోవిందు తదితరులు పాల్గొన్నారు

# వర్షాకాలంలో నాణ్యమైన విత్తనాలనే వినియోగించాలి

**సోమన్నగర్తి శ్రీనివాస్ - పంటల ఎంపికలో శాస్త్రీయ విధానాలు పాటించి రైతులు అధిక దిగుబడులు సాధించాలి**



**వికారాబాద్ మీడియా టుడే జూన్ 13:-**
వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులు వ్యవసాయ పనుల్లో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని సాగు చేపట్టాలని కండ్లపల్లి మాజీ ఎంపీటీసీ సోమన్నగర్తి శ్రీనివాస్ సూచించారు. రైతులు తక్కువ ధరలకు ఆశపడి నాణ్యతలేని విత్తనాలను కొనుగోలు చేయకుండా, ప్రభుత్వం గుర్తింపు పొందిన విక్రయ కేంద్రాల నుంచి ధృవీకరించబడిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు రైతులకు అనుకూలంగా ఉన్నప్పటికీ, పంటల ఎంపికలో సరైన నిర్ణయాలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. తమ ప్రాంతంలోని నేల స్వభావం, వర్షపాతం, నీటి వనరుల లభ్యత, మార్కెట్ పరిస్థితులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఏ పంట సాగు చేయాలో నిర్ణయించుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవడం ద్వారా రైతులు మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.నాణ్యతలేని విత్తనాల వల్ల మొలక శాతం తగ్గిపోవడం, తెగుళ్లు అధికంగా సోకడం, దిగుబడులు ఆశించిన స్థాయిలో రాకపోవడం వంటి సమస్యలు తలెత్తి రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రతి రైతు విత్తనాల కొనుగోలు సమయంలో బిల్లు, ధృవీకరణ వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.అలాగే వర్షాకాలంలో పంటల సంరక్షణ, ఎరువుల వినియోగం, కలుపు నివారణ వంటి అంశాలపై కూడా రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉందన్నారు.రైతుల కష్టానికి తగిన ఫలితం రావాలంటే నాణ్యమైన విత్తనాలు, సరైన పంటల ఎంపిక, శాస్త్రీయ సాగు విధానాలు ఎంతో కీలకమని పేర్కొన్న సోమన్నగర్తి శ్రీనివాస్, రైతులందరూ అప్రమత్తంగా వ్యవహరించి ఈ వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని మంచి దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ భూమిని కాపాడండి రాజేందర్ మాజీ సర్పంచ్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 13**
మెదక్ జిల్లా కోడిపల్లి మండల వెల్మకన్నే గ్రామ శివారులో సర్వే నం.447 భూమికి సంబంధించిన అంశాలపై ఏకపక్షంగా, వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా సంబంధిత అధికారులు ప్రచారం చేయడం విచారకరమని మాజీ సర్పంచ్ రాజేందర్ అన్నారు.ర్వే నం.447 భూమి 1954 పహాణీ నుండి ప్రభుత్వ గాయరాన్ (గొర్రెల మేత) భూమిగా నమోదై ఉంది. ఈ భూమి స్వరూపం గుట్టలు, రాళ్లతో కూడిన ప్రభుత్వ భూమి. అయితే కొంతమంది వ్యక్తులను కాపాడే ఉద్దేశ్యంతో గతంలో కొందరు రెవెన్యూ అధికారులు తప్పుడు రికార్డులు సృష్టించారనే అనుమానాలు ఉన్నాయి. మోతీలాల్ గౌడ్ కాస్తులో ఉన్న భూమికన్న ఎక్కువ అక్రమ అసైన్డ్ లావని పట్టా ఉండడం.. ఆ తప్పుడు రికార్డుల ఆధారంగానే ప్రభుత్వ భూమిపై హక్కులు ఉన్నట్లు చూపించే ప్రయత్నాలు చేస్తున్నారని వెల్మకన్న గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్ అన్నారు.కోర్టు ఉత్తర్వులను కూడా కొందరు తమకు అనుకూలంగా తప్పుగా అర్థం చేసుకొని ప్రచారం చేస్తున్నారు. కోర్టు ఉత్తర్వులు కేవలం అప్పట్లో వాస్తవంగా అక్రమంగా సాగులో ఉన్న భూమికి తప్పుడు పత్రాలను సృష్టించిన భూమికి మాత్రమే పరిమితమని, మొత్తం ప్రభుత్వ భూమిపై యాజమాన్య హక్కులను కల్పించేవి కావని మాజీ సర్పంచ్ రాజేందర్ మరియు గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేసారు.2014 నుండి నేటి వరకు గ్రామస్తులతో పాటు నేను సంబంధిత రెవెన్యూ అధికారులను పలుమార్లు కలిసి 1954 నుండి ఉన్న అసలు రికార్డులను పరిశీలించాలని, ఫీల్డ్ బుక్ ఆధారంగా సర్వే నిర్వహించాలని, వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని కోరామని రాజేందర్ అన్నారు. అయినా ఇప్పటివరకు సమగ్ర విచారణ జరగలేదని అన్నారు.ప్రభుత్వ భూమిని రక్షించాలనే ఉద్దేశ్యంతో గ్రామస్తులమందరం కలిసి చేస్తున్న ప్రయత్నాలను "దౌర్జన్యం"గా చిత్రీకరించడం సరైనది కాదని... ప్రభుత్వ భూముల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతని గతంలో ఇదే భూమిలో అనుమతి లేకుండా చెట్లు తొలగించిన ఘటనపై సంబంధిత అధికారులే మోతీలాల్ గౌడ్ పైన జరిమానా విధించిన విషయం రికార్డుల్లో ఉందని అన్నారు.అందువల్ల ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించి, 1954 నుండి ఉన్న అసలు రెవెన్యూ రికార్డులను పరిశీలించి, ప్రజల ముందు వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నామని అన్నారు.అలాగే వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా ప్రచురించిన ఆరోపణలపై సంబంధిత వ్యక్తులు మరియు అధికారుల నుండి స్పష్టీకరణ ఇవ్వాలని, జీజదీ ని సీజ్ చేసి మోతీలాల్ గౌడ్ పైన చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ ఉప సర్పంచ్ కాయిత లక్ష్మణ్, వార్డు సభ్యులు రాకేష్, అశోక్, సామెల్, మరియు గ్రామస్తులు జహంగీర్, వినోద్, మహేష్, మనోహర్, కిషన్, నర్సింలు, బాగులు, మహేష్, మనోహర్, ఏగోండ యాదగిరి లు డిమాండ్ చేస్తున్నారు.

## బొక్కలవాగు పరిశుభ్రం కోసం చర్యలు - మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్



**మంథని, జూన్ 13 (మీడియా టుడే)**

మంథని బొక్కల వాగు పరిశుభ్రత కోసం మున్సిపల్ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. శనివారం అయిన వైస్ చైర్మన్ ముస్కుల సహెందర్ రెడ్డితో కలిసి బొక్కల వాగు కట్టను పరిశీలించారు. వాగు కట్ట పైన ఉన్న చెట్లను తొలగించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చెట్లను పెట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా బొక్కల వాగు కట్టను సుందరీకరణం చేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంచే విధంగా చూస్తామన్నారు. బొక్కల వాగు పూర్తిగా చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన వస్తుందని నీటిని త్వరలోనే శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ వేముల లక్ష్మీ సమ్మయ్య తో పాటు స్థానికులు ఉన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన కౌన్సిలర్ శ్రీలత క్రాంతి



**మంథని జూన్ 13 (మీడియా టుడే):**

మంథని మున్సిపల్ పరిధి లోని బోయిన్ పేట్ కల్లు మండువ నుండి నాగులమ్మ గుడి వరకు నూతన రోడ్డు పనులను శనివారం స్థానిక కౌన్సిలర్ పోతరవేణి శ్రీలత క్రాంతి ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణానికి సహకరించిన మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహెందేర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ మనోహర్ లకు బోయిన్ పేట్ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఇటీవల అనారోగ్యానికి గురైన ఎంఏ ఎజాస్ నీ పరామర్శించిన మున్సిపల్ వైస్ చైర్మన్



**ఆలేరు నియోజకవర్గం, జూన్13(మీడియా టుడే):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్ ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకుని శనివారం రోజున పరామర్శించిన ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల శ్రీకాంత్, వట్టిపల్లి శ్రీనివాస్,పర్శ నరేష్ ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఐఎన్‌టియుసి ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కెంబసర్తి నాగేశ్వరరావు నియామకం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఇండియన్ నేషనల్ ట్రైడ్ యూనియన్ కాంగ్రెస్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కెంబసర్తి నాగేశ్వరరావు ని నియమిస్తూ ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బుద్ధారం మురహరి హైదరాబాద్ లోని కార్యాలయంలో నియామక పత్రాని కెంబసర్తి నాగేశ్వరరావుకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కెంబసర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ అసంఘిటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వర్తించి కార్మికులకు ఒక బ్రహ్మాస్త్రంగా అండగా నిలబడి కార్మికులకు కొరకు నిరంతరం కృషి చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో ఇటుక్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బట్టిని సుమన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొహీర్ లింగ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలే రైతుల విజయానికి పునాది

**మహమ్మద్ షకిల్ కంకల్ - వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని సరైన పంటలతో అధిక దిగుబడులు సాధించాలి**



పరిగి మీడియా టుడే జూన్ 13:-

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులు వ్యవసాయంలో ఆచితూచి అడుగులు వేయాలని, నాణ్యమైన విత్తనాలను ఉపయోగించి పంటల సాగు చేపట్టాలని కాంగ్రెస్ యువ నాయకుడు మహమ్మద్ షకిల్ కంకల్ సూచించారు. రైతులు వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే సరైన ప్రణాళికతో ముందుకు వెళితే మెరుగైన దిగుబడులు సాధించడంతో పాటు ఆర్థికంగా బలోపేతం కావచ్చని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కెట్లో లభించే ప్రతి విత్తనం నాణ్యమైనదని భావించకుండా, ప్రభుత్వం గుర్తింపు పొందిన డీలర్ల వద్ద నుంచి ధృవీకరించబడిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. నకిలీ లేదా నాణ్యతలేని విత్తనాలు రైతుల కష్టాన్ని వృథా చేయడంతో పాటు భారీ నష్టాలకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు. అలాగే రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యత, వర్షపాతం పరిస్థితులు, మార్కెట్ డిమాండ్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. వర్షాకాలంలో పంటల సంరక్షణ, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఖర్చులను తగ్గించుకుంటూ అధిక లాభాలు పొందేలా కృషి చేయాలన్నారు. రైతుల అభివృద్ధే గ్రామీణాభివృద్ధికి పునాది అని పేర్కొన్న మహమ్మద్ షకిల్ కంకల్, ప్రతి రైతు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని సరైన పంటల సాగుతో విజయవంతమైన వ్యవసాయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది

**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**-జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు**

**-జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్న బీఎల్‌వోలు.**

**-ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలి**

**-జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేసి మీడియా ప్రతినిధులతో ముఖా ముఖి మాట్లాడిన జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడటమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో జర్నలిస్టులకు మంజూరై ప్రింట్ అయిన అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అందజేశారు. అంతకుముందు మీడియా ప్రతినిధులతో ప్రత్యేక ఇంటరాక్షన్ నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 సంవత్సరాల తర్వాత ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 2002 నాటి ఓటరు జాబితాతో ప్రస్తుత ఓటరు జాబితాను మ్యాపింగ్ చేయగా జిల్లాలో సుమారు 80 శాతం ఓటర్లు లింక్ అయ్యారని తెలిపారు. ఈ మ్యాపింగ్‌లో సుమారు 30 శాతం అనామలీలు గుర్తించబడగా, వాటన్నింటినీ క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి ధృవీకరిస్తామని చెప్పారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరు నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ అయిన ఓటర్లు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని సూచించారు. ఫారం సమర్పించని పక్షంలో ఓటరు హక్కు కోల్పోయే అవకాశం ఉండవచ్చని, అందు వల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బీఎల్‌వోకు ఫారం అందించాలని కోరారు. ఇంటి పేర్లు, తండ్రి-కొడుకు పేర్లలో పోలికలు, వయస్సు వ్యత్యాసాలు తక్కువగా ఉండటం, ఇతర వివరాల్లో తేడాలు వంటి కారణాలతో, పేర్లలో లోపాలు ఉన్నా, ఇంటి పేరు మారినా, వ్యక్తిగత వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నా అనామలీలుగా నమోదయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పోలింగ్ స్టేషన్ పరిధిలోని అనామలీల జాబితాను తీసుకొని సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ప్రతి కేసును క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవసరమైన పత్రాలు స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారాలతో భద్రపరచాలని ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు మ్యాపింగ్ కాని ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంతో పాటు ఎన్నికల సంఘం ఆమోదించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని తెలిపారు. అన్‌మ్యాప్డ్ ఓటర్ల ప్రస్తుత నివాస స్థితి, గ్రామంలో ఉన్నారా లేదా, జీవించి ఉన్నారా, మరణించారా, శాశ్వతంగా వలస వెళ్లారా వంటి వివరాలను సేకరిస్తామని తెలిపారు. 1987 జూలై 1కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఎవరి అయినా ఒకరి జనన లేదా గుర్తింపు పత్రం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి, తల్లి ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు కల్పించడం భారతదేశ బలమన్నారు. ఓటు హక్కు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని సూచించారు. ఈ సందర్భంగా రైతు అంశాలపై స్పందిస్తూ, ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణాన్ని కొంత మేర తగ్గిస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, ముఖ్యంగా కాలువల టెయిల్ ఎండ్ ప్రాంతాలు, బోర్‌వెల్ ఆధారిత గ్రామాల్లో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మీడియా ద్వారా ఇట్టి అంశాలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ శంకుస్థాపన

**గ్రామ సర్పంచ్ రామాంజి గౌడ్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు**

**మీడియా టుడే గరిడేపల్లి జూన్13:**



గరిడేపల్లి మండల పరిధిలోని రాయని గూడెంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విలేజిలలో మౌలిక సదుపాయాలు అవసరం ఉన్నాయని దృష్టిలో పెట్టుకొని మారుమూల గ్రామాలకు రోడ్లు మరియు ఎస్సీ కమ్యూనిటీ హాల్ అయితేనేమి గ్రంథాలయాలు మరియు గ్రామపంచాయతీ బిల్డింగులు మరియు అంగన్వాడిబిల్డింగులు అయితేనేమ గ్రామలల్లో ఏది ప్రాబ్లం ఉందని మంత్రిగారి దృష్టికి తెలియగానేవెంటనే శాంక్షన్ చేసి మారుమూల గ్రామాలలో బిల్డింగులు శాంక్షన్ చేపిస్తున్న అపర భగీరథుడు మన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో రాయినిగూడెంలో గ్రామపంచాయతీ బిల్డింగ్ శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఏఈ కీత కళ్యాణ్ అలాగే పిఎసిఏ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ మాజీ ఎంపిటిసి బాల్దూరి సందీప్ మాజీ సర్పంచ్లు కడప దేవదానం దోసపాటి స్వరూపాభిక్షం గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు యూత్ అధ్యక్షుడు గుండు అశోక్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు గుండు లక్ష్మమ్మ గురవయ్య అమరారపు తిమోతి రాజు గుండు ఉషారాణి పిడమర్తి ఈశ్వరమ్మ శ్రీనివాస్ రాచమల్ల శ్రీకాంత్ కాంపాటి రాజు మేకపోతుల రాంబాబు గుండు అంజయ్య బాలయ్య గుండు వెంకన్న గంట లింగయ్య మరియు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవి కాలం పొడిగింపు

**- వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి కృతజ్ఞతలు**




**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా )జూన్ 13**

నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం పదవి కాలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొడిగించిన నేపథ్యంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు మరింత సేవ చేసే అవకాశం కల్పించినందుకు ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ, మార్కెట్ పాలక మండలి పదవి కాలం పొడిగింపునకు కృషి చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు జెన్నరెడ్డి భరత్ చంద్ర రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఉమ మురళి నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి, మాధవపెద్ది ప్రదీప్ రెడ్డి తదితరులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇకపై కూడా మీ ఆశీస్సులు, సహకారంతో ప్రజా సేవలో మరింత ఉత్సాహంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సమ్మెట శ్రీను, కందిక సుమలత పాల్గొన్నారు.

# విద్యార్థులకు సన్మానం




**రాయికల్- మీడియా టుడే-జూన్ 13:**
రాయికల్ పట్టణములోని శివాజీ రైతు యువజన సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్, ఎంసెట్, పాలిటెక్నిక్ వంటి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు శనివారం నగదు పారితోషికంతో పాటు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువులో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోని పలువురికి స్ఫూర్తిగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాజీ రైతు యువజన సంఘం అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కడపటి రాజేందర్, జిల్లాల గంగారెడ్డి, దమ్మ గంగారెడ్డి, రాజేందర్, రాజారెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూన్ 13**
మండల కేంద్రానికి చెందిన రావుల రమేష్ గౌడ్ శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ పరామర్శించారు. రమేష్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, గణపురం మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, వార్డు సభ్యులు తిక్క రాధాకృష్ణ తదితరులున్నారు.

## ఉపాధి హామీ పనులు పూర్తి: ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్ బాబుకు జాకారం గ్రామస్తుల ఘన సన్మానం

**ములుగు, జూన్ 13(మీడియా టుడే**



జాకారంగ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను నిర్దేశిత లక్ష్యంతో, అత్యంత విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్ బాబును జాకారం గ్రామ ప్రజలు శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎలాంటి అవకతవకలు లేకుండా, పారదర్శకంగా నిర్వహించడంలో మరియు కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా చూడటంలో ఆయన చూపిన నిరంతర కృషిని గ్రామ పెద్దలు, కూలీలు కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ ఒకచోట చేరి సంతోష్ బాబుకు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సంతోష్ బాబు మాట్లాడుతూ గ్రామ ప్రజలు, కూలీల సహకారం వల్లే ఈ పనులు సాధ్యమయ్యాయని, ఈ సత్కారం తన బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, యువకులు మరియు ఉపాధి హామీ మహిళా కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంజాల ఐలయ్యకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పురస్కారం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం కు చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు, కవి రచయిత, సామాజిక సేవకులు పంజాల ఐలయ్యకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌరవ పురస్కారం లభించింది.తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం2026 పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం వరంగల్ టీఎన్జీవో భవనములో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ముంగాల శాంతి కృష్ణ ఆచార్య పోలోజు రాజకుమార్ పాడిసెట్టి విష్ణువర్ధన్ పద్మావతి కిరణ్ కుమార్ చేతుల మీదుగా అవార్డును మెడల్ జ్ఞాపిక శాలువతో సత్కరించి అందజేశారు

# నెలవంచ గ్రామాన్ని సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి

### -- రైతులకు అవగాహన కార్యక్రమం




**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా జూన్ 13)**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని నెలవంచ గ్రామాన్ని జిల్లా వ్యవసాయ అధికారి స్వర్ణ విజయ చంద్ర సందర్శించి రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ముఖ్య అంశాలపై రైతులకు సూచనలు అందించారు.ప్రధానంగా "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమాన్ని వివరించి, వరి కొయ్యలు కాల్చడం పూర్తిగా నిషేధించాలని సూచించారు. వరి కొయ్యలు కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరగడం, నేల నాణ్యత తగ్గిపోవడం, పర్యావరణానికి హాని కలగడం వంటి సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. అందుకు ప్రత్యామ్నాయంగా కొయ్యలను నేలలో కలపడం (మల్చింగ్), పశువుల ఆహారంగా వినియోగించడం, బయోగ్యాస్ తయారీలో ఉపయోగించడం వంటి మార్గాలను సూచించారు.అదేవిధంగా నానో యూరియా వినియోగంపై అవగాహన కల్పిస్తూ, సాధారణ యూరియా వాడకం తగ్గించి నానో యూరియాను ఉపయోగించడం ద్వారా ఖర్చులు తగ్గి దిగుబడి మెరుగుపడుతుందని చెప్పారు.నకిలీ విత్తనాల విక్రయాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేసి, బిల్లులను భద్రపరచుకోవాలని సూచించారు. పంట మార్పిడి ప్రాముఖ్యతను వివరించి, ఒకే భూమిలో ప్రతి సీజన్‌లో వేర్వేరు పంటలను సాగు చేయడం ద్వారా నేల సారవంతం పెరుగుతుందని, పురుగులు మరియు వ్యాధులు తగ్గుతాయని, ఎరువుల ఖర్చు తగ్గుతుందని, దిగుబడి పెరుగుతుందని తెలిపారు. వరి తర్వాత పప్పుధాన్యాలు లేదా మొక్కజొన్న సాగు చేయడం ఉత్తమ పద్ధతిగా సూచించారు.ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి లో రాజు, ఏఈఓలు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మలిక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# సుపరిపాలనకు 12 వసంతాలు

- ఖమ్మం అభివృద్ధికి కేంద్రమే అండ!
- ప్రపంచ పటంలో దేశాన్ని శిఖరాగ్రాన నిలిపిన ప్రధాని మోదీ.
- మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు.



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**
గడచిన 12 ఏళ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో సుభిక్షంగా వర్ధిల్లుతోందని, ప్రపంచ దేశాల ముందు భారతదేశం అత్యంత గౌరవప్రదమైన శిఖరాగ్ర స్థాయికి చేరుకుందని బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు ఉద్ఘాటించారు.ప్రధాని నరేంద్ర మోదీ పదవీ బాధ్యతలు చేపట్టి విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం స్థానిక కిన్నెర రెస్టారెంట్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ, ఖమ్మం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నిధులను పారదర్శకంగా మంజూరు చేస్తోందని నాయకులు స్పష్టం చేశారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, సంక్షేమం మరియు మౌలిక వసతుల కల్పనలో కేంద్రం అందిస్తున్న సహకారాన్ని గణాంకాలతో సహా వివరించి ప్రతిపక్షాలకు దీటైన సమాధానం ఇచ్చారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో జరుగుతున్న ప్రగతిని ఈ సందర్భంగా కళ్లకు కట్టినట్లు వివరించారు.

50 పడకల

**మహిళలు, బడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పర్వం**
జిల్లాలో మహిళలు, శిశువులు, వికలాంగుల సాధికారత కోసం కేంద్రం పెద్దపీట వేసింది. సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రామ్ ద్వారా 52,243 మందికి పౌష్టికాహారం అందించగా, ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా 12,291 మంది గర్భిణీలు, బాలింతలకు లబ్ధి చేకూర్చారు. సఖి కేంద్రం ద్వారా వందల మందికి కౌన్సెలింగ్, పునరావాసం కల్పించారు. మిషన్ శక్తి, వాత్సల్య, బేటీ బచావో-బేటీ పఢావో వంటి పథకాల ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తున్నారు. పేదల ఆకలి తీర్చేందుకు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద జిల్లాలో 4.68 లక్షల కార్డుదారులకు అండగా నిలుస్తూ, సన్నబియ్యం పంపిణీని విజయవంతంగా అమలు చేస్తున్నారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద 70 వేలకు పైగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఉపాధి హామీ వేతనాన్ని రూ. 307 కు పెంచి, ఏకంగా 30.47 లక్షల పనిదినాలు కల్పించడం ద్వారా పేదల ఖాతాల్లో రూ. 111.04 కోట్లు జమ చేశారు. జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం కింద లక్షలాది మంది వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు అందిస్తూ కేంద్రం తన సామాజిక బాధ్యతను చాటుకుంది.

**రైతే రాజు.. వ్యవసాయం, ఉద్యానవనాలకు మహర్దశ**
అన్నదాతల ఆర్థిక స్వావలంబన కోసం పీఎం కిసాన్ పథకం కింద జిల్లాలోని 1.43 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి దళారుల ప్రమేయం లేకుండా రూ. 57.36 కోట్లు నేరుగా జమ అయ్యాయి. భూసార పరీక్షల కింద పది వేల మందికి కార్డులు పంపిణీ చేసి శాస్త్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఆయిల్ పామ్ మిషన్ కింద 9,519 ఎకరాల్లో తోటల పెంపకం పూర్తి చేసి రూ. 21.89 కోట్ల సబ్సిడీని రైతుల ఖాతాల్లోకి చేర్చారు. మైక్రో ఇరిగేషన్, పశుసంవర్ధక శాఖ ద్వారా ఎన్ఎల్ఎం పథకంలో భాగంగా కోట్లాది రూపాయల సబ్సిడీతో గొర్రెలు, పౌల్ట్రీ యూనిట్లను ప్రోత్సహించారు. గాలికుంటు వ్యాధి నివారణకు జిల్లాలో 3.02 లక్షల పశువులకు ఉచిత వ్యాక్సినేషన్ పూర్తి చేశారు. మత్స్యకారుల సంక్షేమం కోసం పీఎంఎంఎస్‌వై కింద నిధులు విడుదల చేయడమే కాకుండా, ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున గ్రూప్ ఇన్సూరెన్స్ పరిహారాన్ని అందించారు.

**ఆరోగ్యం, విద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు**
ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో జననీ శిశు సురక్ష కార్యక్రమం కింద వేలాది మంది గర్భిణీలకు రక్షణ కల్పించారు. నాన్-కమ్యూనికేబుల్ వ్యాధుల స్క్రీనింగ్ కింద 8 లక్షల మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం గొప్ప విజయం. ఖమ్మం హెడ్‌క్వార్టర్స్‌లో రూ. 23.75 కోట్లతో అత్యాధునిక క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం శరవేగంగా సాగుతోంది. మధిర, సత్తుపల్లి, కల్లూరు ప్రాంతాల్లోని ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేస్తూ కోట్లాది రూపాయల నిధులతో నూతన భవనాలను అందుబాటులోకి తెచ్చారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ద్వారా 64 వేల మందికి డిజిటల్ కార్డులు అందించారు. విద్యా రంగంలో పీఎం శ్రీ స్కూల్స్ కింద జిల్లాలో 28 పాఠశాలలను ఎంపిక చేసి రూ. 2.22 కోట్ల వ్యయంతో మౌలిక వసతులు, ల్యాబ్‌లు అభివృద్ధి చేశారు. పీఎం పోషణ్ ద్వారా మధ్యాహ్న భోజనానికి రూ. 19.22 కోట్లు ఖర్చు చేయడంతో పాటు, 70 వేల మందికి పైగా విద్యార్థులకు ఉచిత యూనిఫారాలు అందజేశారు.

**పట్టణ ప్రగతి, గృహ నిర్మాణం, ఉపాధి కల్పన**
సొంతింటి కల నెరవేర్చే పీఎం ఆవాస్ యోజన - అర్బన్ కింద మొదటి దశలో రూ. 127.33 కోట్లతో 2,762 ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి, రెండో దశలో మరో 547 ఇండ్ల పనులను వేగవంతం చేశారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ, పీఎంఎఫ్ఎంఈ పథకాల ద్వారా వందలాది మందికి భారీ సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు అందించి స్వయం ఉపాధికి బాటలు వేశారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అమృత్ స్కీమ్ ద్వారా పార్కుల అభివృద్ధి, వైరా, సత్తుపల్లి, మధిర మున్సిపాలిటీల్లో 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసీ డ్రెయిన్లు, తాగునీటి ప్రాజెక్టులు, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం పనులు రికార్డు స్థాయిలో పూర్తయ్యాయి. పీఎం సూర్య ఘర్ కింద కొణిజర్లను మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపిక చేసి గృహ వినియోగదారులకు భారీ సబ్సిడీలను అందిస్తున్నారు.

**జాతీయ రహదారులు, రైల్వే నెట్‌వర్క్‌తో కనెక్టివిటీలో నవశకం**
రవాణా రంగంలో జిల్లా దశ దిశలు మారుతున్నాయి. కోదాడ-ఖమ్మం, సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారుల 4-లేన్ల పనులు వంద శాతం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. వేల కోట్ల రూపాయలతో ఖమ్మం-దేవరపల్లి, వరంగల్-ఖమ్మం-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవేల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ధంసలాపురం ఆర్ఓబీ నిర్మాణం తుది దశకు చేరుకుంది. దానికి తోడు పీఎంజీఎస్‌వై ద్వారా మారుమూల గ్రామాలకు సైతం వందల కోట్ల నిధులతో తారు రోడ్లు, ఉపాధి హామీ కింద 2,257 సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయింది. అమృత్ భారత్ స్టేషన్ పనుల కింద ఖమ్మం, భద్రాచలం రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు. డోర్నకల్ జంక్షన్ వరకు మూడో రైల్వే లైన్ పూర్తి కావడం, కొత్త లైన్ల కోసం భూసేకరణ వేగంగా జరగడం ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న ప్రాధాన్యతకు అద్దం పడుతోంది. టెలికాం రంగంలో బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో 175 హై-స్పీడ్ 4+ టవర్ల ఏర్పాటు, వేలాది ఇళ్లకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లతో డిజిటల్ విప్లవం కొనసాగుతోంది. మైనింగ్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి జిల్లా ఖనిజ ఫౌండేషన్ ద్వారా ఏకంగా రూ. 307 కోట్ల నిధులు క్రెడిట్ కావడం, అటవీశాఖలో కాంపా నిధులతో ప్లాంటేషన్ పనులు విజయవంతం కావడం జిల్లా పచ్చదనానికి, ప్రగతికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి. అభివృద్ధికి మారుపేరుగా మారిన మోదీ ప్రభుత్వానికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని బీజేపీ నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు వాకధాని పుల్లారావు యాదవ్, నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్ , గోంగూర వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు నకిరేకంటి వీరభద్రం, రవి రాథోడ్ , బండారి నరేష్ కిసాన్ మోర్చా రవి గౌడ్, బోయినపల్లి సురేష్, కందుల శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో దంచికొట్టిన వాన

**భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న ట్రాఫిక్ ఏసిపి నాగభూషణ్**

**రోడ్డుపై నీళ్లు క్లియర్ చేస్తున్న డి ఆర్ ఎస్ బృందం**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం మీడియాటుడే ప్రతినిధి**
రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం లో శనివారం రోజున భారీ వర్షం కురుస్తుంది. ఈ భారీ వర్షం కురవడంతో నేషనల్ హైవే పై సముద్రం లాగా నీరు నిలవడంతో వాహనదారులకు ఇబ్బంది చోటుచేసుకుంది. పక్కన ఉన్న సెల్లార్ లోకి షాపులోకి నీళ్లు పోవడంతో డి ఆర్ ఎస్ సిబ్బంది అప్రమత్తమై మోటర్ సహాయంతో నీటిని తొలగించారు. ట్రాఫిక్ ఏసిపి నాగభూషణ్ మాట్లాడుతూ ఈ భారీ వర్షం పడడంతో నీరు ఒకేసారిగా రోడ్డుమీకి రావడంతో ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడిందని ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నామని అన్నారు డ్రైనేజీ లో మురికి కవర్లు వంటి వివిధ రకాల వస్తువులు ఉండడంతో నీళ్లు పోలేదని సూచించారు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ఏర్పడకుండా క్లియర్ చేస్తున్నామని సూచించారు షాప్ యజమానులు వర్షం పడినప్పుడు ఇలా నీళ్ళు నిలుస్తుందని అధికారులు దీని పై స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు

# డ్రగ్స్... గంజాయి... రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర జూన్ 13**

మత్తు పదార్థాలైన డ్రగ్స్, గంజాయి తో పాటు రోడ్డు భద్రతపై కీసర పోలీస్ లు అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలకు అవగాహన నిర్వహించారు. కీసర పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం అవగాహన నిర్వహించారు. డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రతపై వినూత్నంగా అవగాహన నిర్వహించారు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోరంట్ల కు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు పొగాకు ఉత్పత్తులు సేవించడం వల్ల కలిగే నష్టాలు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాలు గంజాయి సేవించడం వల్ల ఎన్నో శారీరక మానసిక ఆర్థిక సామాజిక అనర్థాలు కలుగుతాయని వాటికి దూరంగా ఉండి తమను తాము రక్షించుకోవాలని కోరారు. యువత ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించి ఈ సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరుకోవడం జరిగింది అదేవిధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రతి ఒక్కరు క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని వివరించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్ వాడాలని కారు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ ఫ్లెక్సీలు మైక్ సెట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు యువత కీసర పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి: బుచ్చిరెడ్డి

**ప్రతిభకు ప్రోత్సాహం సాయిరాం కాన్వెంట్ హై స్కూల్ లో విద్యార్థులకు నగదు బహుమతులు, ఘన సన్మానం**




**ఉప్పల్ జూన్ 23(మీడియా టుడే):**

పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో సాయిరాం కాన్వెంట్ హై స్కూల్ లో విద్యార్థులకు నగదు బహుమతుల పంపిణీ తో పాటు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎం.మనస్వి,585, ఎం. సాహితీ580, భావన 570, మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సాయిరాం కాన్వెంట్ హై స్కూల్ చైర్మన్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కృషి గుర్తించి వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో గత 35 సంవత్సరాల నుండి పాఠశాలను నిర్వహిస్తున్నామని ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధిస్తున్నామని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థులను అన్నిరంగంలో తీర్చి దిద్దుతున్నామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు. నగదు బహుమతులు అందుకున్న విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తమ విజయానికి సహకరించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మానస, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ సంక్షేమ అభివృద్ధి పాలన

**మాజీ శాసనసభ్యులు యెండల లక్ష్మీనారాయణ**



**మీడియా టుడే వనపర్తి జిల్లా ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 13**

ఈరోజు బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర నరేంద్ర మోడీ గారి 12 ఏళ్ల విశ్వాసం అభివృద్ధి సంక్షేమ పాలనపై పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. పాత్రికేయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు యెండల లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ గతంలో ముంబై, అజ్మెర్ రైల్లో, వారణాసి అయోధ్యలో, ఢిల్లీ పేలుళ్ల హైదరాబాదు నగరంలో గోకుల్ చాట్, టాస్క్ ఫోర్స్ కార్యాలయం సాయిబాబా మందిర్లో పేలుళ్లు సర్వసాధారణమని కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 12 ఏళ్ల హయాంలో ఒక్క ఘటన లేదని దేశ సార్వభౌమాధికారానికి ఆర్టికల్ 370 ఒక ప్రశ్నలా ఉండేదని దాన్ని రద్దు చేయడం జరిగిందని అయోధ్యలో రామ మందిర నిర్మాణం కేంద్ర ప్రభుత్వ చొరవ సుప్రీంకోర్టు సహకారంతో శాంతియుతంగా సాకార మైందని పేర్కొన్నారుమన రాష్ట్రంలో 2500 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం డోర్నకల్ టు గద్వాల వయా వనపర్తి 290 కి.మీదారుల నిర్మాణం ప్రారంభం కాబోతుందని మహారాష్ట్ర నుండి నిజాంబాద్ మేడ్చల్ మీదుగా డోన్ వరకు 417 కిలోమీటర్లు 4686/- కోట్ల నిధులతో డబ్లింగ్ పనులు 50 శాతం పూర్తయ్యాయని హైదరాబాద్ నుంచి విజయవాడకు, హైదరాబాద్ నుంచి బల్లర్షకు త్రిబుల్ లేన్ ఎన్ హెచ్ 44 బెంగళూరు వరకు ఆరు లేన్ పనులు, గతంలో 150 కిలోమీటర్ల ప్రయాణానికి 7 గంటల సమయం నేడు మూడు గంటలలోనే చేరుకుంటున్నామని పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ప్రపంచంలో అనేక దేశాలు 100% 200% పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచారని భారత్ లో మాత్రం కేవలం నామమాత్రంగా పెంచడం జరిగిందని పేర్కొన్నారు ఆరోగ్య రంగంలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ద్వారా వనపర్తి జిల్లాలో ఒక్కొక్క భవనం 20 లక్షలతో 53 హెల్త్ సెంటర్ల నిర్మాణం జిల్లా కేంద్రానికి ఒక మెడికల్ కళాశాల రాష్ట్రంలో బీబీనగర్ ఎయిమ్స్ గిరిజన యూనివర్సిటీ కేంద్రీయ విద్యాలయాలు కాంగ్రెస్ హయాంలో ఎంపీలు సిఫారసుతో గ్యాస్ సిలిండర్లుఅందిస్తే వాజ్పేయి గారి హయాంలో దీప పథకం ద్వారా 3.5 కోట్ల కనెక్షన్లు 2014 ఉజ్వల యోజనలో 11 కోట్ల ఉచిత సిలిండర్లు పంపిణీ చేసి మహిళలను ఆరోగ్యవంతులుగా చేర్చామని ధీమా వ్యక్తం చేశారుకరోనా నుంచి నేటి వరకు రాష్ట్రంలో కోటి రేషన్ కార్డులకు ఉచితంగా 42.50/- ఒక కిలో చొప్పున 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే ఒక కిలో ఇస్తున్నారని ఉపాధి హామీ కూలి 155/-నుండి 307/-కు వరి ధాన్యానికి కామన్ గ్రేడ్ 1310/-,ఏ గ్రేడ్ కు 1340/-నుండి నేడు 2441/- కామన్ గ్రేడ్, 2461/- ఏ గ్రేడ్, మొక్కలకు 1310/- నుండి 2410/- రూలు పెసర్లు 4500/-8700 సోయాబీన్ 2500/- జొన్నలు 1500/- నుండి 3699/- 4070/- వరకు 4300/-ఉన్న మినుములు 7500 నుండి 8000 పెంచుతూ స్వామి నాథన్ కమిషన్ సిఫార్సుమెరకు పెట్టుబడి 100 రూపాయలు ఉంటే 150 రూపాయలకు మద్దతు ధర కల్పించాలన్న నిర్ణయాన్ని నరేంద్ర మోడీ గారు అనుసరిస్తున్నారని ధాన్యం కొనుగోలులో రాష్ట్రం కేవలం కొనుగోలు వరకే ఉంటుందని అడ్మినిస్ట్రేషన్ ఛార్జీలు టర్నోవర్ మీద 1% అంటే 25000 కోట్ల కొనుగోలుకు ?250 కోట్లు మార్కెట్ కమిటీ సెస్ 1/- 25 వేల కోట్లకు 250 కోట్లు సొసైటీలు ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో 31% - 34% కమిషన్ సుత్తిలికి 40 పైసలు గోనెసంచులకు సీజన్ కు 129/- రేటు ఇస్తున్నారని గోన్ని సంచులు ఒక సీజన్ మించి వాడకూడదని కానీ రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలు వాడడం వల్ల వడ్లు రాలిపోతున్నాయని హమాలికి 6.80 పైసలు కిలోకు కేంద్రం ఇచ్చే డబ్బులు రైతులకు ఇవ్వట్లేదని మార్కెట్స్ 250 కోట్ల ద్వారా 8500 కొనుగోలు కేంద్రాల్లో ఇన్నేళ్లుగా వచ్చే ఆదాయంతో కొనుగోలు కేంద్రాలు అభివృద్ధి చేస్తే అకాల వర్షాలకు ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు రావని సౌకర్యాలు కల్పించి తేమ శాతం తగ్గించే మిషన్లు రైతులకు తరుగు లేకుండా కొనుగోలు చేయవచ్చని మిల్లర్లతో కుమ్మక్కై తరుగు తీస్తున్నారని గత రెండు సంవత్సరాల కిందటి సీఎంఆర్ 29 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి మిల్లర్లు బాకీ ఉన్నారని లారీల కొరత ఏర్పడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అస్మదీయులకు టెండర్లు ఇవ్వడమే కారణమని ఆరోపించారు.

58 కోట్ల జన్ధన్ ఖాతాలతో కాంగ్రెస్ దూరం చేసిన పేదలను బ్యాంకు దగ్గరికి చేర్చారని కేంద్ర ప్రభుత్వం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా లక్షలాది కోట్ల రూపాయలను లబ్ధిదారులకు నేరుగా అందిస్తున్నారని దేశంలో 54 కోట్ల ఆయుష్మాన్ భారత్ కార్డులతో 70 ఏళ్ల వరకు ప్రతి వ్యక్తికి ఐదు లక్షలు 70 ఏళ్ళు దాటిన వ్యక్తికి అదనంగా ఐదు లక్షల బీమా. లభిస్తుందని దేశంలో 25 కోట్ల మంది ప్రజలను పేదరిక నుండి బయటికి తీసుకొచ్చారని ప్రపంచ అగ్రగామి ఆర్థిక సంస్థలు నిర్ధారించారని 2047 లక్ష్యంతో ప్రపంచంలోనే భారతదేశాన్ని నెంబర్ వన్ స్థానానికి చేర్చాలని నరేంద్ర మోడీ గారి లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. పాత్రికేయ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి కేతూరి బుడ్డన్న కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి అనుజ్ఞా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ వారణాసి కల్పన జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు కవిత కిసాన్ మోర్చా అధ్యక్షులు అరవింద్ రెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ద్వారాపోగు సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.

# భూవివాదాలకు హింసే పరిష్కారం కాదు

**. చీర్యాల హత్యాయత్నం కేసులో మరో 14 మంది అరెస్ట్**

**చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు: డీసీపీ శ్రీధర్**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (జూన్ 13):**

మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్ కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని చీర్యాల గ్రామం సర్వే నంబర్--156లో భూవివాదానికి సంబంధించి నమోదైన హత్యాయత్నం కేసులో మరో 14 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితులు ఏ1 పల్లె భద్రారెడ్డి, ఏ2 బొల్లంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఏ3 పంజా సంజయ్ కుమార్లను ఇప్పటికే జూన్ 7న అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించిన విషయం తెలిసిందే. తదుపరి దర్యాప్తులో భాగంగా ఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్న ఏ4 పందేటి రాజా, ఏ5 బుఖ్య రమేష్, ఏ6 గొల్లేరు నాగరాజు, ఏ7 మరుత రాజశేఖర్, ఏ8 బంధాల ప్రవీణ్, ఏ9 హత్వాల అజయ్ కుమార్, ఏ10 దొంతి నాగ సందీప్, ఏ11 కుంట శ్రీనివాస్, ఏ12 సయ్యద్ అజాం, ఏ13 జమీల్ ఖాన్, ఏ14 అబ్దుల్ నదీం, ఏ15 ధర్మారపు ప్రియాంక, ఏ16 తన్నేరు శ్రావంతి, ఏ17 పిండి సుజాతలను కీసర పోలీసులు అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, ప్రధాన నిందితులు ఏ1 పల్లె భద్రారెడ్డి, ఏ2 బొల్లంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఏ3 పంజా సంజయ్ కుమార్లతో కలిసి వచ్చిన మిగతా నిందితులు వివాదాస్పద భూమి వద్దకు చేరుకుని అక్కడ విధులు నిర్వహిస్తున్న వాచ్మన్ గోడుగు సాయికుమార్పై, అలాగే అతడిని రక్షించేందుకు వచ్చిన బాధితులు, సాక్షులపై ఇనుప రాడ్లు, హ్యామర్లు, కర్రలు, రాళ్లతో దాడి చేసి తీవ్ర గాయాలు కలిగించినట్లు దర్యాప్తులో తేలింది. బాధితుల వాంగ్మూలాలు, ప్రత్యక్ష సాక్షుల ప్రకటనలు, స్వాధీనం చేసుకున్న వస్తువులు, సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుల ప్రమేయాన్ని పోలీసులు నిర్ధారించారు. అనంతరం ప్రత్యేక పోలీసు బృందాలు వారిని గుర్తించి అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచాయి. కేసు వివరాలు వెల్లడించిన సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు: కీసర పోలీస్ స్టేషన్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు కేసు వివరాలను వెల్లడించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని, మరికొంత మంది నిందితులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

**పోలీసు బృందాన్ని అభినందించిన డీసీపీ శ్రీధర్:**

ఈ కేసులో సమగ్ర దర్యాప్తు నిర్వహించిన జవహర్నగర్ ఏసీపీ చక్రపాణి, కీసర సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు, దర్యాప్తు అధికారి ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మరియు కీసర పోలీసు సిబ్బందిని మల్కాజిగిరి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సీహెచ్ శ్రీధర్ అభినందించారు. భూవివాదాల్లో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఉపేక్షించం డీసీపీ సీహెచ్ శ్రీధర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ,.. భూ లేదా సివిల్ వివాదాలను కోర్టులు, రెవెన్యూ శాఖల ద్వారా చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని సూచించారు. భూవివాదాల విషయంలో అసాంఘిక శక్తుల సహాయం తీసుకోవడం, రౌడీలను సమీకరించి ప్రత్యర్థి వర్గాలపై దాడులకు పాల్పడడం వంటి చర్యలను పోలీసులు తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. భూమి యాజమాన్యంతో ఎలాంటి సంబంధం లేకుండా డబ్బుకు ఆశపడి ఇటువంటి ఘటనల్లో పాల్గొనే వ్యక్తులు చట్టపరమైన పరిణామాలను ఎదుర్కొని జైలుపాలయ్యే అవకాశముందని, అదనంగా వారి పేర్లపై రౌడీషీట్లు కూడా తెరవబడతాయని డీసీపీ స్పష్టం చేశారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**మంథని జూన్ 13 (మీడియా టుడే):**

మంథని మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు ,ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు ,జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ డిమాండ్ చేశారు. శనివారం మంథని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకుడు మల్లేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా వీరందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు.

అలాగే కేంద్ర ప్రభుత్వం అడ్డు అదుపు లేకుండా గ్యాస్ ,పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు పెంచడంతో కార్మిక కుటుంబాలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలోమున్సిపల్ యూనియన్ నాయకులు చందు , గట్టయ్య ,రాజేష్, పోచమ్మ ,సుక్కమ్మ , భాగ్య తదితరులు పాల్గొన్నారు.



మీడియా టుడే
ఆదివారం, జూన్ 14, 2026

# 90 సంవత్సరాల కలయిక

## ఒక్కటైనా 500 కుటుంబాలు



**కోదాడ, జూన్ 13 (మీడియా టుడే)-:** యలమర్తి అనుబంధ కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన కుటుంబ పెద్దలు...కోదాడ మండలం తోగర్రాయి గ్రామానికి చెందిన 500 మంది యలమర్తి కుటుంబాల సభ్యులు, కోదాడ పట్టణంలో ఏఆర్ఆర్ ఫంక్షన్ హాల్ నందు యలమర్తి అనుబంధ కుటుంబాల కలయిక అంటూ ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించుకున్నారు.. సమాజాన్ని పట్టి పీడిస్తున్న మత్తు పదార్థాలకు యువత అంత దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు బానిస అవ్వకుండా మంచి మార్గంలో నడవాలని, భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉంటూ.. అందరూ ఐకమత్యంతో కలిసి మెలిసి ఉండాలని అలాగే రాజకీయంగా ఎదగాలని, ప్రతిఒక్కరు విద్య వైద్యం ఉపాధిలోనూ అందరూ ముందుకు సాగాలని కుటుంబ పెద్దలు ఈ సందర్భంగా మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో యలమర్తి శౌరీ, యలమర్తి కొండలు, యలమర్తి రాము, కొండపల్లిఆంజనేయులు, యలమర్తి ఉపేంద్ర రావు, యలమర్తి నాగేష్, యలమర్తి వీరబాబు, యలమర్తి యోసోబు, యలమర్తి సులోచనరావు,చుక్క పుల్లారావు,చినపంగు విజయ్,కలకొండ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# పలకరించిన తొలకరి జల్లులు

## రైతుల్లో ఆశల చిగురింపు



**చిన్నంబావి: మీడియా టుడే న్యూస్ జూన్ 13**

చిన్నంబావి మండల వ్యాప్తంగా శనివారం తెల్లవారుజామున కురిసిన తొలకరి జల్లులు ప్రజలకు ఉపశమనాన్ని కలిగించాయి. గత కొన్ని రోజులుగా మండుతున్న ఎండలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు వర్షం కురవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఉదయం ఒక్కసారిగా ఆకాశంమేఘావృతమై చల్లని గాలులు వీచడంతో పాటు వర్షం కురిసింది. వర్షపు చినుకులు నేలను తాకగానే వెదజల్లిన మట్టి పరిమళాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించాయి. చెట్లు, మొక్కలు వర్షపు జల్లులతో తడిసి ప్రకృతి కొత్త శోభను సంతరించుకుంది.తొలకరి వర్షంతో రైతుల్లోనూ ఆనందం వ్యక్తమైంది. రానున్న ఖరీఫ్ సాగుకు ఈ వర్షాలుశు భసూచకమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్నారులు వర్షంలో తడుస్తూ సందడి చేయగా, పెద్దలు ఎండల నుంచి ఉపశమనం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు.వేసవి వేడిమికి వీడ్కోలు పలుకుతూ కురిసిన ఈ తొలకరి జల్లులు ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. మరిన్ని వర్షాలు కురవాలని రైతులుఆకాంక్షిస్తున్నారు.

# శంషాబాద్ లో దంచికొట్టిన వాన

**భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న ట్రాఫిక్ ఏసిపి నాగభూషణ్**

**రోడ్డుపై నీళ్లు క్లియర్ చేస్తున్న డి ఆర్ ఎస్ బృందం**




**రాజేంద్రనగర్ నియోజకవర్గం మీడియాటుడే ప్రతినిధి**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం లో శనివారం రోజున భారీ వర్షం కురుస్తుంది. ఈ భారీ వర్షం కురవడంతో నేషనల్ హైవే పై సముద్రం లాగా నీరు నిలవడంతో వాహనదారులకు ఇబ్బంది చోటుచేసుకుంది. పక్కన ఉన్న సెల్లార్ లోకి షాపులోకి నీళ్లు పోవడంతో డి ఆర్ ఎస్ సిబ్బంది అప్రమత్తమై మోటర్ సహాయంతో నీటిని తొలగించారు. ట్రాఫిక్ ఏసిపి నాగభూషణ్ మాట్లాడుతూ ఈ భారీ వర్షం పడడంతో నీరు ఒకేసారిగా రోడ్డుమీకి రావడంతో ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడిందని ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నామని అన్నారు డ్రైనేజీ లో మురికి కవర్లు వంటి వివిధ రకాల వస్తువులు ఉండడంతో నీళ్లు పోలేదని సూచించారు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ఏర్పడకుండా క్లియర్ చేస్తున్నామని సూచించారు షాప్ యజమానులు వర్షం పడినప్పుడు ఇలా నీళ్ళు నిలుస్తుందని అధికారులు దీని పై స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు




# పర్యావరణ పరిరక్షణలో విశిష్ట సేవలు

## రాజశేఖర్‌కు జిల్లా స్థాయి సన్మానం

### మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన కల్పిస్తున్న సామాజిక కార్యకర్తకు ప్రశంసలు




**వరంగల్, జిల్లా బ్యూరో జూన్ 13,మీడియా టుడే.** పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ వంటి అంశాలపై నిరంతరం ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న సామాజిక కార్యకర్త ఎర్రబోయిన రాజశేఖర్‌ను జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముగింపు సమావేశం సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, జిల్లా అటవీ శాఖ అధికారి నిఖిత, అదనపు కలెక్టర్ వై.వి. గణేష్లు రాజశేఖర్‌ను అభినందించి శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావంతో రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.ల్లా అటవీ శాఖ అధికారి నిఖిత మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి తీవ్ర ముప్పుగా మారిందని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించడం ద్వారా ప్రకృతిని కాపాడవచ్చని తెలిపారు.అదనపు కలెక్టర్ వై.వి. గణేష్ మాట్లాడుతూ, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అత్యంత ముఖ్యమని అన్నారు. నాటిన ప్రతి మొక్కను జీవించి పెరిగేలా చూసినప్పుడే హరిత తెలంగాణ లక్ష్యం సాకారమవుతుందని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న వ్యక్తులు సమాజానికి ఆదర్శమని, వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది ముందుకు వస్తారని అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు."మొక్కలు నాటుదాం -- భవిష్యత్ తరాలను రక్షిద్దాం"అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించింది.

# ఒకే ఇంట్లో ముగ్గురికి ప్రభుత్వ ఉద్యోగాలు

## -అయినా రేషన్ కార్డు జారీ

**గద్వాల జిల్లా మీడియాటుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 13)** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఒకే ఇంట్లో ముగ్గురికి ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నప్పటికీ అర్హతల పరిశీలనలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనర్హుల కుటుంబాలకు కూడా రేషన్ కార్డులు జారీ అవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా ఒకే కుటుంబంలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నప్పటికీ వారికి రేషన్ కార్డు జారీ అయిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.జోగులాంబ గద్వాల జిల్లాలో ఒకే కుటుంబంలో ఒకరు విద్యుత్ శాఖలో, మరొకరు వ్యవసాయ శాఖలో, ఇంకొకరు అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తు ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరమైన ఆదాయం పొందుతున్నప్పటికీ, ఆ కుటుంబం పేరుపై మల్దకల్ మండల కేంద్రంలో (369230128157) నంబర్ పై రేషన్ కార్డు కొనసాగుతున్నట్లు సమాచారం.నిజమైన పేదవారికీ మరియు అర్హుల కుటుంబాలకు అందాల్సిన సంక్షేమ పథకాల పయోజనాలు ఇలాంటి ఘటనల వల్ల దూరమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డు జారీ సమయంలో ఆదాయం, ఉద్యోగ వివరాలు, కుటుంబ ఆర్థిక పరిస్థితులను పూర్తిగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయ పడుతు న్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి, పూర్తి స్థాయి విచారణ చేపట్టి వాస్త వాలను వెలుగులోకి తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. అర్హతలు లేకుండా రేషన్ కార్డులు పొందినట్లు తేలితే, సంబంధిత కార్డులను రద్దు చేసి, ప్రభుత్వం ఉద్యోగం పొందినప్పటినుండి రేషన్ పొందడంపై విచారణ చేపట్టి రికవరీ చట్టం కింద బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.




# అతివేగ ఆర్టీసీ బస్సు బీభత్సం

**బైక్‌ను ఢీకొట్టి ఇద్దరికి తీవ్ర గాయాలు**

**ఒకరి పరిస్థితి విషమం**



**వరంగల్,జిల్లా బ్యూరో జూన్ 13, మీడియా టుడే.** అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతున్న ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన సంఘటన గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వరంగల్ జిల్లా ఎస్.ఆర్. నగర్‌కు చెందిన లక్కర్స్ రవీందర్ (48) మరియు రంగశాయిపేటకు చెందిన మోదం నవీన్ శుక్రవారం (జూన్ 12) మధ్యాహ్నం దర్మారం గ్రామంలో పని ముగించుకుని తమ టీవీఎస్ ఎక్స్‌ఎల్ ద్విచక్ర వాహనం (ు+ 24 ూ 3995)పై తిరుగు ప్రయాణం అయ్యారు.దర్మారం గ్రామంలోని సుధాకర్ వైన్స్ ఎదురుగా ఉన్న రోడ్ క్రాస్ డివైడర్ వద్ద వరంగల్ వైపు వెళ్లేందుకు ఇండికేటర్ ఇచ్చి రోడ్డు దాటుతుండగా, నర్సంపేట నుంచి హన్మకొండ వైపు వెళ్తున్న టీజీఆర్టీసీ నర్సంపేట డిపోకు చెందిన బస్సు (ు+ 36 ఖ 6556) అతివేగంగా వచ్చి వారి వాహనాన్ని బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో లక్కర్స్ రవీందర్ తలకు, ఛాతికి, చేతులకు తీవ్ర గాయాలు కాగా, మోదం నవీన్ కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి 108 అంబులెన్స్ సహాయంతో ఇద్దరినీ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.నవీన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం గార్డియన్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.ఈ ఘటనపై లక్కర్స్ రవీందర్ కుమారుడు లక్కర్స్ అఖిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ డి. విశ్వేశ్వర్ తెలిపారు.

# అండర్ పాస్ వద్ద వాహనదారులకు ఇబ్బంది రాకుండా

## ప్రత్యేక చర్యలు - కొత్తూరు సీఐ నరసయ్య




**కొత్తూర్ జూన్ 13 (మీడియా టుడే ప్రతినిది)** కొత్తూరు అండర్పాస్ లో వర్షానికి నీరు నిల్వ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కొత్తూరు సిఐ నర్సయ్య అన్నారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. వర్షాకాల దృష్ట్యా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అండర్పాస్ లో నీరు నిల్వ ఉండకుండా సిబ్బందితో కలిసి శాశ్వత చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, శాశ్వత బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాకాలంలో నీటి లోతు తెలవక అండర్పాస్ లో వాహనాలు నడపవద్దని ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు నీటితో నిండిన మార్గాలను పూర్తిగా నివారించాలని ప్రజలకు సీఐ నర్సయ్య సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యశిల్లారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ పరిస్థితి చూశారు కదా

**రాహుల్ ప్రధాని కావడం ఖాయం**

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - బిజెపి వైఖరి పై ఎమ్మెల్యే శంకర్ ఫైర్**




**షాద్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి** ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల సమగ్ర జాబితా (సర్) అవగాహన సదస్సులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో బీజేపీ ఓట్ల చోరీ నుంచి సీట్ల చోరీ వరకు పాల్పడుతోందని ఆరోపించిన ఆయన, మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ దరఖాస్తు తిరస్కరణ దీనికి నిదర్శనమని పేర్కొన్నారు.దేశంలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని, మత విద్వేషాలను రెచ్చగొట్టి దేశాన్ని అశాంతి వైపు నెడుతున్నారని విమర్శించారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి దేశానికి సేవలందించిన మహనీయులపై కాషాయ శక్తులు విషప్రచారం చేస్తున్నాయని అన్నారు.ప్రజలు ప్రస్తుత పరిస్థితులను గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని, రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో, ఇటీవల ముగిసిన మధ్

# అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు

**- జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్14**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ద్వార ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించి జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.జిల్లాలో సంక్షేమ పథకాల అమలుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు వెడ్మ బొజ్జ పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్ఎస్సైసాంబమూర్తి కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శాలువాతో ఘన సన్మానం....



భూపాలపల్లి/మహాదేవపూర్ మీడియా టుడే జూన్ 13: భూపాలపల్లి ఎస్సైగా పనిచేసే ఇటీవల బదిలీపై మహాదేవపూర్ మండలంకు వచ్చిన సాంబమూర్తి ఎస్సై కి ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మండలాన్ని పూర్తిస్థాయిలో డ్రగ్స్ మరియు గంజాయి రహితంగా మార్చాలని కోరడం జరిగింది అన్నారు. మహాదేవపూర్ ఇసుక క్వారీలకు లారీ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలను నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వాహనాలకు కావలసిన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్సును,ఫిట్నెస్ లను, డ్రైవింగ్ లైసెన్సును, వాహనదారులకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు.సీట్ బెల్ట్ ధరించకుండా వాహనం నడిపి ప్రమాదాలకు గురి కాకుండా చూడాలని, మైనర్లకు వాహనాలను ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయాలని, ప్రమాదాల నివారణకు కావలసిన ఏర్పాట్లను తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల నాయకులు మహేష్ పాల్గొన్నారు.భూపాలపల్లి నుంచి మహాదేవపూర్ మండలానికి ూ× గా బదిలీ పై వచ్చినటువంటి సాంబమూర్తి సార్ గారిని ఈరోజు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సాల్వాతో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా ూఖీ× జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ మండలంలో ని శాంతి భద్రతా ల పై విస్తృతంగా చర్చ చేయడం జరిగింది, అదేవిధంగా ఈ మహాదేవపూర్ మండలాన్ని పూర్తి స్థాయిలో డ్రగ్స్ మరియు గంజాయి రహితంగా మార్చాలని కోరడం జరిగింది,ఈ కార్యక్రమంలో ూఖీ× జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు ూఖీ× మహాదేవపూర్ మండల్ నాయకులు మహేష్ పాల్గొన్నారు...

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## జిల్లా ఇన్‌చార్జి మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్14**

"ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం" అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను సామాన్య ప్రజల ముంగిటకే తీసుకువస్తోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.శనివారం స్థానిక గాయత్రి గార్డెన్స్‌లో నిర్వహించిన '99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న సేవలపై వివరించారు. సమాజంలోని ప్రతి అర్హుడైన పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పారదర్శక అమలుతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన యువతీ యువకులకు మంత్రి చేతుల మీదుగా సన్మానం, టాస్క్ సర్టిఫికెట్లను పంపిణీ చేసారు. పంచాయతీ కార్యదర్శులకు మ్యారేజి రిజిస్టర్లను అందజేశారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ఆర్థిక సహాయ చెక్కులు, మైనార్టీ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, అగ్నిమాపక శాఖకు సంబంధించిన ఎస్‌డీఆర్ఎఫ్ (ూణ=ఖీ) ఉపకరణాలను పంపిణీ చేశారు. అలాగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, శిలాఫలకాలను మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ జి. నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శాసనసభ్యులు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు పటేల్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనుషా, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గురుకులాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావు ఇవ్వకూడదు

**వసతి గృహాలు, విద్యా సంస్థల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి - అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండాలి**

**విద్యార్థులను సొంత బిడ్డలుగా భావించాలి - వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు**

**మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి**




**నిజామాబాదు జూన్13 (మీడియా టుడే ప్రతినిధి):**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా విద్యార్థులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, విద్యాశాఖ ఆధ్వర్యంలోని వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనితీరుపై అదనపు కలెక్టర్ వి.భుజంగరావుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఆరోగ్యకరమైన, ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులు నాణ్యతతో కూడిన విద్యను అభ్యసించేలా నిర్వాహకులు కృషి చేయాలని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని వసతి గృహాలు, పాఠశాలలు, కళాశాలలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు దోమలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించడంతో పాటు ఆహార పదార్థాల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు. ప్రతి పాఠశాల, వసతి గృహంలో డైట్ మెనూ పట్టికను విధిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ కమిటీలు చురుకుగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి విద్యా సంస్థలో స్వచ్ఛమైన, రక్షిత తాగునీటి సరఫరా ఉండేలా చూడాలని, విద్యార్థుల ఆరోగ్య రక్షణ విషయంలో రాజీ పడకూదని కలెక్టర్ స్పష్టం చేశారు. నాణ్యమైన విద్యా బోధన జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో వంద శాతం విద్యార్థుల నమోదు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.విద్యార్థులను సొంత పిల్లలుగా భావిస్తూ, వారి భద్రత, ఆరోగ్యం, సంక్షేమం, అభ్యున్నతి కోసం అంకిత భావంతో పని చేయాలని సూచించారు. ఆంగ్ల భాషలో విద్యార్థులు ప్రావీణ్యం సాధించేలా చూడాలన్నారు.బాలికల వసతి గృహాలు, పాఠశాలల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు అవసరం ఉన్నట్లయితే, ఈ నెల 20వ తేదీ లోపు వివరాలు సమర్పించాలని, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు వెంటనే నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, విద్యా సంస్థల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా ప్రభుత్వ విద్యా సంస్థలలో పెండింగ్ లో ఉన్న నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలని అన్నారు. ఎవరినీ ఇబ్బంది పెట్టాలన్నది తమ అభిమతం కాదని, అయితే విద్యార్థుల భద్రత, సంక్షేమం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం బాధ్యులను ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, నిర్వహణాపరమైన లోపాలు దృష్టికి వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, డీ.ఎస్.సీ.డీ.ఓ రజిత, జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, ఆర్.సీ.ఓ కు, సంబంధిత సంక్షేమ శాఖల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, విద్యాశాఖ అధికారులు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్, స్పెషలాఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గత సంవత్సరం కంటే మెరుగ్గా జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ

**చివరి దశకు ధాన్యం కొను గోలు ప్రక్రియ**

**415ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో కొనుగోలు పూరి**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 13**

వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా చూడాలి అవసరమైన వాహనాలు, టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాముజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్గతంలో కంటే మెరుగ్గా ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై శనివారం కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేస్తూ గతంలో కంటే మెరుగ్గా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాల సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 415 కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసి ముగించడం జరిగిందన్నారు.చివరి దశకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేరుకుందని 90,669 రైతుల నుండి 4,01,033.440 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి73,429 మంది రైతులకు 786.06 కోట్ల రూపాయలు ఎకౌంట్లో జమ చేయడం జరిగింది అన్నారురవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మిల్లుల వద్ద త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు చేపట్టామన్నారు.ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

# భూమికి సంబంధించి హత్యాయత్నం కేసులో 14 మంది నిందితుల అరెస్టు

## మల్కాజ్గిరి జోన్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ శ్రీధర్ వెల్లడి...

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర జూన్ 13 భూమికి సంబంధించిన హత్యాయత్నం చేసిన కేసులో 14 మంది నిందితులను అరెస్టు చేసినట్లు మల్కాజ్గిరి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని చీర్యాల గ్రామం, సర్వే నెం.156 భూమి వివాదానికి సంబంధించి నమోదైన హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితులు పల్లె భద్రారెడ్డి, బొల్లంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పంజా సంజయ్ కుమార్‌లను ఇప్పటికే ఈనెల 7న అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామన్నారు. తదుపరి దర్యాప్తులో భాగంగా ఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్న మరో 14 మంది నిందితులను శనివారం కీసర పోలీసులు అరెస్ట్ చేశారనారు. దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, ప్రధాన నిందితులు పల్లె భద్రారెడ్డి, బొల్లంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పంజా సంజయ్ కుమార్‌లతో కలిసి పలువురు నిందితులు భూవివాద నేపథ్యంలో చీర్యాల గ్రామంలోని వివాదస్పద భూమి వద్దకు చేరుకుని, అక్కడ విధులు నిర్వహిస్తున్న వాచ్‌మన్ గోదుగు సాయికుమార్‌పై, అలాగే అతనిని రక్షించేందుకు వచ్చిన బాధితులు, సాక్షులపై ఇనుప రాడ్లు, హ్యామర్లు, కర్రలు, రాళ్లతో దాడి చేసి తీవ్ర గాయాలు కలిగించినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయ్యిందన్నారు. ఈ ఘటనలో గాయపడిన బాధితుల వాంగ్మూలాలు, ప్రత్యక్ష సాక్షుల ప్రకటనలు, స్వాధీనం చేసుకున్న వస్తువులు, ఇతర సాంకేతిక ఆధారంగా నిందితుల ప్రమేయం బయటపడిందని తెలిపారు. అనంతరం ప్రత్యేక పోలీసు బృందాలు నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి, న్యాయస్థానం ముందు హాజరు పరిచామన్నారు అన్నారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు నిర్వహించిన జవహర్‌నగర్ ఏసీపీ చక్రపాణి, కీసర సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు, దర్యాప్తు అధికారి ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, కీసర పోలీసు సిబ్బందిని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు. ఈ కేసులో మరికొంత మంది నిందితులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతొందన్నారు.




# ఆలయంలో దొంగతనం చేసిన నిందితుల అరెస్ట్..

**జగిత్యాల రూరల్/సారంగాపూర్-మీడియా టుడే జూన్ 13**




గత నెల 25వ తేదీన సారంగాపూర్ మండల కేంద్రంలోని రామాలయం లో 15 తులాల రెండు వెండి కిరీటాలు దొంగతనం జరిగింది..కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న సారంగాపూర్ గ్రామానికి చెందిన తునికి గంగా చారి ని అదుపులోకి తీసుకోని విచారించగా నేరం ఒప్పుకున్నాడు. నిందితుడు మద్యానికి బానిసై తాగడానికి డబ్బులు లేకపోవడం తో దొంగతనాలకు అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో రామాలయం గల వెంకటేశ్వర స్వామి కి సంబందించిన రెండు వెండి కిరిటాలను దొంగతనం చేసినానని ఒప్పుకొని అట్టి రెండు వెండి కిరీటాలను జగిత్యాలలోని కట్టా లక్ష్మణ చారి అను వ్యక్తి వద్ద వాటిని ముక్కలుగా కట్ చేసి జగిత్యాల లోని పుదలే గణేష్ అనునతని వద్ద వాటిని కరిగించి అందులో నుండి 2 తులాల వెండిని అమ్ముకొని వచ్చిన డబ్బులతో మద్యం తాగి జల్సాలు చేసినాని ఒప్పుకోగా గంగాచారి వద్ద నుండి 13 తులాల వెండిని స్వాధీనం చేసుకొని అతనికి సహాయం చేసి కిరిటాలను కట్ చేసిన వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకోని అరెస్ట్ చేయనైనది అని ,ఎవరైనా దొంగతనం చేసిన లేక వాటిని దొంగతనానికి గురైన వాటిని కొన్న వారి పైన కూడా చట్ట రిత్యా చర్యలు తీసుకోబడును అని,మరియు దేవాలయాల్లో,ప్రార్థన మందిరాల్లో సి సి కెమెరా లు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సారంగాపూర్ ఎస్.ఐ. పి.గీత గారు తెలిపినారు.

# నూతన ఆలయ నిర్మాణానికి విరాళం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 13 :**



మాక్లూర్ మండలం మదన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న నీలకాంటేశ్వరా శివాలయానికి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ దొర్నాల గణేష్, తండ్రి గంగారాం శివాలయానికి 250000 రూపాయలు అదేవిధంగా హనుమాన్ ఆలయానికి పునః ప్రతిష్ట కు 160000 రూపాయలు మొత్తం 410000 నాలుగు లక్షల పదివేల రూపాయలు విరాళంగా ఇవ్వటం జరిగింది. ఇటువంటి మంచి కార్యాలకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి తోచిన సహాయం చేస్తే పురాతన ఆలయాలు కూడా సరి చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాస లావణ్య, మహేష్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, వి డి సి అధ్యక్షులు పెంటయ్య, నర్సయ్య, పోతన్న, శ్రీనివాస్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నార

# జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేసి జిల్లా కలెక్టర్ వాకర టి ఎస్

**మీడియా టుడే నేలకొండపల్లి ప్రతినిధి జూన్ 13**



శనివారం కలెక్టరేట్ లో జర్నలిస్టులకు మంజూరై ప్రింట్ అయిన అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు. రామ్ నారాయణ. ఆదినారాయణ. ప్రెసెన్. చారి. బైరం.ప్రసాదరావు. రామారావు. మురళి. జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి.మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖప్రాయపల్లి గ్రామంలో విద్యుత్ వైర్ తెగిపడి బర్రె మృతి

**ఆలేరు నియోజకవర్గం, జూన్13(మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామంలో శనివారం రోజు వీచిన బలమైన ఈదురు గాలుల కారణంగా విద్యుత్ వైర్ తెగి కింద పడింది. ఈ ఘటనలో రైతు దేవినేని వెంకన్నకు చెందిన బర్రె విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది.మృతి చెందిన బర్రె విలువ సుమారు రూ.70,000 వేల వరకు ఉంటుందని రైతు దేవినేని వెంకన్న తెలిపారు. ఈ ఘటనతో తనకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు ఘటనను పరిశీలించి, రైతుకు తగిన నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. రైతులు, ప్రజలు విద్యుత్ తీగలు కింద పడిన సందర్భాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం లో 2.43 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ నియోజకవర్గం మీడియాటుడే ప్రతినిధి**



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని 2.43 కోట్ల రూపాయల నిధులతో వీడీసీసీ రోడ్లు తిరుమల గార్డెన్ పద్మశ్రీ రెడ్డి కాలనీలో డాక్టర్స్ కాలనీలో శుభ గంగా కాలనీలో వివిధ కాలనీలో సిసి రోడ్లోనూ ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అయినా మాట్లాడుతూ కాలనీలలో అంతర్గత రోడ్లు భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థలను బలిపీఠం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు నిర్దిష్టత గడుపులో నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని అధికారులను సూచించారు ప్రజా సంక్షేమమే దేహంగ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కాలనీ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఈదురు గాలులకు విరిగిన తాటి చెట్టు

**రాయికల్-మీడియా టుడే-జూన్ 13:**



రాయికల్ పట్టణంలో శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలులకు భరతమాత విగ్రహం వద్ద గల గౌడ సంఘం వెనుక గల తాటి చెట్టు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో తీగలు తెగిపోయాయి. ఘటన జరిగిన సమయంలో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సంఘటన స్థలానికి చేరుకున్న విద్యుత్, మున్సిపల్ సిబ్బంది తీగలు సరిచేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేశారు. రహదారికి అడ్డంగా ఉన్న తాటి చెట్టు తొలగించారు.

# ప్రభుత్వ సొమ్మును అప్పనంగా మింగుతున్న డిఎస్ఓ

**రూ.50 లక్షల ధాన్యం కేటాయించాల్సిన మిల్లుకు రూ. 7 కోట్లకు పైగా ధాన్యమా..?**

**జిల్లాలో ఇద్దరు మంత్రులు, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్న డిఎస్ఓ అవినీతి**

**ఒక్కొక్కటిగా బయటపడుతున్న కాశీ విశ్వనాథ్ అవినీతి అక్రమాలు**

**జైలు ఊచలు లెక్క పెట్టించే వరకు ఉపేక్షించేది లేదు........బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి జిల్లా మీడియాటుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి (జూన్ 13)**

ధాన్యం కేటాయింపుల్లో ప్రభుత్వ సొమ్మును అప్పనంగా మింగుతున్న డీఎస్ఓ కాశీ విశ్వనాథ్ పై తక్షణమే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా రాజనగరం శివారులో గల బసవేశ్వర రైస్ మిల్లును బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.జిల్లాలో నేడు డిఎస్ఓ కాశి విశ్వనాథ్ అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అన్నారు. కస్టోడియన్ గా ఉన్న మిల్లులో రూ. 9 కోట్ల ధాన్యం మాయం కావడం, తర్వాత సాంబశివ రైస్ మిల్లుకు రూ.10 లక్షల బిజీ చెల్లిస్తే రూ.6.50 కోట్ల ధాన్యం కేటాయించి అందులో రూ.3 కోట్లకు పైగా ధాన్యం మాయం చేయడం, తాజాగా వనపర్తి మండలం రాజనగరం శివారులోని బసవేశ్వర రైస్ మిల్లులో పరిస్థితి కూడా అదే విధంగా ఉందన్నారు. చివరి ఖరీఫ్ సీజన్లో రూ.5 లక్షల బ్యాంకు గ్యారంటీ మాత్రమే చెల్లించారని, వారికి నిబంధనల ప్రకారం రూ.50 లక్షల ధాన్యం మాత్రమే కేటాయించాలని, కానీ డిఎస్ఓ ఏకపక్షంగా వ్యవహరించి ఏకంగా రూ.7 కోట్లకు పైగా ధాన్యం కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో అనేకమంది మిల్లర్లు ఇబ్బందులు పడుతూ ధాన్యం కేటాయించమని మొరపెట్టుకున్న ఏమాత్రం పట్టించుకోకుండా పెడచెవిన పెట్టిన డీఎస్ఓ కాశి విశ్వనాథ్, జిల్లా కలెక్టర్ తమకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రం ప్రభుత్వ సొమ్మును అప్పనంగా కట్టబెడుతున్నారని మండిపడ్డారు. తమకు బిజీ చెల్లిస్తేనే ధాన్యం కేటాయిస్తామని నిరంకుశంగా వ్యవహరించిన డీఎస్ఓ,కలెక్టర్ స్థానికులకు కేటాయించకుండా గద్వాల, మెదక్ జిల్లాలకు ధాన్యం పంపించారని పేర్కొన్నారు.మరి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ బసవేశ్వర రైస్ మిల్లుకు అదనంగా కోట్ల రూపాయల ధాన్యాన్ని ఏ విధంగా కేటాయించారని ప్రశ్నించారు. ప్రభుత్వ సొమ్మును ఏ విధంగా అప్పనంగా పంచి పెడుతున్నారని, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి మొదటి నుంచి మొరపెట్టు కుంటున్నప్పటికీ కాశీ విశ్వనాథ్ ను వెనకేసుకొస్తూ కాపాడుతున్నాడని విమర్శించారు. డీఎస్ఓ కాశీ విశ్వనాథ్ అవినీతి అక్రమాలు ఇంకా అనేకంగా ఉన్నాయని, ప్రతిరోజు ఒక్కొక్కటిగా బీసీ పొలిటికల్ జేఏసీ బయటికి తీస్తుందని తెలిపారు.జిల్లాలో జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, జి మధుసూదన్ రెడ్డి, తూడి మెగా రెడ్డి ఇలా ఇద్దరు మంత్రులు, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండి కూడా డిఎస్ఓ కాశి విశ్వనాథ్ అవినీతి అక్రమాలను చూసి చూడనట్లు వదిలేస్తున్నారని, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రభుత్వ సొమ్మును కాపాడటానికి ఉన్నారా? లేక అవినీతి అధికారికి బాసటగా నిలుస్తారా? తేల్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ సొమ్మును కాజేస్తూ, ఖజానాకు గండి కొడుతున్న డీఎస్ఓ కాశీ విశ్వనాథ్ పై తక్షణమే స్పందించి సస్పెండ్ చేయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ అవినీతి అధికారిని ఎన్ని రోజులు రక్షిస్తారో చూస్తామని, బీసీ పొలిటికల్ జేఏసీ మాత్రం అవినీతి అధికారి కాశీ విశ్వనాథ్ ను చంచల్ గూడ జైల్లో ఊచలు లెక్క పెట్టించే వరకు విశ్రమించదని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వి వి గౌడ్, పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, కృష్ణ ప్రసాద్, మోహన్ రెడ్డి, శేఖర్ గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన .సిపీఎస్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు హరికృష్ణా రెడ్డి

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 13**



నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) డైరెక్టర్ గా నియుక్తులయిన రాహుల్ దేవరాజ్ ను శనివారం సీపీఎస్ ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు, హరికృష్ణా రెడ్డి వెంట రహీంఖాన్ పెట్ గ్రామ మాజీ సర్పంచ్ కముటం రాములు ఉన్నారు, డాక్టర్ రాహుల్ నిమ్స్ 19వ డైరెక్టర్ గా నియామకం అయ్యారు, డాక్టర్ రాహుల్ యూరాలజి హెచ్ఓడి గా ఉన్నారు.వీరు గాలిపల్లి గ్రామానికి చెందిన కరీంనగర్ తొలి ఎంపీ బద్దం ఎల్లా రెడ్డి మనవడు.కావడం చాలా సంతోషకరమని హరికృష్ణారెడ్డి అన్నారు

## కొండాపూర్ గ్రామపంచాయతీలో కార్యదర్శులకు ఘన సన్మానం,

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూన్ 13**



కొండాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి సాయిని రమేష్ కుమార్ ఉద్యోగ బదిలీని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ మద్దెల విజయ అశోక్ అధ్యక్షతన ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన గ్రామానికి అందించిన సేవలను గ్రామస్థులు కొనియాడారు.అదేవిధంగా నూతన గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన జయ్యారం నరేష్ కు ఘన స్వాగతం పలికి పూల మాలలు శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తరిగొప్పుల రాజు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మామిడి సారయ్య, మారినేని ఉపేందర్ రావు, మత్స్య శాఖ అధ్యక్షులు చాడ కృష్ణస్వామి ముదిరాజ్, మామిడి బాలకృష్ణ, మామిడి చిరంజీవి, మాజీ సర్పంచ్ మామిడి రవి, మాజీ ఉప సర్పంచ్ కొత్తపల్లి కుమారస్వామి, మహిళా సంఘాల సభ్యులు, హెల్త్ సెంటర్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, కారోబార్ మామిడి ప్రశాంత్, గ్రామపంచాయతీ సిబ్బంది మామిడి రవి, సామంతుల కొమరయ్య తదితరులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ నాలా సమస్య పరిష్కారానికి రవికుమార్ యాదవ్ పర్యటన

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 13:**



గచ్చిబౌలి గ్రామం,ఇందిరా నగర్ లో గత ఎన్నో సంవత్సరాలుగా నాలా, డ్రైనేజ్ సమస్య వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, అంజయ్య నగర్ నుండి వచ్చే నాలా ను రాడిసన్ హోటల్ వద్ద కలుపగా సమస్య తీవ్రమై మొన్న పడిన వానకు గచ్చిబౌలి గ్రామం అంతా మురుగు నీటిమయమవుతుందని స్థానిక ప్రజలు తెలియజేయగా ,వెళ్లి పర్యటించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా నగర్ లో నాలా, డ్రైనేజీ సమస్య గతం లో ఎన్నో సంవత్సరాలుగా ఉందని, అనేక సార్లు పర్యటించి జీహెచ్ఎంసీ కార్యాలయం లో వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, అంజయ్య నగర్ నాలా పి.జె.ఆర్ నగర్ వైపు వెళ్ళదని , కానీ అధికారులు రాడిసన్ హోటల్ వద్ద గచ్చిబౌలి గ్రామం మీదుగా వెళ్ళే నాలా లో కలపడం జరిగిందని, గతంలోనే సమస్య ఉన్న నాలా లో కలిపితే ఉన్న సమస్య తగ్గకపోగా పెద్దదిగా మారుతుందని ఆలోచన లేకుండా పనులు చేస్తున్నారని, ఏళ్లు గడుస్తున్న సమస్య మారలేదని, శాశ్వత పరిష్కార మార్గం చూపకపోగా ,కొత్త సమస్యను తెచ్చిపెట్టినట్లుందని ప్రజా ప్రతినిధులు, అధికారులు తీరుకు ఇదే నిదర్శనమని ఎద్దేవా చేశారు.
ఈ ప్రాంతంలో హాస్టల్స్ పెరిగాయి, ఇల్లు పెరిగాయి, నాలా ను పెద్దదిగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తక్షణమే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు చేయిస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చేసే విధంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటేస్టేడ్ కార్పొరేటర్ ఎల్లేష్, నాయకులు ఓబుల్ రెడ్డి, మఖన్ సింగ్, నరసింహ, మహేందర్ యాదవ్, శశాంక్, రోహిత్, జై హింద్, మధు, రాఘవ చారి, రఘునాథ్, సుబ్రమణ్యం, దినేష్, రాము మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 2047వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ సంక్షేమ అభివృద్ధి పాలన

## మాజీ శాసనసభ్యులు యెండల లక్ష్మీనారాయణ



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి (జూన్ 13)**

బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర నరేంద్ర మోడీ 12 ఏళ్ల విశ్వాసం అభివృద్ధి సంక్షేమ పాలనపై పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గతంలో ముంబై, అజ్మేర్ రైల్లో, వారణాసి అయోధ్యలో, ఢిల్లీ పేలుళ్లు హైదరాబాదు నగరంలో గోకుల్ చాట్, టాస్క్ ఫోర్స్ కార్యాలయం సాయిబాబా మందిర్లో పేలుళ్లు సర్వసాధారణమని కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 12 ఏళ్ల హయాంలో ఒక్క ఘటన లేదని దేశ సార్వభౌమాధికారానికి ఆర్టికల్ 370 ఒక ప్రశ్నలా ఉండేదని దాన్ని రద్దు చేయడం జరిగిందని అయోధ్యలో రామ మందిర నిర్మాణం కేంద్ర ప్రభుత్వ చొరవ సుప్రీంకోర్టు సహకారంతో శాంతియుతంగా సాకార మైందని పేర్కొన్నారుమన రాష్ట్రంలో 2500 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం డోర్నకల్ టు గద్వాల వయా వనపర్తి 290 కి.మీ దారుల నిర్మాణం ప్రారంభం కాబోతుందని మహారాష్ట్ర నుండి నిజాంబాద్ మేడ్చల్ మీదుగా డోన్ వరకు 417 కిలోమీటర్లు 4686/- కోట్ల నిధులతో డబ్లింగ్ పనులు 50 శాతం పూర్తయ్యాయని హైదరాబాద్ నుంచి విజయవాడకు, హైదరాబాద్ నుంచి బల్లర్షకు త్రిబుల్ లేన్ ఎన్ హెచ్ 44 బెంగళూరు వరకు ఆరు లేన్ పనులు, గతంలో 150 కిలోమీటర్ల ప్రయాణానికి 7 గంటల సమయం నేడు మూడు గంటలలోనే చేరుకుంటున్నామనిఅన్నారు పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ప్రపంచంలో అనేక దేశాలు 100% 200% పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచారని భారత్ లో మాత్రం కేవలం నామమాత్రంగా పెంచడం జరిగిందని పేర్కొన్నారుఆరోగ్య రంగంలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ద్వారా వనపర్తి జిల్లాలో ఒక్కొక్క భవనం 20 లక్షలతో 53 హెల్త్ సెంటర్ల నిర్మాణం జిల్లా కేంద్రానికి ఒక మెడికల్ కళాశాల రాష్ట్రంలో బీబీనగర్ ఎయిమ్స్ గిరిజన యూనివర్సిటీ కేంద్రీయ విద్యాలయాలు కాంగ్రెస్ హయాంలో ఎంపీలు సిఫారసుతో గ్యాస్ సిలిండర్లు అందిస్తే వాజ్పేయి హయాంలో దీపం పథకం ద్వారా 3.5 కోట్ల కనెక్షన్లు 2014 ఉజ్వల యోజనలో 11 కోట్ల ఉచిత సిలిండర్లు పంపిణీ చేసి మహిళలను ఆరోగ్యవంతులుగా చేర్చామని ధీమా వ్యక్తం చేశారు కరోనా నుంచి నేటి వరకు రాష్ట్రంలో కోటి రేషన్ కార్డులకు ఉచితంగా 42.50/- ఒక కిలో చొప్పున 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే ఒక కిలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నారని అన్నారు ఉపాధి హామీ కూలి 155/-నుండి 307/-కు వరి ధాన్యానికి కామన్ గ్రేడ్ 1310/-,ఏ గ్రేడ్ కు 1340/-నుండి నేడు 2441/- కామన్ గ్రేడ్, 2461/- ఏ గ్రేడ్, మొక్కలకు 1310/- నుండి 2410/- రూలు పెసర్లు 4500/-8700 సోయాబీన్ 2500/- జొన్నలు 1500/- నుండి 3699/- 4070/- వరకు 4300/-ఉన్న మినుములు 7500 నుండి 8000 పెంచుతూ స్వామి నాథన్ కమిషన్ సిఫార్సుమేరకు పెట్టుబడి 100 రూపాయలు ఉంటే 150 రూపాయలకు మద్దతు ధర కల్పించాలన్న నిర్ణయాన్ని నరేంద్ర మోడీ అనుసరిస్తున్నారని ధాన్యం కొనుగోలులో రాష్ట్రం కేవలం కొనుగోలు వరకే ఉంటుందని అడ్మినిస్ట్రేషన్ ఛార్జీలు టర్నోవర్ మీద 1% అంటే 25000 కోట్ల కొనుగోలుకు ?250 కోట్లు మార్కెట్ కమిటీ సెస్ 1/- 25 వేల కోట్లకు 250 కోట్లు సొసైటీలు ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో 31% - 34% కమిషన్ సుత్తిలికి 40 పైసలు గోనెసంచులకు సీజన్ కు 129/- రేటు ఇస్తున్నారని గోన్ని సంచులు ఒక సీజన్ మించి వాడకూడదని కానీ రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలు వాడడం వల్ల వడ్లు రాలిపోతున్నాయని హమాలికి 6.80 పైసలు కిలోకు కేంద్రం ఇచ్చే డబ్బులు రైతులకు ఇవ్వట్లేదని మార్కెట్స్ 250 కోట్ల ద్వారా 8500 కొనుగోలు కేంద్రాల్లో ఇన్నేళ్లుగా వచ్చే ఆదాయంతో కొనుగోలు కేంద్రాలు అభివృద్ధి చేస్తే అకాల వర్షాలకు ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు రావని సౌకర్యాలు కల్పించి తేమ శాతం తగ్గించే మిషన్లు రైతులకు తరుగు లేకుండా కొనుగోలు చేయవచ్చని మిల్లర్లతో కుమ్మక్కై తరుగు తీస్తున్నారని గత రెండు సంవత్సరాల కిందటి సీఎంఆర్ 29 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి మిల్లర్లు బాకీ ఉన్నారని లారీల కొరత ఏర్పడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అస్మదీయులకు టెండర్లు ఇవ్వడమే కారణమని ఆరోపించారు. 58 కోట్ల జన్ధన్ ఖాతాలతో కాంగ్రెస్ దూరం చేసిన పేదలను బ్యాంకు దగ్గరికి చేర్చారని కేంద్ర ప్రభుత్వం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా లక్షలాది కోట్ల రూపాయలను లబ్దిదారులకు నేరుగా అందిస్తున్నారని దేశంలో 54 కోట్ల ఆయుష్మాన్ భారత్ కార్డులతో 70 ఏళ్ల వరకు ప్రతి వ్యక్తికి ఐదు లక్షలు 70 ఏళ్ళు దాటిన వ్యక్తికి అదనంగా ఐదు లక్షల బీమా లభిస్తుంద.. లభిస్తుందని దేశంలో 25 కోట్ల మంది ప్రజలను పేదరిక నుండి బయటికి తీసుకొచ్చారని ప్రపంచ అగ్రగామి ఆర్థిక సంస్థలు నిర్ధారించారని 2047 లక్ష్యంతో ప్రపంచంలోనే భారతదేశాన్ని నెంబర్ వన్ స్థానానికి చేర్చాలని నరేంద్ర మోడీ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి కేతూరి బుడ్డన్న కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి అనుజ్ఞా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ వారణాసి కల్పన జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు కవిత కిసాన్ మోర్చా అధ్యక్షులు అరవింద్ రెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ద్వారాపోగు సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.

## ఎస్ఆర్ డిజి స్కూల్‌లో ఎస్ఆర్ శిఖర్ 2026-27 విద్యా సంవత్సర ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**భూపాలపల్లి/ మీడియా టుడే జూన్ 13:**



భూపాలపల్లిలోని ఎస్ఆర్ డిజి స్కూల్‌లో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎస్ఆర్ శిఖర్ 2026-27 అకాడమిక్ ఇయర్ లాంచింగ్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, విలువల పెంపొందన, నైపుణ్యాల అభివృద్ధి విద్యా ప్రతిభను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం కృష్ణ చైతన్య మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలో ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దడమే పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఒక కొత్త ఆరంభం ఒక కొత్త దృక్పథం. మరింత బలమైన రేపటి కోసం అనే నినాదంతో విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఎస్ఆర్ శిఖర్ 2026-27 కార్యక్రమం ద్వారా విద్యార్థులకు:నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసంస్వీయ క్రమశిక్షణహ్యాండ్‌రైటింగ్ కమ్యూనికేషన్ నైపుణ్యాలుస్పోకెన్ ఇంగ్లీష్ మరియు సాఫ్ట్ స్కిల్స్‌డిజిటల్ డిసిప్లిన్ మొబైల్ వినియోగ అవగాహనస్టడీ స్కిల్స్ లెర్నింగ్ టెక్నిక్స్‌నాయకత్వ లక్షణాలు జీవిత నైపుణ్యాలుఅభివృద్ధి చేసే ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రతి అడుగు విద్యార్థులను విజయ శిఖరాలకు చేర్చే దిశగా ఉండాలని, కలిసి కట్టుగా కృషి చేస్తూ విద్యా రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహిద్దామని పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీలో అధికారుల నిర్లక్ష్యం

**కొత్త వివాదానికి తెరలేపిన మున్సిపల్ సిబ్బంది..**

**పేదలకు పంచే చీరలపై ఇంత చిన్న చూపా....,?**

**చెత్త సేకరించే ఆటోలో చీరల తరలింపు పై పలువురు విమర్శలు..**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మహిళా సంఘాలు..**

**ఈ ఘటనపై అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలి..**

**అంటున్న పట్టణ ప్రజలు..**

**జగిత్యాల-మీడియా టుడే-జూన్ 13:**





గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం దసర పండగను పురస్కరించుకొని ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది.. అయితే ప్రభుత్వం మారడంతోనో లేక అధికారుల అలసత్వమేమో, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్య వైఖరి ఏదైతేనే మి ఇందిరమ్మ చీరల పంపిణీ ఇప్పుడు జగిత్యాల పట్టణంలో పూర్తిగా అవమానాల పాలైంది..వివరాల్లోకి వెళితే జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డులో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అయితే ఈ పంపిణీ సక్రమంగా సాగడం లేదని ఉదయం వస్తే మధ్యాహ్నమైన అధికారుల తమకు చీరలు అందివ్వడం లేదని పిల్లలు ఇంటి దగ్గర వేచి చూస్తున్నారంటూ ఎండను తట్టుకొని నిలబడుతున్నామని మహిళలు గత రెండు మూడు రోజులుగా పట్టణంలో వాపోతున్నారు.. అయినా స్థానిక ప్రజాప్రతినిధులు ఎవరు కూడా ఈ విషయంపై స్పందించకపోవడం శోచనీయం..? ఇదిలా ఉండగా ఈరోజు మాత్రం మున్సిపల్ సిబ్బంది ఒక్క అడుగు ముందుకేసారని చెప్పుకోవచ్చు..చీరల పంపిణీ కార్యక్రమం కోసం మెప్మా కార్యాలయం నుండి చీరలను తరలించడానికి వినియోగించాల్సిన వాహనాలను ప్రతినిత్యం వీధి వీధి తిరుగుతూ చెత్తను సేకరించి వాహనాలలో చీరలను తరలించడం వివాదానికి కేంద్రబిందువైంది.. ఈ సంఘటనపై మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. మాకు ఇచ్చే చీరలపై అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు ఇంత చిన్న చూపా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ప్రజాధనంతో కొనుగోలు చేసిన చీరలను ఇలా చెత్త సేకరించే వాహనాల్లో తరలించడం ఏంటని..? ఏదైనా మహిళలకు అందించే గౌరవం అంటూ విమర్శిస్తున్నారు.. ఈ చీరలు పంపిణీ చేయకున్నా పర్వాలేదు కానీ ఇలా ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని అవమానించడం సరికాదంటూ . ఈ ఘటనపై అధికారులు స్పందించి వెంటనే ఎవరిని ఇవ్వాలని పట్టణవాసులు కోరుతున్నారు.. ప్రస్తుతం ఈ అంశం జగిత్యాల పట్టణంలో చర్చకు కేంద్ర బిందువైంది..ఇకనైనా ఇలాంటివి జరగకుండా అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు

## ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞత సభ

**కృతజ్ఞత సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్**

**ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ ను సన్మానం**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జూన్ : 13**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చి నెరవేర్చుటకు కే కే కమిటీని వేసి అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించినందుకు గాను ముఖ్యమంత్రి కి కృతజ్ఞతగా కృతజ్ఞతలు తెలియజేసి ఈ కమిటీ కాలయాపన చేయకుండా ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు మరియు ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల కమిటీ రామన్నపేట మండల కమిటీలను కొనసాగిస్తూ సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగానే ఉద్యమకారుడైన బత్తిని సహదేవ్ గౌడ్ ని వలిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నియమించినందులకుగాను ఉద్యమకారులంతా ఘనంగా గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ చీమ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యమకారులు అనే పదాన్ని మర్చిపోయిన ఈ రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాల నుంచి పోరాడుతూ ఉద్యమకారులకు అండగా ఉండి ఐకమత్యంతో శాంతియుతంగా పోరాడి ఉద్యమకారుల కోరికలు నెరవేర్చాలని ముందుకు సాగుతున్న నాకు మీ అండదండలు ఎల్లవేళలా ఉండాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గుండు దయానంద్ కన్వీనర్ జగన్, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గంధమల్ల బాలయ్య మల్లమ్మ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు మల్లం వెంకటేశం, కార్యదర్శి కదిరేని స్వామి, ప్రధాన కార్యదర్శి దండ మల్లికార్జున్, బత్తిని రవీందర్, సీనియర్ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 13:**



శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మనోజ మాధురి బృందం కర్ణాటక గాత్ర కచేరి అలరించింది. సిద్ధివినాయకం, గోపాల పాహిమాం, దేవర్ణమా, బృందావన తిల్లాన అంశాలను ఆలపించారు. స్వాతి రెడ్డి శశిహాయ్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది.రాజేశ్వరి అష్టకం, హిందోళ తిల్లాన, శ్రీహరి స్తోత్రం, ధనుశ్రీ తిల్లాన,అన్నమాచార్య కీర్తన,గణేశా పంచరత్న, పుష్పాంజలి, నటన మనోహర మొదలైన అంశాలను కళాకారులూ నామాస్వి, లౌక్య, జాన్విక, హంవీక, వీణ, వైష్ణవి,శ్రీకరీ, గమన మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. విక్రమ్ కుమార్ , ఎడిటర్ ఇన్ చీఫ్ ది డాన్స్ ఇండియా మ్యాగజిన్, డాక్టర్ కళా కృష్ణ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## పాపిరెడ్డి కాలనీలో బీఆర్ఎస్ పార్టీలోకి మహిళల భారీ చేరిక

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 13:**



పాపిరెడ్డి కాలనీ రాజీవ్ గృహకల్ప కాలనీ లో బీఆర్ఎస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ నాయకులు చందు నాయక్ మరియు సాయి నందన్ ముదిరాజ్ నాయకత్వంలో, పెద్ద సంఖ్యలో మహిళలు, స్థానిక ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో కి అధికారికంగా చేరారు. మరబోయిన రవి యాదవ్ కొత్తగా పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ "మహిళల సంక్షేమం పేరుతో పెద్ద పెద్ద హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలను పూర్తిగా నిరాశపరిచింది. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో ప్రచారం చేసుకుంటూ, మరోవైపు పెరిగిన ఛార్జీల భారం ద్వారా ప్రజల జేబులకు గండి కొడుతోంది" అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మహిళలు, స్థానిక నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, యువజన నాయకులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలకు కీలకం..

## కానీ కుటుంబ పోషణకే దిక్కులేని

# మీసేవ టైపిస్టులు..!

**ఉద్యోగంలో ఉన్నామా! లేదా అన్న అయోమయం**

**15 నెలలుగా జీతాలు లేక అగమ్యగోచరంగా రెవెన్యూ టైపిస్టులు - 20 ఏళ్ల సేవలకు ఇదేనా ప్రతిఫలం?**



**మీడియా టుడే : హైదరాబాద్:జూన్ 13:**
నిర్మల్ జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల్లో గత 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న టైపిస్టు-కమ్-కంప్యూటర్ ఆపరేటర్లు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వ సేవల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న వీరికి గత 15 నెలలుగా జీతాలు అందకపోవడంతో కుటుంబ పోషణే భారంగా మారింది. భూ రికార్డుల నిర్వహణ, కుల, ఆదాయ, నివాస ధృవపత్రాల జారీ, ఎన్నికలు, జనగణన, విపత్తుల నిర్వహణ, రైతుబంధు, దళితబంధు వంటి ప్రభుత్వ పథకాల అమలులో రేయింబవళ్లు పనిచేస్తున్న ఈ టైపిస్టులు రెవెన్యూ శాఖకు వెన్నెముకగా నిలుస్తున్నారు. అయినా వీరి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడం లేదని వాపోతున్నారు.

**ఉద్యోగంలో ఉన్నామా లేదా? అన్న అయోమయం**

20 ఏళ్లుగా ప్రభుత్వానికి సేవ చేస్తున్నాం. కరోనా సమయంలోనూ ప్రాణాలకు తెగించి పనిచేశాం. కానీ 15 నెలలుగా ఒక్క రూపాయి జీతం లేదు. మేము ఉద్యోగంలో ఉన్నామో లేదో కూడా అర్థం కావడం లేదు" అంటూ ఓ మహిళా టైపిస్టు కన్నీటి పర్యంతమయ్యారు.

**అప్పుల ఊబిలో కుటుంబాలు**

ఇద్దరు, ముగ్గురు పిల్లల చదువులు, ఇంటి అద్దెలు, వైద్య ఖర్చులు, రోజువారీ అవసరాలు తీర్చుకోలేక అనేక మంది అప్పుల పాలవుతున్నారు. కొందరు కిరాణా షాపుల్లో, మరికొందరు హోటళ్లలో పార్ట్‌టైమ్ పనులు చేస్తూ కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. "పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక టీసీలు తీసుకున్నాం. ఇంటి ఓనర్ అద్దె కోసం రోజూ గొడవ చేస్తున్నాడు" అని మరో ఉద్యోగి ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రభుత్వం స్పందించాలి**

రెండు దశాబ్దాలుగా రెవెన్యూ శాఖకు అండగా నిలిచిన ఈ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న 15 నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని, వీరి సర్వీసులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని టైపిస్టు-కమ్-కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వ పథకాలన్నీ మా చేతుల మీదుగానే ప్రజలకు చేరుతున్నాయి. మాకే న్యాయం జరగకపోతే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు బాధితులు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీరి సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన బాట పడతామని హెచ్చరిస్తున్నారు.

# అభిషేక్ ఇంట్లో సోదాలు

**- అర్ధరాత్రి తనిఖీలు కలకలం - టీఎంసీ నిరసనలు తీవ్రం - ఈడీ దాడులు కొనసాగింపు**

**కోల్‌కతా, జూన్ 13** తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ నివాసంలో శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు నిర్వహించిన సోదాలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి. భూ కుంభకోణానికి సంబంధించిన దర్యాప్తు నేపథ్యంలో కాళీఘాట్‌లోని ఆయన నివాసానికి చేరుకున్న అధికారులు గంటల తరబడి తనిఖీలు నిర్వహించారు. ఈ ఘటనతో రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సల్ట్‌లేక్ ప్రాంతానికి చెందిన భూ వ్యవహారంలో నిందితుడిగా భావిస్తున్న వ్యక్తి కోసం గాలింపు చర్యల్లో భాగంగానే ఈ సోదాలు చేపట్టినట్లు దర్యాప్తు అధికారులు వెల్లడించారు. అభిషేక్ బెనర్జీ నివాసంలో సుమారు నాలుగు గంటలకు పైగా తనిఖీలు కొనసాగినట్లు సమాచారం. అయితే సోదాల సమయంలో కేంద్ర భద్రతా బలగాలు కూడా పాల్గొనడం రాజకీయ వివాదానికి కారణమైంది. అభిషేక్ నివాసం తాళాలు పగులగొట్టి అధికారులు లోపలికి ప్రవేశించారని తృణమూల్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించినట్లు తెలుస్తోంది. ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్యగా ఈ ఘటనను పార్టీ నేతలు అభివర్ణించారు. సోదాల విషయం వెలుగులోకి రావడంతో తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని నిరసనలు వ్యక్తం చేశారు.

# ఇరాన్-అమెరికా ఒప్పందం?

**- నెతన్యాహుతో ట్రంప్ చర్చ - కాల్పుల విరమణపై ఆశలు**

**వాషింగ్టన్, జూన్ 13**




మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు త్వరలోనే ముగింపు పలికే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇరాన్, అమెరికా మధ్య కొనసాగుతున్న చర్చలు కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో శాంతి ఒప్పందం కుదిరే దిశగా సానుకూల సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడినట్లు అంతర్జాతీయ మాధ్యమాలు వెల్లడించాయి. ఇరాన్‌తో ఒప్పందం మరికొన్ని రోజుల్లోనే ఖరారయ్యే అవకాశం ఉందని ట్రంప్ పేర్కొన్నట్లు సమాచారం. ఈ చర్చలో యుద్ధానికి ముగింపు పలికే సమయం ఆసన్నమైందని ట్రంప్ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో కుదిరే ఒప్పందం ప్రాంతీయ స్థిరత్వానికి దోహదపడుతుందని, దీర్ఘకాలిక శాంతికి మార్గం సుగమం చేస్తుందని ఆయన నెతన్యాహుకు వివరించినట్లు సమాచారం. గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ పరిణామం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతున్న చర్చలు తుది దశకు చేరుకున్నాయని ఇరు దేశాలకు చెందిన అధికారులు సంకేతాలు ఇస్తున్నారు. ఇరాన్ అణు కార్యక్రమం విషయంలో పలు అంశాలపై అవగాహన కుదిరినట్లు తెలుస్తోంది. గతంలో ఇరాన్‌లో పాలనా మార్పు అవసరమని బహిరంగంగా వాదించిన నెతన్యాహు కూడా ప్రస్తుతం చర్చల ద్వారా పరిష్కారం సాధించే దిశగా మొగ్గు చూపుతున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే ప్రతిపాదిత ఒప్పందంపై ఇజ్రాయెల్‌లో పూర్తి స్థాయి సంతృప్తి కనిపించడం లేదు. ఇరాన్‌పై ఆంక్షలు సడలిస్తే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావచ్చని, చమురు ఎగుమతుల ద్వారా ఆదాయం పెరిగే అవకాశం ఉందని ఇజ్రాయెల్ భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. అదే సమయంలో అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేయకపోతే భవిష్యత్తులో కొత్త సవాళ్లు ఎదురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ మాట్లాడుతూ, అమెరికా తన వ్యూహాత్మక ప్రయోజనాల దృష్ట్యా ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్తున్నప్పటికీ, ఇరాన్ అణు కార్యక్రమం, క్షిపణి సామర్థ్యాలు, అనుబంధ సాయుధ సంస్థల విషయంలో తమ భద్రతా ఆందోళనలను పరిగణనలోకి తీసుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రాంతీయ భద్రతకు భంగం కలగకుండా చర్యలు ఉండాలని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ కథనాల ప్రకారం అమెరికా-ఇరాన్ మధ్య త్వరలో అవగాహన ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఇందులో 60 రోజుల కాల్పుల విరమణ, ఇరాన్‌పై విధించిన కొన్ని ఆంక్షల సడలింపు, అణు కార్యక్రమంపై తదుపరి చర్చలకు మార్గం సుగమం చేసే అంశాలు ఉండవచ్చని సమాచారం. అలాగే హర్మూజ్ జలసంధిలో సాధారణ రవాణాను పునరుద్ధరించడం, ఇరాన్ నౌకాశ్రయాలపై ఉన్న పరిమితులను ఎత్తివేయడం వంటి ప్రతిపాదనలు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఒప్పందం కార్యరూపం దాల్చితే మధ్యప్రాచ్య ప్రాంతంలో శాంతి, స్థిరత్వానికి కొత్త మార్గం ఏర్పడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# 130 కిలోమీటర్లు కారు నడిపిన విజయ్..

**మూకాంబిక అమ్మవారి దర్శనం**

**స్వయంగా డ్రైవ్ చేసిన సీఎం**

**అభిమానులకు అభివాదం**



**మంగళూరు, జూన్ 13**
తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కర్ణాటకలోని మూకాంబిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ఆయన చేసిన ప్రయాణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భద్రతా సిబ్బంది, కాన్వాయ్ వెంట ఉన్నప్పటికీ స్వయంగా కారు నడుపుతూ మంగళూరు విమానాశ్రయం వరకు ప్రయాణించారు. మూకాంబిక ఆలయం నుంచి మంగళూరు విమానాశ్రయం వరకు సుమారు 130 కిలోమీటర్ల దూరాన్ని విజయ్ స్వయంగా డ్రైవ్ చేయడం చర్చనీయాంశమైంది. సాధారణంగా ముఖ్యమంత్రుల ప్రయాణాల్లో ప్రత్యేక డ్రైవర్లు ఉంటారు. అయితే విజయ్ స్వయంగా వాహనం నడపడం అభిమానులను ఆకట్టుకుంది. ఈ ప్రయాణంలో విజయ్ ధరించిన దుస్తులు కూడా అందరి దృష్టిని ఆకర్షించాయి. సూట్‌లో కనిపించిన ఆయన వినూత్న శైలిలో అభిమానులకు దర్శనమిచ్చారు. ప్రయాణం మొత్తం ఆయన ఉత్సాహంగా కనిపించినట్లు స్థానికులు పేర్కొన్నారు. మార్గమధ్యంలోని ఓ టోల్‌గేట్ వద్ద కారు ఆపకుండా వాహనం నుంచే అభిమానులకు చేయి ఊపుతూ అభివాదం చేశారు. విజయ్‌ను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు రోడ్డు పక్కన వేచి ఉండగా, ఆయన వారికి చిరునవ్వుతో స్పందించారు. ఈ దృశ్యాలకు సంబంధించిన చిత్రాలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి. మూకాంబిక అమ్మవారి ఆలయం దక్షిణ భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు తరచూ ఈ ఆలయాన్ని సందర్శిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. విజయ్ కూడా ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు సమాచారం. ఆలయ దర్శనం అనంతరం స్వయంగా వాహనం నడుపుతూ 130 కిలోమీటర్ల ప్రయాణం చేయడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ సాధారణ వ్యక్తిలా కారు నడిపిన విజయ్ తీరు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత

**మన బడి మన బాధ్యత**

**సేవలో బీజేపీ కార్యకర్తలు**

**విద్యార్థులకు స్వచ్ఛ వాతావరణం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, జూన్ 13**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ సేవలో కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. "మన బడి మన బాధ్యత" కార్యక్రమం కింద కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాలలో స్వయంగా శుభ్రత పనులు చేపట్టి విద్యార్థులకు పరిశుభ్రమైన విద్యా వాతావరణం కల్పించాలనే సందేశాన్ని ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవకు అంకితమైన పన్నెండు సంవత్సరాల ప్రయాణం స్ఫూర్తితో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. విద్యార్థులు కొత్త విద్యా సంవత్సరాన్ని పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన పాఠశాలల్లో ప్రారంభించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో బీజేపీ కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలు పెద్దఎత్తున పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాల ఆవరణలు, తరగతి గదులు, క్రీడా ప్రాంగణాలను శుభ్రపరిచి విద్యార్థులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించేందుకు కృషి చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజం కూడా భాగస్వామ్యం కావాలని బండి సంజయ్ పేర్కొన్నారు. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సామాజిక సేవకులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన పాఠశాలలు, మెరుగైన విద్యా వాతావరణం లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని బండి సంజయ్ తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం కోసం సమాజంలోని అన్ని వర్గాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103